వీడియో జర్నలిస్టు పై దాడి చేసిన ఎస్సైని తక్షణమే సస్పెండ్ చేయాలి

గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ డిమాండ్

నవతెలంగాణ- హన్మకొండ

మంత్రి కేటీఆర్ పర్యటనలో కవరేజ్ వీధుల్లో ఉన్న ఈటీవీ కెమెరామెన్ వెంకటేష్ పై అకారణంగా దాడికి దిగిన రిజర్వుడ్ ఎస్ఐ భాను ప్రసాద్ ను తక్షణమే సస్పెండ్ చేయాలని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వేముల నాగరాజు,బొల్లారపు సదయ్య, కోశాధికరి అమర్, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ కార్యవర్గం ఒక ప్రకటనలో డిమాండ్ చేసింది. లైవ్ విధుల్లో ఉన్న వీడియో జర్నలిస్ట్ పై అకారణంగా దాడి చేసి కెమెరా లైవ్ కిట్టు లాక్కొని గొంతు పట్టుకుని నెట్టు వేసిన ఎస్ఐ భాను ప్రసాద్ పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఎస్ఐపై చర్యలు తీసుకుని ఎడల ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాలకు దిగుతామని వారు హెచ్చరించారు.

తూర్పులో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి కేటీఆర్

నవతెలంగాణ-మట్టెవాడ

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ తూర్పు నియోజకవర్గంలో పలు అభివద్ధి కార్యక్రమాల్లో పాల్గొనడానికి శనివారం నగరానికి విచ్చేసిన మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలతో రోజంతా బిజీ బిజీగా గడిపారు. టెక్స్టైల్ పార్కులోయంగ్‌వన్ కంపెనీ భూమి పూజ ముగించుకుని నేరుగా ఓ సిటీ లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ప్రారంభించారు. మధ్యాహ్నం ఏజె మిల్స్ గ్రౌండ్ లో ప్రభుత్వ సమీకత భవనాల కార్యాలయాన్ని కి శంకుస్థాపన చేసి నేరుగా దేశ పేట లో జర్నలిస్టులకు నిర్మించిన రెండు పడకల గదులను జర్నలిస్టులతో కలిసి ప్రారంభించారు. అనంతరం పోచం మైదాన్ లో హెూటల్ హరిత భవనానికి శంకుస్థాపన అనంతరం గుండు సుధా రాణి ఆధ్వర్యంలో గోపాలస్వామిగుడి వద్ద ఏర్పాటు చేసిన కొండ బాపూజీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమల్లో ఎమ్మెల్సీ బండ ప్రకాష్, ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయభాస్కర్, ఎమ్మెల్యేలు ఆరూరి రమేష్, శంకర్‌నాయక్, మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ సుందర రాజన్ యాదవ్, జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య పాల్గొన్నారు.

భూములు ఇచ్చిన రైతులకు పాదాభివందనం





ఆగస్టు 15 లోపు నివేశన స్థలాలు ఇవ్వాలి

యంగ్‌వన్ ద్వారా 21 వేల మందికి ఉపాధి

మంత్రి కల్వకుంట్ల తారక రామారావు

నవతెలంగాణ-సంగెం

కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ కోసం భూములు ఇచ్చిన రైతులకు పేరు పేరున శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నట్లు మంత్రి కేటీఆర్ అన్నారు.కాకతీయ మెగా వస్త్ర పరిశ్రమకు భూములు ఇచ్చిన ప్రతి రైతుకు ఆగస్టు15 తేదీలోపు లే అవుట్ పూర్తి చేసి పట్టాలు అందజేయాలని అధికారులను ఆదేశించారు.శనివారం కాకతీయ మెగావస్త్ర పరిశ్రమలో నూతనంగా నిర్మించబోయే యంగ్ వన్ కంపెనీ నిర్మాణ పనులకు స్థానిక శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎంపీ పసునూరి దయాకర్, మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, ఎమ్మెల్యేలు ఆరూరి రమేష్, పెద్దిసుదర్శన్ రెడ్డిలతో కలిసి రాష్ట్రఐటీ శాఖ మంత్రి కేటీఆర్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ వరంగల్ కి పూర్వ వైభవం తెచ్చేందుకే కాకతీయల పేరుతో మెగా టెక్స్ టైల్ పార్క్ ను ఏర్పాటు చేసామన్నారు. భారతదేశంలో అతి పెద్ద టెక్స్టైల్ పార్క్ మన రాష్ట్రంలో, మన వరంగల్ జిల్లాలో, మన పరకాల నియోజకవర్గంలో ఉండటం గర్వకారణమని కొనియాడారు. దాదాపు యంగ్ వన్ కంపెనీ ద్వారా 21వేల మందికి ఉపాధి దక్కుతుందన్నారు. 99 శాతం స్థానికులకే ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. అందులో 80 శాతం మహిళలకే ప్రాధాన్యత ఉంటుందన్నారు.వారి పిల్లల కోసం కూడా డే కేర్ ఏర్పాటు ఉంటుందన్నారు. మన రాష్ట్రంలో నల్ల బంగారంతో పాటు తెల్ల బంగారం(పత్తి) నాణ్యమైనదన్నారు. ఫామ్ టూ ఫ్యాషన్ అనే లక్ష్యంతో సమగ్రంగా ఇక్కడే వస్త్రాలు తయారు కావాలన్న సంకల్పంతో టెక్స్ టైల్ పార్క్ కి సీఎం కేసీఆర్ శ్రీకారం చుట్టారని తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ఇక్కడ వస్త్రాలు తయారుకానున్నాయి. ఇక్కడ తయారు చేసే దుస్తులు ప్రపంచ దేశాలకు ఎగుమతి అవ్వనున్నాయన్నారు. ఇప్పటికే గణేష్ అండ్ కంపెనీలు ఉత్పత్తి, ఎగుమతులు ప్రారంభమైనట్లు మంత్రి తెలిపారు. వచ్చే సెప్టెంబర్ నెలలో సీఎం కేసీఆర్ చేతులమీదుగా కైటెక్స్ కంపెనీని ప్రారంభం చేసుకోబోతున్నట్లు తెలిపారు. వ్యవసాయం, టెక్స్ టైల్ రంగం తో మన రాష్ట్రంలో జీవనోపాధి అవకాశాలు మెరుగు పడ్డాయన్నారు.

కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కు టెక్స్ టైల్ రంగంలో విప్లవాత్మక మార్పులు రానున్నాయని, యంగ్ వన్ తో 21వేలు, కీటేక్స్ కంపెనీతో 12వేలు, గణేష్ కంపెనీతో 1000 మందికి ప్రత్యక్షంగా, మరో 60వేల మందికి పరోక్షంగా ఉపాధి లభిస్తుందన్నారు. టెక్స్ టైల్ పార్క్ పై అవగాహన లేకుండా మాట్లాడుతున్న సన్నాసుల వ్యాఖ్యలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యంగ్ వన్ కంపెనీ ప్రతినిధులు కిహాక్ సంగ్,చాంగ్ జే భక్, టీఎస్ఐఐసి వైస్ చైర్మన్ నరసింహారెడ్డి, టెక్స్టైల్ పార్క్ యంగ్ వన్ కంపెనీ ప్రతినిధులు, స్థానిక జెడ్పిటీసీలు ఎంపీపీలు పాల్గొన్నారు.

శునకాల దాడిలో బాలుడికి తీవ్ర గాయాలు..

ప్రాణాలు పోతున్నా పట్టించుకోని అధికారులు..

రోజురోజుకు పెరుగుతున్న శునకాల దాడులు..

మున్సిపాలిటీ సిబ్బందిపై స్థానిక ప్రజలు ఆగ్రహం..

నవతెలంగాణ-కాజీపేట



ఇటీవల కాలంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చిన్నారులు పెద్దవారు అని తేడా లేకుండా సునకాల దాడులు పెరుగుతున్నాయి. ఇటీవల కాజీపేటలో కుక్కల దాడిలో ఐదేళ్ల బాలుడు మతి చెందిన విషయం తెలిసిందే. శనివారం కాజీపేట మండల పరిధిలోని కడిపికొండ రాజీవ్ గహకల్పనందు 18 నెలల బాలుడు పై కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. స్థానికులు తెలిపిన వివరాల మేరకు రాజీవ్ గహకల్ప లో నివాసం ఉంటున్న మత్యాస్ కళ్యాణి దంపతుల కుమారులు డేవిడ్ రాజ్ 18 నెలలు, కళ్యాణ్ రాజ్ 4 ఇద్దరు సోదరులు అపార్ట్మెంట్ ఆవరణలో ఆడుకుంటుండగా ఒక్కసారిగా వీధి కుక్కలు వారిపై దాడి చేశాయి, దాడిలో కళ్యాణ్ రాజ్ అక్కడి నుండి పారిపోగా 18 నెలల డేవిడ్ రాజ్ పై కుక్కలు దాడి చేయడంతో తీవ్ర గాయాల పాలయ్యాడు. స్థానికులు వెంటనే కుక్కలను తరిమికొట్టి తీవ్ర గాయాలైన డేవిడ్రాజును చికిత్స నిమిత్తం అంబులెన్స్ లో ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. గత కొద్ది రోజులుగా ప్రజలపై కుక్కల దాడులు పెరుగుతుండడంతో ఆందోళన చెందుతుశ్రీవ కుక్కలను పట్టుకోవాలని మున్సిపల్ అధికారులకు విన్నవించుకున్న పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని స్థానిక ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంఘటన జరిగిన వెంటనే మున్సిపాలిటీ సిబ్బంది కుక్కలను పట్టుకోవడానికి వచ్చి ఒక కుక్కను మాత్రమే పట్టుకొని తిరిగి వెళుతుండడంతో మిగతా కుక్కలను పట్టుకోకుండా వెళ్తున్నారని స్థానిక ప్రజలు మున్సిపాలిటీ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.



బీజేపీకి ఓటుతో బుద్ధి చెప్పండి

విభజన చట్టంలో హామీలకు మోడీ తూట్లు

దసరా నాటికి సీఎం చేతుల మీదుగా ఆస్పత్రి ప్రారంభం

వరంగల్‌లో మంత్రి కేటీఆర్, టెక్స్టైల్ పార్క్ శంకుస్థాపన

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

బీజేపీకి ఓటుతో బుద్ధి చెప్పాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ పిలుపునిచ్చారు. శనివారం వరంగల్ జిల్లాలో రూ.615 కోట్లతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి కేటీఆర్ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. టెక్స్టైల్ పార్క్‌కు శంకుస్థాపన చేశారు. అనంతరం సాయంత్రం ఆజాంజాహి మిల్లు మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగసభకు బీఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు అరూరి రమేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ మోడీ ప్రియమైన ప్రధానమంత్రి కాదని, ఫిరమైన ప్రధానమంత్రి అని అభివర్ణించారు. ఈయన హయాంలో నిత్యావసర సరుకుల ధరలు ఆకాశన్నంటాయన్నారు. గ్యాస్ ధర రూ.400 నుండి రూ.1,200లకు పెరిగిందన్నారు. గతంలో ఈయన గుజరాత్ సీఎంగా వున్నప్పుడు నాటి ప్రధాని మన్మోహన్ సింగ్‌ను చేతకాని ప్రధాని అని తిట్టాడని, నేడు ప్రధానిగా వున్న మోడీ ఆ గ్యాస్ ధరను రూ.400ల నుండి రూ.1,200లకు పెంచారన్నారు. కుల, మత పిచ్చితో ప్రజలను రెచ్చకొట్టి బీజేపీ రాజకీయాలు చేస్తోందన్నారు. పెద్ద నోట్ల రద్దుతో మోడీ పేదలకు లాభం జరిగిందని ప్రచారం చేశాడన్నారు. విభజన చట్టంలో ఇచ్చిన హామీలకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తూట్లు పొడిచిందన్నారు. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఇవ్వలేదని, గుజరాత్‌లో మాత్రం ప్రధాని మోడీ రూ.20 వేల కోట్లతో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసుకున్నాడన్నారు. ములుగులో 350 ఎకరాలను కేటాయించినా గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయలేదన్నారు. రైతులను, వ్యాపారులను దగా చేసిన పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలోనే రాష్ట్రంలోనే అతిపెద్ద దవాఖాన 24 అంతస్తుల 2 వేల పడకల ఆసుపత్రిని నిర్మిస్తున్నామన్నారు. దసరా నాటికి సీఎం కేసీఆర్ ఈ ఆసుపత్రిని ప్రారంభిస్తారన్నారు. వరంగల్‌లో రూ.313 కోట్లతో ఇన్నర్ రింగ్ రోడ్డుకు శంకుస్థాపన, 2 ఎకరాలలో రూ.80 కోట్లతో కలెక్టరేట్ భవనం, రూ.77.50 కోట్లతో కొత్తగా వరంగల్ బస్టాండ్ నిర్మాణానికి శంకుస్థాపన చేశామన్నారు. రూ. 50 కోట్లతో మంచినీటి సరఫరా పనులకు శంకుస్థాపన, రూ.20 కోట్లతో సీవరేజీ ప్లాంట్‌ను ప్రారంభించుకున్నామన్నారు.

సంబురాలు చేసుకోవద్దా..?

తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తొమ్మిదేండ్లు పూర్తయి పదో యేటా ప్రవేశించిన సందర్భంగా దశాబ్ది ఉత్సవాలు జరుపుకుంటుంటే.. ఏం సాధించారని ఉత్సవాలు చేసుకుంటున్నారని కాంగ్రెస్, బీజేపీ నేతలు విమర్శిస్తున్నారన్నారు. ఇవ్వాల గిరిజన దినోత్సవం జరుపుకుంటున్నామని, 60 ఏండ్లు కాంగ్రెసోళ్లు గిరిజన బిడ్డలను పట్టించుకోలేదని, తెలంగాణ రాష్ట్రం వచ్చాక సీఎం కేసీఆర్ 3,416 తండాలు, ఆదివాసీ గూడాలను గ్రామపంచాయితీలు చేసుకుంటే సంబురాలు చేసుకుంటే తప్పా ? అని ప్రశ్నించారు. గిరిజనుల రిజర్వేషన్ సీఎం కేసీఆర్ పెంచితే సంబురాలు చేసుకోవద్దా అన్నారు. ఆజాంజాహి మిల్లును మీరు మూసేస్తే దాన్ని తలదన్నెలా కాకతీయ మెగా టెక్స్టైల్స్ పార్క్‌లో నేడు మూడో యూనిట్‌ను ప్రారంభించుకుంటే ఉత్సవాలు జరుపుకోవద్దా ? అని ప్రశ్నించారు.

'నన్నపనేని'కి షాక్..

మంత్రి కేటీఆర్ ఉదయం పరకాల నియోజకవర్గం సంగెం మండలంలోని కాకతీయ మెగా టెక్స్టైల్స్ పార్క్‌లో యంగ్‌వన్ కంపెనీ నిర్మాణానికి మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేసిన అనంతరం మాట్లాడుతూ.. పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి అక్కడ పోటీయే లేదన్నారు. గతంలో పోటీ చేసినోళ్లే పక్క నియోజకవర్గానికి వెళ్లిపోయారని, మీసాలు తిప్పినోళ్లే అక్కడి నుండి వెళ్లిపోయారని, వారెవరో మీకు తెలుసని ఆయన మళ్లీ బ్రహ్మాండమైన మెజార్టీతో గెలుస్తారన్నారు. సాయంత్రం వరంగల్ తూర్పు నియోజకవర్గంలో జరిగిన బహిరంగసభలో సిట్టింగ్ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ విషయంలో మాత్రం మంత్రి కేటీఆర్ 'సీఎం ఆశీర్వాదముంటే .. మీ దయ వుంటే నరేందర్‌ను గెలిపించాలని' కోరారు. గతంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో వరంగల్ పశ్చిమ, భూపాలపల్లి నియోజకవర్గాల్లో సిట్టింగ్ ఎమ్మెల్యేలకు పార్టీ టికెట్‌ల విషయంలో మంత్రి కేటీఆర్ స్పష్టతనిచ్చారు. చల్లా ధర్మారెడ్డి అభ్యర్థిత్వంపై స్పష్టతనిచ్చి 'నన్నపనేని' విషయంలోనే అస్పష్టత వ్యక్తం కావడం చర్చనీయాంశంగా మారింది. ఈ సభలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ 'మీరు ఏ అభ్యర్థిని నిలబెట్టినా భారీ మెజార్టీతో గెలిపిస్తామని' వ్యాఖ్యానించడం సైతం చర్చకు దారితీసింది. ఈ సభలో శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాశ్, చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్, మేయర్ గుండు సుధారాణి, జడ్పీ ఛైర్‌పర్సన్ గండ్ర జ్యోతి, ఎంపీలు పి.దయాకర్, మాలోత్ కవిత, ఎమ్మెల్యేలు చల్లా ధర్మారెడ్డి, ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, శంకర్‌నాయక్, గండ్ర వెంకటరమణారెడ్డి, కుడా ఛైర్మన్ సుందర్‌రాజ్ యాదవ్, మార్నేని రవీందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఫ్లెక్సీల చించివేత





బీఆర్ఎస్‌లో వర్గపోరు

మంత్రి కేటీఆర్‌కు 'నన్నపనేని'పై ఫిర్యాదు

నవతెలంగాణ- వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

వరంగల్ జిల్లా వరంగల్ తూర్పు నియోజకవర్గంలో మంత్రి కేటీఆర్ పర్యటనలో బిఆర్ఎస్‌లో వర్గపోరు బహిర్గతమైంది. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ పర్యటనకు స్వాగతం పలుకుతూ మేయర్ గుండు సుధారాణి, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ మసూద్‌తోపాటు నేను ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ వర్గీయులు అర్ధరాత్రి చించివేసినట్లు బిఆర్ఎస్ నేత రాజనాల శ్రీహరి, మంత్రి కేటీఆర్‌కు ఫిర్యాదు చేశారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బిఆర్ఎస్‌లో ఆధిపత్య పోరు బయటపడడం గమనార్హం. మంత్రి కేటీఆర్ పర్యటనలోనే 'తూర్పు' బిఆర్ఎస్‌లో వర్గపోరు బహిర్గతం కావడం చర్చనీయాంశంగా మారింది.

వరంగల్ జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ పర్యటనలో బిఆర్ఎస్‌లో వర్గపోరు బహిర్గతమైంది. మేయర్ గుండు సుధారాణి, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ మసూద్, రాజనాల శ్రీహరి ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ అనుచరులు శుక్రవారం అర్ధరాత్రి చించివేయడం చర్చనీయాంశంగా మారింది. ఎమ్మెల్యే వర్గీయులే చించివేశారని బిఆర్ఎస్ నేతలు రాజనాల శ్రీహరి నేరుగా మంత్రి కేటీఆర్‌కు ఫిర్యాదు చేశారు. శనివారం ఉదయం సంగెం, గీసుగొండ మండలాల్లోని కాకతీయ మెగా టెక్స్టైల్స్ పార్క్‌లో యంగ్‌వన్ కంపెనీ నిర్మాణానికి మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేసిన అనంతరం మంత్రి కేటీఆర్ బస్సులో ప్రయాణిస్తున్న సమయంలో 'రాజనాల' ఈ మేరకు ఫిర్యాదు చేశారు. శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాశ్, మంత్రి దయాకర్‌రావు, చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్, బిఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు అరూరి రమేష్, ఎంపి దయాకర్, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్యల సమక్షంలో 'రాజనాల' ఫిర్యాదు చేయడం విశేషం. ఇదిలావుంటే గాలికి ఫ్లెక్సీలు చినిగాయని ఎమ్మెల్యే వర్గం ప్రచారం చేస్తున్నట్లు తెలుస్తుంది. గాలికే ఫ్లెక్సీలు చినిగితే ఎమ్మెల్యే ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు కూడా చినిగాలి కదా అని ఎమ్మెల్యే వ్యవతిరేక వర్గం ప్రశ్నిస్తుంది.

ఫ్లెక్సీల చించివేతతో గందరగోళం

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ పర్యటనలో భాగంగా ఆయనకు ఘనంగా స్వాగతం పలకడానికి బిఆర్ఎస్ నేతలు పెద్ద ఎత్తున స్వాగత తోరణాలు ఏర్పాటు చేశారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో స్వాగత తోరణాలకు సంబంధించి పోటాపోటీగా ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. తూర్పు నియోజకవర్గంలో పార్టీ టికెట్‌ను సిట్టింగ్ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌తోపాటు మేయర్ గుండు సుధారాణి, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య తదితరులు ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మంత్రి కేటీఆర్‌కు స్వాగతం పలకడానికి మేయర్ గుండు సుధారాణి, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ మసూద్, రాజనాల శ్రీహరి తదితరులు పెద్ద ఎత్తున ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. తనకు పోటీగా ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడాన్ని జీర్ణించుకోలేని సిట్టింగ్ ఎమ్మెల్యే తన అనుచరులతో అర్ధరాత్రి ఫ్లెక్సీలను చించివేయించినట్లు బిఆర్ఎస్ నేతలు ఆరోపించారు. దీంతో బిఆర్ఎస్‌లో ఇప్పటి వరకు నివురుగప్పిన నిప్పులా వున్న విభేధాలు బహిర్గతమయ్యాయి. మంత్రి కేటీఆర్ పర్యటనలోనే 'తూర్పు' బిఆర్ఎస్ విభేధాలు రచ్చకెక్కడం గమనార్హం. దీనిపై మంత్రి కేటీఆర్ చర్యలు తీసుకుంటానని హామినిచ్చినట్లు బిఆర్ఎస్ నేత రాజనాల శ్రీహరి మీడియాకు తెలిపారు.

ఆధిపత్యపోరు బహిర్గతం

వరంగల్ తూర్పు నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీలో ముందు నుండి ఆధిపత్య పోరుతో బిఆర్ఎస్ నేతలు సతమతమవుతున్నారు. ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ ఒంటెద్దు పోకడలతో మేయర్, డిప్యూటీ మేయర్, ఎమ్మెల్సీ, రాజ్యసభ సభ్యులు పార్టీకి అంటి అంటనట్లు, ముట్టిముట్టనట్లున్నారు. దీనికి ప్రధానంగా ఎమ్మెల్యే వైఖరే కారణమని సీనియర్ నేతలు చెబుతున్నారు. మేయర్ సుధారాణి వద్దకు కార్పొరేటర్లు వెళ్లకుండా కట్టడి చేయడం, ఈ నియోజకవర్గంలో వున్న కీలక ప్రజాప్రతినిధులు ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ మసూద్‌లకు ప్రాధాన్యత దక్కకుండా చేయడం, వారి వద్దకు వెళ్లిన వారికి పనులు చేయకపోవడం వంటి చర్యలతో బిఆర్ఎస్ నేతలు, కార్పొరేటర్లు విసిగిపోయి వున్నారు. ఎమ్మెల్యే వ్యవహారశైలితో కార్పొరేటర్లు తీవ్ర అసంతృప్తితో వుండడం గమనార్హం. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలోనూ 'నన్నపనేని' వైఖరిలో మార్పు రాకపోవడంపై సీనియర్లు పెదవివిరుస్తున్నారు. దీనిపై అధిష్టానం స్పందించకపోతే నష్టం తప్పదని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

రూ.618 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

తూర్పులో మంత్రి కేటీఆర్ పర్యటన సక్సెస్

నవతెలంగాణ-వరంగల్ / కాశీబుగ్గ / మట్టెవాడ



కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కు లోని దక్షిణ కొరియా కు చెందిన యంగ్ వన్ కంపెనీని శంకు స్థాపనను పురపాకశాఖ ఐటి శాఖ మంత్రి కేటీఆర్ చేసిన తరువాత వరంగల్ తూర్పు నియోజక వర్గంలో ఉన్న ఓ సిటీ లోని ఎం ఎల్ ఏ క్యాంప్ ఆఫీసును మంత్రి కేటిఆర్ శంకు స్థాపన చేశారు.ముందుగా స్థానిక ఎమ్మెల్యే నరేందర్ మంత్రి కేటీఆర్ కు పుష్ప గూచ్చం అందజేసి స్వగతం పలికారు.అనంతరం వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం సమీకత భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ క్యాంపు కార్యాలయాన్ని ప్రారంభించారు. వరంగల్ జిల్లా ఐడిఓసి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఆతరువాత తెలంగాణ సర్కారు వరంగల్ తూర్పు జర్నలిస్టుల కోసం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను ప్రారంభించారు. వరంగల్ ప్రజల చిరకాల స్వప్నం బస్ స్టేషన్ కు శంకుస్థాపన చేశారు. ఏఎస్ఎం కళాశాల వద్దనున్న ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ యొక్క సోషల్ మీడియా, మీడియా కార్యాలయాన్ని ప్రారంభించారు. వరంగ ల్ ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.మంత్రి కేటిఆర్ వెంట పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, శాషన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్,మేయర్ గుండు సుధారాణి, బీ అర్ ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు,వర్ధన్నపేట ఎం ఎల్ ఏ అరురీ రమేష్,ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, కమిషనర్ షేక్ రిజ్వాన్‌బాషాపాల్గొన్నారు.

కిడ్నాపైన బాలుడిని కాపాడిన గ్రామస్తులు

నవతెలంగాణ-పాలకుర్తి / కొడకండ్ల





హైదరాబాద్ మల్కాజిగిరిలో కిడ్నాప్‌కు గురైన రియల్టర్ కొడుకు హర్షవర్ధన్ (13)ను గ్రామస్తులు కాపాడారు. కిడ్నాపర్లను పోలీసులకు అప్పగించిన సంఘటన పాలకుర్తి, కొడకండ్ల మండలాల్లో చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని ఒంగోలుకు చెందిన శ్రీనివాస్ హైదరాబాద్ మల్కాజిగిరిలో నివాసముంటూ బిల్డర్‌గా, రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడని తెలిపారు. 8వ తరగతి చదువుతున్న శ్రీనివాస్ కుమారుడు హర్షవర్ధన్ గురువారం స్కూల్ నుంచి ఇంటికి వచ్చిన తర్వాత ఆడుకునేందుకు వెళ్ళి కిడ్నాప్ అయ్యాడు. దాంతో బాలుడి తండ్రి అక్కడి పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. కిడ్నాపర్లలో ఒకరి మొబైల్ నెంబర్‌ను ట్రేస్ చేసిన పోలీసులు పాలకుర్తి మీదుగా మొండ్రాయి వైపు వెళుతున్నట్లు గుర్తించారు. వెంటనే పాలకుర్తి మండలంలోని తీగారం గ్రామానికి చెందిన గాదగాని అరవింద్‌కు సమాచారమిచ్చి కారును ఆపాల్సిందిగా కోరారు. ఆయన కారును వెంబడించినప్పటికీ కారు వేగంగా విస్నూరు దాటి వెళ్ళి పోవడంతో అరవింద్ లక్ష్మక్కపల్లిలో ఉంటున్న తన బంధువు గుండెబోయిన కిష్టయ్యకు విషయాన్ని చెప్పాడు. అప్పటికే కొడకండ్ల మండలం రామన్నగూడెం వద్ద ఉన్న కిష్టయ్య స్థానికుల సహాయంతో రోడ్డుకు అడ్డంగా ద్విచక్ర వాహనాలతో కారును అడ్డగించారు. కిడ్నాప్‌కు గురైన బాలుడిని కారులోంచి బయటికి తీసుకొచ్చి కిడ్నాపర్లను పట్టుకున్నారు. అనంతరం అక్కడే ఉన్న కానిస్టేబుల్ రఘుపతికి అప్పగించారు. బాలుడిని కిడ్నాప్ చేసి కడపకు తీసుకెళ్తున్నామని కిడ్నాపర్లు తెలిపారు.

కిడ్నాపైన బాలుడు హర్షవర్ధన్

కిడ్నాపైన బాలుడు తనను కాపాడిన స్థానికులకు కిడ్నాపైన వివరాలు చెప్పాడు. తాను బాల్ కొనేందుకు దుకాణానికి వెళుతుండగా కారులో ఎక్కించుకున్నారని. రెండు రోజులుగా కారులోనే తిప్పుతున్నారని తెలిపాడు. ఈరోజు కడపకు తీసుకెళుతున్నామని చెప్పారని బాలుడు వివరించాడు.



గులాబీ జెండా ఎగరడం ఖాయం

మంత్రి ఎర్ర బెల్లి దయాకర్ రావు

నవతెలంగాణ-వరంగల్

ఉమ్మడి వరంగల్ జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయమని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. వరంగల్ అజామ్ జాయి మిల్ గ్రౌండ్లో శనివారం బీ ఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఆరూరి రమేష్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు అనంతరం మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ చాలామంది బహిరంగ సభకు తరలి రావడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. తూర్పు ఎమ్మెల్యే నన్నపునెని నరేందర్ మాట్లాడుతూ ఊపిరి ఉన్నంతవరకు వరంగల్ తూర్పు నియోజకవర్గ కు చెందిన ప్రజల అభివద్ధి కోసం పాటుపడతానని అన్నారు. ఒక పేద బిడ్డగా తండ్రి కెసిఆర్ ఆశీర్వదించి నందుకు నియోజకవర్గంలో అభివద్ధి చేశానని అన్నారు.

ముచ్చటగా మూడోసారి పరకాల చల్లాధర్మారెడ్డికే...

నవతెలంగాణ-సంగెం



పరకాల అసెంబ్లీ టికెట్ మూడోసారి కూడా చల్ల ధర్మారెడ్డికే అని మంత్రి కల్వకుంట్ల తారక రామారావు స్పష్టతనిచ్చారు.శనివారం యంగ్ వన్ కంపెనీ శంకుస్థాపనకు వచ్చిన ఆయన మాట్లాడుతూ కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కు ఏర్పాటుకు భూసేకరణ కోసం ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కషి ఎంతో ఉందని అన్నారు. పరకాల నియోజకవర్గంలో చల్లాధర్మారెడ్డిని ఎదుర్కొనే ప్రతిపక్ష నాయకుడు లేరని వచ్చే ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో మూడోసారి గెలిపించుకొని అభివద్ధి చేసుకోవాలని నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు.

పడిన కష్టం ఫలితం సాధించింది : ఎమ్మెల్యే ధర్మారెడ్డి

కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ భూముల సేకరణ కోసం పడిన కష్టం.. కంపెనీల ఏర్పాటుతో కల సాకారమైందని,ఇప్పుడు ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. శనివారం యంగ్ వన్ కంపెనీ శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... గొప్ప గొప్ప కంపెనీలు ఇక్కడికి రావడంలో మంత్రి కేటీఆర్ కషి ఎంతో ఉందని అందువల్ల ప్రతిపక్షాలు చేసిన కుట్రలను ఈ కంపెనీల ద్వారా బుద్ధి చెప్పామన్నారు. నియోజకవర్గంలో నూతనంగా ఏర్పడ్డ నడికూడా,దామెర మండలాల పోలీస్ స్టేషన్ లకు,డిగ్రీ కళాశాలకు, గురుకుల పాఠశాలలకు పక్క భవనాలు,పరకాల మున్సిపాలిటీ అభివద్ధికి నిధులు మంజూరు చేయాలని మంత్రి కేటీఆర్ ను కోరారు.

ఫెర్టిలైజర్ షాపుల తనిఖీ



నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని అభిలాష,అగ్రోస్ షాప్‌లను శనివారం మండల వ్యవసాయ శాఖ అధికారి బానోతు రాంజీ నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈతనిఖీల్లో భాగంగా స్టాక్‌రిజిస్టర్‌లు,ఇన్వాయిస్,పీసీలు తనిఖీ చేయడం జరిగింది. విత్తనాల యజమానులు అనుమతి లేని, నకిలీ విత్తనాలు అమ్మకుడదని సూచించారు.ఎవరైనా అనుమతిలేని విత్తనాలు అమ్మినచో తగు చర్యలకు సిఫార్స్ చేయబడునని హెచ్చరించారు. అలాగే ప్రతి రైతు విత్తనాలు కొనుగోలు చేశాక రశీదు తప్పనిసరిగా తీసుకుని పంట కాలం వరకు దాచుకోవాలని తెలియచేశారు. రైతులు తొందరపడి పత్తి, పప్పుదినుసులు విత్తనాలు వేసుకోకూడదని సూచించారు.

పల్లెల్లో ప్రగతి పరుగెడుతోంది : ఎమ్మెల్యే శంకర్ నాయక్



నవతెలంగాణ-మహబూబాబాద్

అభివృద్ధి, ఆత్మగౌరవం, స్వపరిపాలన నినాదంతో పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ప్రగతి పరుగెడుతోందని అన్ని సౌకర్యాలు సమకూర్చుకున్నామని ఇంకా ఎంతో సాధించాల్సింది ఉన్నదని ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం మహబూబాబాద్ జిల్లాలో గిరిజన దినోత్సవం నిర్వహించారు. మహబూబాబాద్ మండలంలోని చోక్లతండా 20 లక్షలు,దాముతండా గ్రామాలలో 20 లక్షల రూపాయలతో నిర్మించనున్న నూతన గ్రామపంచాయతీ భవనాలకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూక్య మౌనిక, జెడ్పిటిసి లునవత్ ప్రియాంక, జెడ్పి కో ఆప్షన్ పాషా, ఏఎంసి వైస్ ఛైర్మన్ గుండా రాజశేఖర్, పిఏసిఎస్ చైర్మన్ నాయిని రంజిత్, సర్పంచ్ ప్రియాంక, మీరా,తేళ్ల శ్రీను, లునవత్ అశోక్, నర్సింగ్ వెంకన్న, ఆవుల వెంకన్న, దాము నాయక్, జుంకిలాల్ పాల్గొన్నారు.

బహిరంగ సభను జయప్రదం చేయాలి : కేవీపీఎస్



నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రజాసంఘాలఆధ్వర్యంలో మానుకోటలోజరిగే బస్సు యాత్ర సందర్భంగా బహిరంగ సభను జయప్రదం చేయాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి పిలుపు పిలుపు నిచ్చారు. శనివారం మహబూబాబాద్ మండలం జంగిలిగొండ అమనగల్లు ఇస్లావత్ తండాలలో కరపత్రాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రం అంబేద్కర్ సెంటర్‌లో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కామ సంజీవరావు వారి మిత్ర బృందానికి తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదిక బస్సు జాత ప్రారంభ బహిరంగ సభకు సామాజిక సంఘాలు రావాలని వారికి కరపత్రాలు ఇచ్చి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రామ్మూర్తి మాట్లాడారు. ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకున్న ప్రతి ఒక్కరికి 125 గజాల స్థలాన్ని పట్టా చేసి ఇవ్వాలన్నారు. ఇల్లు నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వ పది లక్షలు, రాష్ట్ర ప్రభుత్వ ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం చేయాలని డిమాండ్ చేశారు. కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే పేదలకు ఇవ్వాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి చేపూరి గణేష్, ఉప్పల మల్లయ్య, గోల్కొండ మల్లయ్య, మునిగంటి వెంకన్న, ధర్మారపు యాక సాయిలు, ఇస్లావత్ జోగియా నాయక్, గూగుల్ అనిమి ఆలీ, ఓర్సు కుమారస్వామి, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ అధ్వర్యంలో పాదయాత్ర కరపత్రాలు విడుదల



నవతెలంగాణ-గార్ల

రాంపురం సమీపంలో ఉన్న పాకాల ఏటి పై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం చేయాలని ఈ నెల 19న జరిగే పాదయాత్రను జయప్రదం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న అన్నారు. సీపీఐ అధ్వర్యంలో జరిగే పాదయాత్రను జయప్రదం చేయాలని స్థానిక గిరిప్రసాద్ భవనంలో శనివారం పాదయాత్ర కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏండ్లుగా రాకపోకలకు ఇబ్బందులుపడుతున్న ఈ ప్రాంత ప్రజల రహదారి కష్టాలు తీర్చకుండ ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడ్డారు. పాకాల చెక్ డ్యాంపై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టే వరకు సీపీఐ అధ్వర్యంలో దశల వారీగా ఉద్యమాలు చేస్తామని చెప్పారు. మద్దివంచ గ్రామం నుండి ప్రారంభమయ్యే పాదయాత్రలో ఈ ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఆర్.రమేష్, కృష్ణమూర్తి, లోకేష్, వీరన్న, నాగేష్, నాగరాజు, రంగయ్య, శివ, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాలు దాటుతున్న రెడ్ స్టార్ బ్లడ్ క్లబ్ రక్తదాన సేవలు



నవతెలంగాణ-గార్ల

మండలంలోని మారుమూల గ్రామం అయిన పినిరెడ్డిగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన రెడ్ స్టార్ బ్లడ్ డోనర్స్ క్లబ్ సేవలు తెలంగాణ రాష్ట్రంతో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోను రక్తదానం చేస్తూ రోగులు,ప్రజల మన్ననలు పొందుతుంది.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖపట్నంలో ఎన్ఆర్ఐ హాస్పిటల్‌లో క్యాన్సర్‌తో భాధపడుతున్న దేవికా అనే రోగికి ఇండియన్ నావీ ఉద్యోగస్తుడు వెంకట్ రెడ్ స్టార్ యూత్ అధ్వర్యంలో నిర్వహిస్తున్న రెడ్ స్టార్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ద్వారా 426వ రక్తదానాన్ని శనివారం చేయడం జరిగింది. తెలుగు రాష్ట్రాలలో అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం చేయడానికి ముందుకు వస్తున్న దాతలకు కన్వీనర్ చింత కోండల్‌రావు, కో-కన్వీనర్ వంగూరి ప్రణయ్ కృష్ణలు కృతజ్ఞతలు తెలిపారు. అన్ని దానాలలో కెల్లా రక్తదానం చేయడం గొప్ప విషయమని, రక్తదానం చేయడానికి మరింత ముందుకు రావాలని కోరారు.

మండలంలో ఘనంగా గిరిజన పండుగ వేడుకలు



నవతెలంగాణ-గార్ల

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మండలంలో వివిధ గ్రామ పంచాయతీలలో శనివారం గిరిజన పండుగ వేడుకలను అయా పంచాయతీల అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గండి తండా, పినిరెడ్డిగూడెం, గోపాలపురం, చిన్న కిష్టాపురం, పోచారం, మర్రిగూడెం, రాజు తండ, పుల్లూరు, బాలాజీ తండా,బుద్దారం, చిన్న బంజార తదితర పంచాయతీలలో నిర్వహించిన గిరిజన పండుగ వేడుకలలో శ్రీ సంత్ సేవాలాల్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలను భావితరాలకు అందించడానికి మనమందరం కృషి చేయాలని అయా పంచాయతీల సర్పంచ్‌లు అజ్మీర బన్సీలాల్, నూనావత్ జ్యోతి,భూక్య భారతీ,గంగావత్ రుక్మిణీ,భూక్య మోతీలాల్, భూక్య బుజ్జి, భూక్య రాంబాయి, మాళోత్ జ్యోతి, రత్నావత్ శంకర్, భూక్య కమిలి, బానోత్ ఉష, గిరిజన ఉద్యోగుల సంఘం నాయకులు గంగావత్ శ్రీనివాస్‌లు అన్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా అయా పంచాయతీలలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ వేడుకలలో ఉప సర్పంచ్ కె.మహేశ్వరావు,వార్డు సభ్యులు శ్రీనివాస్,అనిల్, నాగరాజు,అయా పంచాయతీల కార్యదర్శులు కుమారస్వామి, లలిత, సరస్వతి, సరిత, రమేష్, కిషోర్, అనిల్, వెంకటేశ్వర్లు, కిరణ్, రాజేందర్, మంగిలాల్, గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నూతన గ్రామ పంచాయతీ భవనానికి ఎమ్మెల్యే శంకుస్థాపన



నవతెలంగాణ-గార్ల

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గిరిజన దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని చిన్న బంజర గ్రామ పంచాయతీలో నూతనంగా 20 లక్షల వ్యయంతో నూతన గ్రామ పంచాయతీ భవనానికి ఇల్లందు శాసన సభ్యురాలు బానోత్ హరిప్రియా శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరిప్రియా మాట్లాడుతూ స్వయం పాలనే ధ్యేయంగా తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసి ప్రత్యేక నిధులతో అభివృద్ధి చేస్తున్నారని పాత గ్రామ పంచాయతీలకు దీటుగా మౌలిక వసతులు కల్పించడంతో పాటు గిరిజనుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చేస్తున్నారన్నారు. అనంతరం సేవాలాల్ బోగ్ బండారో కార్యక్రమంలో పాల్గొన్నారు.నూతన గ్రామ పంచాయతీ భవనానికి స్థలాన్ని బహుకరించిన స్థల దాతలు బానోత్ మంగ్యి, బానోత్ కాలు, బానోత్ బాలులకు శాలువాలతో సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి మూడ్ శివాజీ చౌహన్, చిన్న బంజర సర్పంచ్ బానోత్ ఉష బాలు నాయక్,బిఆర్ ఎస్ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్ నాయక్, రైతు బంధు సమితి మండల అధ్యక్షులు పానుగంటి రాధాకృష్ణ, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు శీలం శెట్టి రమేష్, పుల్లూరు ఎంపిటీసి బానోత్ మంజుల, సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు భూక్య మోతిలాల్, శేరిపురం సర్పంచ్ డి. సక్రు నాయక్, ఎస్సై బానోత్ వెంకన్న, ఎంపీడీవో రవీందర్, స్పెషల్ ఆఫీసర్ తులసీదాస్, వార్డు సభ్యులు, గ్రామస్తులు, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులను సన్మానించిన జార్జ్ రెడ్డి



నవతెలంగాణ-తరిగొప్పుల

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం గిరిజన దినోత్సవాన్ని మండలంలో ఘనంగా జరిపారు. ఈసందర్భంగా సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు బి రెడ్డి జార్జిరెడ్డి మండల కేంద్రానికి చెందిన గిరిజన సర్పంచులను, ఎంపీటీసీలను ప్రజాప్రతినిధులను, గిరిజన దినోత్సవం పురస్కరించుకొని శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ హరిప్రసాద్, బారాస మండల అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి ఎంపీటీసీ జోమ్లాల్ నాయక్, బారాస మండల కోఆర్డినేటర్ కిష్టయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం భారీ బహిరంగ సభ, బస్సు యాత్ర ప్రారంభోత్సవాన్ని...

జయప్రదం చేయండి

సీపీఎం ఆల్ ఇండియా పోలిట్ బ్యూరో సభ్యురాలు బృందాకారత్, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం రాక

సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్



నవతెలంగాణ-మహబూబాబాద్

పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలు ఇవ్వాలని... పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని... డబుల్ బెడ్ రూమ్ గృహాలు పంచాలని... పేదలు నిర్మించుకున్న ఇండ్లకు పట్టాలు ఇవ్వాలని... 59 జీవో ప్రకారం దరఖాస్తు చేసుకున్న పేదలందరికీ పట్టాలు ఇవ్వాలని కోరుతూ నేడు మానుకోటలో సీపీఎం ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో మార్కెట్ ఎదురుగా ఆదివారం ఉదయం 10 గంటలకు నిర్వహించే భారీ బహిరంగ సభ, బస్సు యాత్ర ప్రారంభోత్సవాన్ని జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. ఈ బహిరంగ సభకు ఆల్ ఇండియా పోలీస్ బ్యూరో సభ్యురాలు బృందా కారత్, సీపీఎం పార్టీ తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు జీ .నాగయ్య, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బస్సు యాత్ర కన్వీనర్ సుంకరి వీరయ్య బస్సు యాత్ర బృందం పాల్గొంటుందని తెలిపారు. శనివారం సాయంత్రం మహబూబాబాద్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ ఎదురుగా ఉన్న బహిరంగ సభ వేదిక ప్రాంగణాన్ని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు జీ.నాగయ్య, సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ తో పాటు జిల్లా కార్యదర్శి వర్గం సందర్శించి ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 2014 ఎన్నికల ముందు ఇచ్చిన పేదల గృహాల హామీ నెరవేర్చలేదన్నారు.2022 నాటికి దేశంలో రాష్ట్రంలో ఉన్న పేదలందరికీ పక్కా గృహాలు నిర్మించి ఇస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చలేదని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వస్తాయని తమ గృహాలకు పట్టాలు వస్తాయని ఆశతో ఎదురుచూసిన పేదలకు నిరాశ మిగిలిందన్నారు. పొట్ట చేత పట్టుకొని మానుకోటకు వలస వచ్చిన బతుకు జీవులు గత్యంతరం లేక ప్రభుత్వ స్థలం ఆక్రమించుకొని గుడిసెలు వేసుకున్నారన్నారు. రాజ్యాంగం ప్రకారం భూమిపై నివసించే ప్రతి వ్యక్తికి జీవించే హక్కు ఉందని ఆ హక్కు ప్రకారం పట్టాలి ఇవ్వాలని కోరారు. పెరిగిన ధరలకు అనుగుణంగా ఇంటి స్థలం కలిగిన పేదలకు కేంద్ర ప్రభుత్వం 10లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం 5.50 లక్షల రూపాయలు ఇచ్చి ఇల్లు నియమించుకోవడానికి సహాయం చేయాలని కోరారు. పేదలు వేసుకున్న గుడిసెలపై అధికార పోలీస్ వర్గాలు దాడి చేయగా నిరాశ్రయులైన పేదలను బృందం పరామర్శిస్తుందని తెలిపారు.

ప్రజా సంఘాల ఐక్యవేదిక బస్సు యాత్ర మానుకోటలో ఈనెల నేడు ఉదయం 10 గంటలకు ప్రారంభమై ఈనెల 27న రంగారెడ్డి జిల్లాలో ముగుస్తుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాలలో పేదలు వేసిన గుడిసెలను అధికార వర్గాలు చేసిన దాడిలో గుడిసెలు కోల్పోయి నిరాశ్రయులైన పేదలను బస్సు యాత్ర బృందం సందర్శించి భరోసా ఇస్తుందని తెలిపారు. బహిరంగ సభను పర్యవేక్షించిన వారిలో సీపీఎం జిల్లా కేంద్ర కమిటీ సభ్యులు జీ.నాగయ్య, జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు సువర్ణ సోమయ్య, గునిగంటి రాజన్న, పట్టణ కార్యదర్శి భానోత్ సీతారాం, నాయకులు కుంట ఉపేందర్, కుమ్మరికుంట్ల నాగన్న, తోట శ్రీనివాస్, యమగాని వెంకన్న, బూర్గుల లక్ష్మణ్, చీపిరి యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

తప్పుడు కేసులను ఎత్తివేయాలని నిరసనలు









నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రొఫెసర్ హరగోపాల్‌తోపాటు మేధావులు, ప్రజానాయకులపై కుట్ర, ఉపా క్రింద బనాయించిన తాడ్వాయి తప్పుడు కేసును ఉపసంహరించాలని కోరుతూ సిపిఐ (ఎంఎల్)న్యూడెమోక్రసీ మహబూబాబాద్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం మహబూబాబాద్ పట్టణంలో నెహ్రూ సెంటర్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు నల్లనల్ల రిబ్బన్లు కట్టుకొని మౌన ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ సెంటర్లో జరిగిన విలేకరుల సమావేశంలో అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న మాట్లాడారు. కుట్ర ఉపా తదితర నిబంధనల క్రింద తాడ్వాయి పోలీస్ స్టేషన్లో బనాయించిన తప్పుడు కేసునుఉపసంహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి హలావత్ లింగ్యా,సామ పాపయ్య,ఎండి జబ్బార్, రజిత, కొలిపాక ఐలయ్య కుక్కమూడి యాకయ్య తెలబోయిన కృష్ణ, చంద్రమౌళి సరస్వతి ఉపేందర్ ఏకాంబరం శ్రీను పాల్గొన్నారు.

గార్ల : అక్రమంగా పెట్టిన ఉపా చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని న్యూడెమోక్రసి మండల కార్యదర్శి జి.సక్రు డిమాండ్ చేశారు. 152 మంది ఉద్యమకారులపై ఆక్రమంగా ఉపా చట్టాన్ని ప్రయోగించడాన్ని నిరసిస్తూ తక్షణమే కేసులను ఎత్తి వేయాలని న్యూడెమోక్రసీ మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక చాపల మార్కెట్‌లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దిష్టి బొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కెసిఆర్ ప్రశ్నించే నేతగానే ఉంటానని ప్రశ్నించిన గొంతులను నొక్కేస్తూ కేసీఆర్ ప్రభుత్వం మేధావులపై దేశద్రోహం కేసులు పెట్టడం దారుణ అని ఆవేదన వెలిబుచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం అభ్యుదయ వాదులు, మేధావులను ఉప కేసుల కింద అరెస్టు చేయడం సిగ్గు చేటని, కేసీఆర్ ప్రభుత్వం ఇలాగే నిర్బంధాన్ని కొనసాగిస్తే రాబోయే కాలంలో రాష్ట్ర ప్రభుత్వానికి పతనం తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శిలు సూత్రపు మనోహర్, మట్టపల్లి వీరభద్రం, నాయకులు సక్రు, ఎం.మాన్య, లక్ష్మీనారాయణ, జగన్, ఎస్.కె నబి, సురేష్, శ్రీనివాస్, రాములు పాల్గొన్నారు.

బయ్యారం : రాజద్రోహం, ఊపా లాంటి తప్పుడు కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరుతూ శనివారం సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా మండలంలోని వినోబాబు నగరంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ బయ్యారం సబ్ డివిజన్ నాయకులు మేకల ఉప్పలయ్య పాల్గొని మాట్లాడుతూ ప్రజల పక్షాన నిలబడి మాట్లాడుతున్న ప్రశ్నించే గొంతుకలను అణిచివేసే కుట్రలో భాగమే ఈ తప్పుడు కేసులని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం తప్పుడు పద్ధతిలో ప్రజాస్వామిక వాదులపై, ప్రజల పై తప్పుడు కేసులు బనాయిస్తే రాబోయే కాలంలో కేసీఆర్‌కి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఇప్పటికైనా అక్రమంగా పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ, ప్రజాసంఘాల నాయకులు దుస్సా వీరభద్రం, దుగ్గి సంజీవ, మహేశ్, కిషన్, అశోక్, సదానందం, పుల్లయ్య సుమన్, పడిత్యా వీరన్న, లక్ష్మయ్య కుమార్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మండలంలో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ బయ్యారం సబ్ డివిజనల్ కమిటీ ఆధ్వర్యంలో గంధంపల్లి, బాలాజీపేట, వెంకట్రాంపురం గ్రామాలలో ప్రశ్నించే గొంతుల పై రాజద్రోహం, ఉపాలాంటి అక్రమ కేసులను బనాయించడాన్ని నిరసిస్తూ ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు, తోకల వెంకన్న, యాతం రమణారెడ్డి, కొత్త రామదాసు, బొల్లం సోమక్క, గుడి పోయిన రమేష్, నందగిరి సత్యం, ఏర్ని వెంకటేష్, ఖుషిని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కేజీకేస్ చైతన్య సభలను జయప్రదం చేయండి

కేజీ కేస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య



నవతెలంగాణ-జఫర్‌గడ్

జనగామ జిల్లా కేంద్రంలో జూన్ 29,30న జరిగే కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర చైతన్య సభల కరపత్రం శనివారం మండలంలో ఉప్పుగల్లు గ్రామంలో కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు గడ్డం రాజు ఆధ్వర్యంలో కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య కరపత్రం ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కల్లుగీత కార్మికులందరినీ రాజకీయ పార్టీలకు కతీతంగా ఐక్యం చేస్తూ హక్కుల సాధన కోసం కృషి చేస్తున్న కార్యకర్తల చైతన్య సభలు నిర్వహించడం జరుగుతుందని, అలాగే 2022 అక్టోబర్ 19, 20, 21 తేదీల్లో రాష్ట్ర మహాసభల యాదగిరిగుట్టలో అత్యంత జయప్రదంగా నిర్వహించాము. రాష్ట్రంలో కల్లు గీత కార్మికుల సమస్యలను చర్చించి 25 తీర్మానాలు చేసి ప్రభుత్వానికి ఇచ్చాం. ఆ తర్వాత బిఆర్ఎస్ పార్టీ నిర్వహించిన గౌడ ఆత్మీయ సమ్మేళనంలో కేటీఆర్ కొన్ని హామీలు ఇచ్చారు. గీతన్న బందు,ద్విచక్ర వాహనాలు సేఫ్టీ మొకు సొసైటీలకు లిక్కర్ షాప్‌లో రిజర్వేషన్ వెంటనే అమలు చేస్తామన్నారు. వారు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సంఘం ఆందోళలు నిర్వహిస్తున్నదీ కుల వృత్తి దారులకు ఆర్థిక సాయం చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. నెంబరు 5 జీవో ప్రకారం వివిధ వృత్తులు చేసేవారితో పాటు కల్లుగీత కార్మికులు కూడా అర్హులే అప్లికేషన్ చేసుకోవచ్చన్నారు. 20 తారీకు వరకు లాస్ట్ డేట్ అని ప్రభుత్వం ప్రకటించింది తహసిల్దారు ఆఫీస్ నుండి కులం, ఆదాయం, సర్టిఫికెట్లు రావడానికి సమయం కనీసం 10 రోజుల సమయం పడుతుంది. కావున కులవృత్తులకు ఆర్థిక సహాయం చేసే పథకానికి 20వ తేదీని పొడిగించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు నాయిని యాదగిరి గౌడ్, మండల గౌరవ అధ్యక్షులు మెరుగు నర్సింగ్, కేజీకేఎస్ నాయకులు మూల యాకయ్య గౌడ్, మెరుగు మహేందర్, మండల యాదగిరి గౌడ్, కోల సమ్మయ్య గౌడ్,గడ్డం కుమారస్వామి, కోల సమ్మయ్య గౌడ్, చిర్ర చందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఐదో వార్డు సభ్యుడు మృతి



నవతెలంగాణ-కొడకండ్ల

కొడకండ్ల గ్రామపంచాయతీలో ప్రస్తుతం ఐదో వార్డు సభ్యునిగా కొనసాగుతున్న పొడిశెట్టి వీరస్వామి గౌడ్ (48) అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మధ్యాహ్నం మృతి చెందారు. మృతునికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త మృతి చెందడం పార్టీకి తీరనిలోటని ఆయన పార్టీకి చేసిన సేవలు అభినందనీయమని ఆయన సేవలు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు మర్చిపోదని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.

మృతిని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-జఫర్‌గడ్

మండల కేంద్రంలోని ముస్లిం కాలానికి చెందిన మహ్మద్ మదార్ గత ఇరవై రోజుల క్రితం మరణించడం జరిగింది. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మాజీ డిసిసిబి డైరెక్టర్ మంచాల ఎల్లయ్య ఆరోజు అందుబాటులో లేనీ కారణంగా శనివారం వారి ఇంటికి వెళ్లి మదర్ కుటుంబాన్ని పరామర్శించి ఒక క్వింటాను బియ్యం ఆర్థిక సాయంగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్టేషన్‌గన్‌పూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తాటికాయల రాజేందర్, మహమ్మద్ డాక్టర్ సెట్ తదితరులు పాల్గొన్నారు.

అసత్యపు ఆరోపణలు మానుకోవాలి

పాలకుర్తి సొసైటీ వైస్ చైర్మన్ వేణు గౌడ్



నవతెలంగాణ-పాలకుర్తి

తనపై చేస్తున్న అసత్య ఆరోపణల్లో ఎలాంటి నిజం లేదని, అసత్య ఆరోపణలు మానుకోవాలని పాలకుర్తి సొసైటీ వైస్ చైర్మన్ కారుబోతుల వేణు గౌడ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో గల ప్రొహిబిషన్ ఆబ్కారి శాఖ అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ పాలకుర్తికి చెందిన మూల వెంకటేశ్వర్లు చేసిన ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదని అన్నారు. గీత సహకార అధ్యక్ష పదవికి ఎన్నిక జరగకుండా నేనే అధ్యక్షునిగా ప్రకటించుకున్నాని, రకాలు వసూలు చేసి పైసలు దుర్వినియోగపరుస్తున్నానని ఆరోపించడంలో నిజం లేదన్నారు.గత కొద్ది రోజుల క్రితం మూల అశోక్ ఆగి ఉన్న జెసిబికి గుద్దుకొని క్రిందపడి కాలు విరగడంతో ఆ విషయంలో గ్రామ పెద్దలు అందరూ కలిసి ఆ జెసిబి ఓనర్ దగ్గర నుండి 45 వేల రూపాయలు హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం ఇప్పించామన్నారు. ప్రమాదం జరిగిన మూడు రోజులకు తాడిచెట్టు పైనుండి పడినట్లు నన్ను దొంగ తీర్మానం ఇవ్వమని ఎక్సైజ్ శాఖకు తప్పుడు సమాచారం అందిస్తూ తాటి చెట్టు మీద నుంచి పడినట్టు పత్రికలలో వ్రాయించి నన్ను నానా ఇబ్బందులకు గురి చేయడం జరిగిందని, ప్రమాదం జరిగిన వారికి తాడిచెట్టు మీది నుండి పడినట్టు రాయడం తప్పు అని చెప్పినందుకు నా మీద కక్ష కట్టి పత్రికలలో నాపై తప్పుడు ప్రచారం చేస్తున్నాడన్నారు. మా ఊర్లో ఉన్న గౌడ కులస్తులు అందరూ ఏకగ్రీవంగా తీర్మానం చేసుకొని నన్ను అధ్యక్షునిగా ఎన్నుకున్నారని, ప్రభుత్వం రకాలు బందు చేసిన కాడి నుండి ఇప్పటివరకు నేను ఒక్క రూపాయి కూడా ఊర్లో రకాలు వసూలు చేయలేదన్నారు. ఆరోపణలు చేస్తే సహించేది లేదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కేజీకేఎస్ చెన్నూరు గ్రామ ఉపాధ్యక్షులు మాదాస్ హరీష్ గౌడ్, డైరెక్టర్లు కారుపోతుల వెంకటయ్య, ముంజాల రమేష్, నారగాని రాములు, గాదగాని సోమయ్య, నాతి వన్నయ్య, నారగాని గణేష్ తదితరులు పాల్గొన్నారు.

యాదమ్మకు నివాళులు అర్పించిన ప్రజాసంఘాలు



నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

విసునూరు గ్రామంలో శుక్రవారం నర్సరీలో విధి నిర్వహణలో విద్యుత్ షాక్‌తో చనిపోయిన నార్లపురం యాదమ్మ (55) కుటుంబానికి 10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సోమసత్యం డిమాండ్ చేశారు.శనివారం ప్రజాసంఘాల నాయకులతో కలిసి విసునూరులో యాదమ్మ భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సోమసత్యం మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీగా నర్సరీలో పనిచేస్తూ ప్రమాదవశాత్తు కరెంట్ షాక్‌తో చనిపోవడం చాలా విచారకరమని, వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. విద్యుత్ శాఖ వారి నిర్లక్ష్యం వల్లనేఎర్త్ వైర్ షాక్‌తో యాదమ్మ చనిపోవడం బాధకరమన్నారు. మండలంలో కరెంట్ షాక్ వల్ల అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నను విద్యుత్ శాఖ వారు నిర్లక్ష్యంగా వహించడం సరైనది కాదని అసహనం వ్యక్తం చేశారు. ఇక ముందైనా ఇటువంటి ప్రమాద సంఘటనలు జరగకుండా విద్యుత్ శాఖ వారు తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. యాదమ్మ వారి కుటుంబానికి ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియాతో పాటు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న, ప్రజా సంఘాల నాయకులు రాజారమేష్, సర్పంచ్ నకీర్త యాకయ్య, కొంత శ్రీనివాస్, కే.యాకయ్య, వారి కుటుంబ సభ్యులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

టీయూటీఎఫ్ మండల శాఖ నూతన కార్యవర్గం ఎన్నిక





నవతెలంగాణ-జనగామ

తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీయూటీఎఫ్) కొడకండ్ల మండలశాఖ నూతన కార్యవర్గాన్ని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు బుర్ర రమేష్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన కొడకండ్ల మండల టీయూటీఎఫ్ సర్వసభ్య సమావేశంలో మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలశాఖ అధ్యక్షురాలిగా మొండ్రాయి జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు రజియా బేగం, ప్రధాన కార్యదర్శిగా ప్రాథమిక పాఠశాల రేగులతండా ప్రధానోపాధ్యాయులు బస్కుల అంజయ్య ఎన్నికైనట్లు బుర్ర రమేష్ ప్రకటించారు. సర్వసభ్య సమావేశంలో జిల్లా అధ్యక్షులు బుర్ర రమేష్ మాట్లాడుతూ ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖను మినహాయించి ఇతర ప్రభుత్వ ఉద్యోగులందరికీ పదోన్నతులు కల్పించిందన్నారు. ఎంతోకాలంగా నిరాశ నిస్పృహలకులోనై ఎదురుచూస్తున్న ఉపాధ్యాయులకు ప్రమోషన్లు కల్పించి, బదిలీలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాబోయే రోజుల్లో ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో తక్షణమే ఉపాధ్యాయులకు ప్రమోషన్లు, బదిలీలు కల్పించాలని గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కోరారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు రావుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న విద్యారంగ సమస్యలు పరిష్కరించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. గత సంవత్సర కాలంగా ఈ-కుబేర్‌లో పేరుకుపోయిన ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల బిల్లు వెంటనే పాస్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి లకావత్ ఈర్య, జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మభగవాన్ రెడ్డి, జిల్లా కార్యదర్శులు కేమిడి భాస్కర్, బసవగాని గోవర్ధన్ గౌడ్ లింగాలఘనపురం మండలశాఖ బాధ్యులు పొట్టబత్తిని భాస్కర్, తాళ్ళపల్లి లక్ష్మణ్ గౌడ్, దేవరుప్పుల బాధ్యులు అజ్మీర భీమా నాయక్, కొయ్యడ వేణుగోపాల్ గౌడ్ వివిధ మండలాల కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


సర్కారు బడిలోనే చేర్పించండి : హెచ్ఎం శ్రీలత

నవతెలంగాణ-నర్సింహులపేట

ప్రభుత్వ పాఠశాలల్లోనే ప్రావీణ్య ఉపాధ్యాయులు ఉంటారని మీ యొక్క పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించండని బడిబాట కార్యక్రమంలో నర్సింహులపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత అన్నారు.ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు,విద్యా కమిటీలు, సీఆర్పీల ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా బడి-బాట కార్యక్రమంలో భాగంగా ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్నారు.ప్రభుత్వ స్కూల్లోనే మెరుగైన విద్యా బోధనతో పాటు ఉచిత పాఠ్య పుస్తకాలు,స్కాలర్షిప్,మధ్యాహ్న భోజనం తదితర వసతులు కల్పించడం జరుగుతుందని నర్సింహులపేట జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత, ఎంపీపీఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భిక్షపతి, ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి,విష్ణు వర్ధన్ రెడ్డి,వెంకట్ రెడ్డి, వెంకట్ రాం నర్సయ్య, సంధ్య, కుమార స్వామి, రాజు, వెంకటేశ్వర్లు, సీఆర్పీలు శేషు కుమార్ విస్తృత ప్రచారం చేస్తున్నారు. మన ఊరు-మనబడి కార్యక్రమం ద్వారా ప్రభుత్వం ద్వారా మౌలిక వసతులను కల్పిస్తోందని ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యను అందిస్తున్న కార్యక్రమాలను ఇంటింటికి వెళ్లి తల్లిదండ్రులకు వివరిస్తూ విద్యార్థులను బడిలో చేర్పించాలని వేడుకుంటున్నారు.

రుణమాఫీని తక్షణమే అమలు చేయాలి

సీపీఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు జి.మోహన్



నవతెలంగాణ-దంతాలపల్లి

రుణమాఫీని తక్షణమే అమలు చేయాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు గునిగంటి మోహన్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శనివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ రైతుల సమస్యల పరిష్కారం కోసమే సీపీఎం పార్టీ పోరాటం చేస్తుందని అన్నారు. రాష్ట్రం, కేంద్రం ఇద్దరు దొంగలేనని ఇద్దరి మధ్య రైతులు నలిగిపోతున్నారని ఆరోపించారు. రుణమాఫీ వడ్డీ చెల్లింపుకే పోతుందన్న ఆయన రుణమాఫీ పథకం కాదు వడ్డీమాఫీ పథకమని విమర్శించారు. నాలుగు ఏళ్ల గడుస్తున్న రూ.1 లక్ష రుణమాఫీ కాలేదని విరుచుకుపడ్డారు. కేవలం రూ.30 వేలు మాత్రమే మాఫీ చేశారని తెలిపారు. 2018లో రుణమాఫీగా ప్రకటించిన రుణం అసలు వడ్డీ కలిపి పూర్తిస్థాయిలో రుణమాఫీ చేసి రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు లేనిపక్షంలో రైతంగాని సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.కొండనాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక ఊడిపోయిందన్నట్లుగా ధరణితో సమస్యలు మరింత పెరిగాయని చెప్పారు. క్వింటాల్‌కి 5 కిలోల కోత విధిస్తున్నారని తెలంగాణ ఏర్పడినప్పటి నుండి ఇదే కొనసాగుతుందన్నారు. అధికారుల యంత్రాంగం చేతిలో ఉన్న అరికట్టలేకపోవడం దురదృష్టకరమని అభిప్రాయపడ్డారు. వడ్డీ చెల్లిస్తే గాని కొత్త రుణం ఇవ్వడం లేదన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి రైతుల రుణాలను పూర్తిస్థాయిలో మాఫీ చేయాలని వారు కోరారు.

లక్ష రూపాయల రుణా మాఫీ వెంటనే చేపట్టాలి



నవతెలంగాణ-గార్ల

తెలంగాణ ప్రభుత్వం ఎన్నికలలో రైతులకు హామీ ఇచ్చిన లక్ష రూపాయల రుణా మాఫీ వెంటనే చేపట్టాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గడ్డిపాటి రాజారావు డిమాండ్ చేశారు.అర్హులైన రైతులకు లక్ష రూపాయల రుణా మాఫీ చేయాలని తెలంగాణ రైతు సంఘం అధ్వర్యంలో స్థానిక డిప్యూటీ తహశీల్దారు వీరన్నకు రైతులు శనివారం వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా రాజారావు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రైతులకు లక్ష రూపాయలు రుణాలు మాఫీ చేస్తామని వాగ్దానం చేసి సంవత్సరాలు గడుస్తున్న నేటి వరకు అమలు చేయ లేదనిరైతు లకు కొత్త రుణాలు ఇవ్వకుండా బ్యాంకులో నానా ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు.రైతులకు లక్ష రూపాయలు రుణా మాఫీ చేస్తామని చెప్పి 25 వేల రూపాయలు మాత్రమే మాఫి చేశారని, 25 వేల రుణాల మాఫిలో పిఎసిఎస్ బ్యాంక్‌లో 806 మంది రైతులను అర్హుల జాబితాను చూపేడుతుండగా, 492 మందికి మాత్రమే రుణాలు మాఫీ అయ్యాయని ఆవేదన వెలిబుచ్చారు.50 వేల రూపాయలలోపు రుణాలు మాఫీ అయిన వారిలో 1205 మంది ఉండగా 685 మందికి మాత్రమే రుణాలు మాఫీ అయిందన్నారు. ఇలా రైతులను ఇబ్బందులు పెట్టడం కంటే ఒకే సారి ప్రభుత్వం ప్రకటించిన విధంగా లక్ష రూపాయలు రుణాలు ఒకే సారి వడ్డీతో సహ మాఫీ చేయాలని డిమాండ్ చేశారు.వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో కౌలు రైతులకు రైతు బంధు వర్తింపజేయాలని డిమాండ్‌లతో కూడిన వినతి పత్రాన్ని డిప్యూటీ తహశీల్దారు జె.వీరన్నకు అందజేశారు. వినతి పత్రం అందించిన వారిలో జిల్లా నాయకులు భాగం లోకేశ్వరావు, మండల నాయకులు వాంకుడోత్ మోహన్, వాంకుడోత్ శంకర్, లక్ష్మి, విమల, శ్రీనివాస్, మహేశ్వరరావు, వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

పచ్చదనం పరిశుభ్రత లక్ష్యంగా పట్టణ ప్రగతి

ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్



నవతెలంగాణ-తొర్రూరు

పచ్చదనం పరిశుభ్రత ప్రధాన లక్ష్యంగా పట్టణ ప్రగతి ప్రారంభించబడిందని ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్ సింగారపు కుమార్ అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం పట్టణ ప్రగతి కార్యక్రమం గురుకుల పాఠశాల లో నిర్వహింపబడింది. ఎంపిఓ గౌస్‌తో కలిసి మాట్లాడారు. పరిశుభ్రత, పచ్చదనం, ప్రధాన లక్ష్యంగా పట్టణ ప్రగతి ప్రారంభించబడిందని పట్టణ ప్రగతిలో పారిశుధ్య నిర్వహణ,మొక్కలు నాటే స్థలాలకు గుర్తింపు, క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయడం ప్రధాన అంశాలని విద్యార్థినులకు తెలియజేశారు.ఎంపిఓ గౌస్ మాట్లాడుతూ పల్లెటూర్లు అమ్మలాంటివని, పంచాయితీ రాజ్ వ్యవస్థ గ్రామీణ వ్యవస్థలపైననే ప్రజల జీవనోపాధి ఆధారపడి ఉందని, తడిచెత్త, పొడిచెత్త వేరు చేసే విధానం- కంపోస్ట్ తయారుచేసే విధానం పై పిల్లలకు అవగాహన కల్పించారు. పిల్లలను ప్రతి ఇంటిలో ఇంకుడుగుంతలు ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. ఈ విధంగా పట్టణ ప్రగతిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ జయశ్రీ, ఉపాధ్యాయుని బృందం,విద్యార్థినులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ ఆర్చరీ పోటీలకు ఆర్డీఎఫ్ విద్యార్థి అఖిల్



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని కల్లెడ ఆర్‌డిఎఫ్ జూనియర్ కాలేజీ కు చెందిన విద్యార్థి ఆర్చరీ అకాడమీ నుండి ఎస్.అఖిల్, గంగారాజు ఈ నెల 15 న భువనేశ్వర్‌లో జరిగిన ఆల్ ఇండియా అంతర్జాతీయ యూనివర్శిటీ ట్రైల్‌లో పాల్గొన్నారు. భారతదేశం తరపున ఎస్.అఖిల్ మొదటి స్థానం గెల్చుకొని వచ్చే నెల జులైలో 27 నుండి 30 వరకు చెంగ్డు, చైనాలో జరగబోయే వరల్డ్ యూనివర్సిటీ గేమ్స్‌కి ఎంపిక కావటం జరిగిందని ప్రిన్సిపాల్ ఆడెపు జనార్ధన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆర్చరీ కోచ్ చందూలాల్, ఏఓయాకాంబరం, వైస్‌ప్రిన్సిపాల్‌రాజు, శ్రీలత,మూర్తి, మహిపాల్ రెడ్డి, మధుకర్ రెడ్డి అభినందించారు.

మంత్రి కేటీఆర్‌ని కలిసిన చిర్ర రాజుగౌడ్



నవతెలంగాణ-హన్మకొండ

బీసీలకు ఇస్తున్న లక్ష రూపాయల రుణ ఆర్థిక సహాయం గౌడ కులస్తులకు కూడా ఇవ్వాలని హనుమకొండ జిల్లా గోపా అధ్యక్షులు చిర్ర రాజు గౌడ్ డిమాండ్ చేశారు. శనివారం వరంగల్ తూర్పు నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలకు వచ్చిన కేటీఆర్ ను చిర్ర రాజు గౌడ్ పుష్ప గుచ్చం అందించి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బిసి కులాలకు ఇస్తున్న లక్షరూపాయల ఆర్థిక రుణ సహాయాన్ని గౌడ కులస్తులకు కల్పించాలని కోరారు. అనంతరం రాష్ట్రంలో గౌడులు ఎదుర్కొంటున్న సమస్యలపై కేటీఆర్ కు వినతిపత్రం అందజేశారు.

బీజేపీ నిరంకుశ విధానాలకు చరమగీతం

ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్

బీఆర్‌ఎస్‌లో చేరిన 11వ డివిజన్ బీజేపీ కార్పొరేటర్



నవతెలంగాణ-హనుమకొండ

ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో హన్మకొండ జిల్లాలో రాజకీయం వేడెక్కుతుంది ఈసారి ఎలాగైనా అధికారంలోకి రావాలనుకునే బీజేపీకి హనుమకొండ జిల్లాలో 11వ డివిజన్ కార్పొరేటర్ ప్రేమలత కమల్ ఝలక్ ఇచ్చారు. వరంగల్ 11వ డివిజన్ బీజేపీ కార్పొరేటర్ 300 మంది కార్యకర్తలతో హనుమకొండ బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ ప్రేమలత కమల్‌ను పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈసందర్భంగా చీఫ్‌విప్ మాట్లాడుతూ బీజేపీ నిరంకుశ పాలనకు చరమగీతం పాడేందుకు కమల్ ప్రేమలతలువారి అనుచరులతో బీఆర్ ఎస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. బీజేపీకి రాజీనామా చేసి కమల్‌తో పాటు 300 మంది 11వ డివిజన్ కార్యకర్తలు బిఆర్‌ఎస్ పార్టీలో చేరడం ఆనందంగా ఉందన్నారు. రెండుసార్లు ఓటమిపాలైనా పట్టుదలతో డివిజన్‌లో ఉన్న సమస్యలు స్థానిక కార్పొరేటర్‌కు తెలియపర్చి డివిజన్ అభివృద్ధికి కృషి చేశారన్నారు. అసంఘటిత, సంఘటిత కార్మికుల గూర్చి పోలీస్ సమస్యలపై ముందుండి పరిష్కరించి ఒక నిజాయితీ గల నాయకుడిగా పేరుప్రఖ్యాతలు పొందిన నాయకుడు కమల్ అని కొనియాడారు.స్థానిక నాయకులతో, కార్యకర్తలతో మమేకమై ఇచ్చిన మాట ప్రకారం ఈరోజు ఇతరపార్టీ నాయకులను స్వాగతం పలకడం జరిగిందని కార్యకర్తలు అందరూ తమకు సహకరించాలని కోరారు.

బిఆర్‌ఎస్ పార్టీలో చేరిన ప్రేమలత కమల్ మాట్లాడుతూ బీజేపీలో చాలా ఏళ్లుగా పార్టీ పటిష్టతకు కృషి చేస్తున్నాను కానీ ఎలాంటి అభివృద్ధి బీజేపీ ప్రభుత్వం చేయలేదని అన్నారు. బీజేపీ ప్రభుత్వం వేయి స్తంభాలు దేవాలయం, బయ్యారం ఉక్కుఫ్యాక్టరీ, కాజీపేట్ కోచ్‌ఫ్యాక్టరీ ఇవ్వకుండా అడ్డుపడుతుంది తప్ప ఈ నగరానికి ఇలాంటి అభివృద్ధి చేయాలేదన్నారు. అందుకు నా వంతుగా ఈ నగరానికి అభివృద్ధి చేస్తున్న బిఆర్‌ఎస్ పార్టీతో కలిసి నగర ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో నేడు బిఆర్ పార్టీలో చేరడం జరిగిందని వినయ్ అన్నపై నాకు నమ్మకం ఉన్నదని, మీరు మా డివిజిన్ అభివృద్ధి చేశారు. అందుకు వచ్చే ఎన్నికల్లో వినయ్‌భాస్కర్‌ను గెలిపించి మంత్రిగా చూడలన్నదే నా కోరిక అని ఇప్పటి నుంచి వినయన్న, బీఆర్‌ఎస్ ఏ పిలుపునిచ్చిన ముందుంటాని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, రాష్ట్ర రైతు రుణ విమోచన కమిటీ చెర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మన్ ఎండి.అజీజ్‌ఖాన్, కుడా మాజీ చెర్మన్ మర్రి యాదవరెడ్డి, మాజీ కార్పొరేటర్ వద్ది రాజ్ గణేష్, కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మి సురేందర్, జిల్లా బిఆర్‌ఎస్ సీని యర్ నాయకులు, 11వ డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సేవ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రక్తదానం



నవతెలంగాణ-కాశిబుగ్గ

నగరంలోని దేశాయిపేట ప్రాంతానికి చెందిన సేవ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శనివారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.ఈసందర్భంగా సంస్థ ప్రధాన కార్యదర్శి అయిత ఉషాభాస్కర్ మాట్లాడుతూ అత్యవసర సమయాలలో రక్తం ఉండక అనేకమంది రోగులు, క్షతగాత్రులు మరణిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ వంతు బాధ్యతగా సంస్థ సభ్యులందరి సహకారంతో ఎంజీఎం బ్లడ్ బ్యాంక్‌లో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి 21యూనిట్ల రక్తాన్ని అందించామన్నారు.ఈ సందర్భంగా ఎంజీఎం బ్లడ్ బ్యాంక్ అధికారిని డాక్టర్ ఆశాదేవి సంస్థ సభ్యులను అభినందించారు.

17వ సారి రక్తదానం చేసిన రత్న ప్రణయ్

సేవ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు జూపాక రత్న ప్రణయ్ 17వ సారి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2011 నుండి ఇప్పటి వరకు 17 సార్లు (ఓ పాజిటివ్) రక్తదానం చేశారని, సంస్థ బ్లడ్ మోటివేటర్ గా అనే క సామాజిక మాధ్యమాల ద్వారా ఎంతో మంది యువతకి అవగాహన కల్పిస్తూ అత్యవసర సమయాలలో అనేకమందికి రక్తం అందేలా చూసానన్నారు. కార్యక్రమంలో సేవా స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు లక్ష్మీ జగన్, బాబురాజ్, సందీప్, నాగరాజు, ప్రణయ్, రాజేందర్, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది కమల, సునీత, రాజేష్ పాల్గొన్నారు.

నోటి, గొంతు క్యాన్సర్‌పై అవగాహన



నవతెలంగాణ-కాశిబుగ్గ

గ్రేటర్ వరంగల్ 3వ డివిజన్ ఆరేపల్లి సమీపంలోని ప్రతిమ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో శనివారం నోటి, గొంతు క్యాన్సర్‌పై పేషెంట్లకు భరోసా కార్యక్రమం ద్వారా అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ప్రతిమక్యాన్సర్ ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ తిప్పని అవినాష్ మాట్లాడుతూ హాస్పిటల్ ప్రారంభం నుండి గత ఆరునెలల కాలంలో 35కు పైగా నోటి, గొంతు క్యాన్సర్ శాస్త్ర చికిత్సలు చేయించుకున్న పేషెంట్లతో జిల్లాలో మొదటిసారిగా భరోసా కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. హెడ్, నెక్‌సర్జన్ డాక్టర్ అభినవ్ మాట్లాడుతూ గతంలో ఆపరేషన్ చేయించుకుని ఆరోగ్యంగా ఉన్నపేషెంట్లతో కొత్తగా ఆపరేషన్ చేయించుకున్నవారితో మాట్లాడించి మనోధైర్యాన్ని నింపామన్నారు. అలాగే ఆపరేషన్ జరిగిన తర్వాత పేషెంట్‌లలో వచ్చే సందేహాలు, సమస్యలకు నిపుణు లైన వైద్య బృందంచే నివృత్తిచేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో హాస్పిటల్ డైరెక్టర్ మద్ది రాహుల్‌నారాయణ, రేడియేషన్ అంకాలజిస్ట్ డాక్టర్ విష్ణువర్ధన్, డాక్టర్ సుమిత్ర తదితరులు పాల్గొన్నారు.

రాజు కుటుంబానికి అండగా నిలిచిన బాల్యమిత్రులు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని వడ్లకొండకు చెందిన చింతకాయల రాజు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా శనివారం రాజు దశదినకర్మ లో 2002 పదవ తరగతి బ్యాచ్ వర్ధన్నపేట పాఠశాల చెందిన బాల్యమిత్రులు పాల్గొని వారి కుటుంబాన్ని పరామర్శించి, అధైర్యపడవద్దని, అండగా ఉంటామని ఆర్థిక సహాయంగా రూ. 15వేలు అందజేశారు.ఈ కార్యక్రమంలో కొండేటి బాలకష్ణ, పి.అనిల్, ఎండి. యాకోబుపాషా, శ్రీశైలం, వి.సుధాకర్, ఎండి మౌలానా, జి సాంబయ్య, బి మహేందర్, బి.అశోక్, ఆరెల్లి సతీష్, గాయల కిరణ్‌కుమార్, పసునూరి రమేష్ తదితర బాల్యమిత్రులు పాల్గొన్నారు.



వినియోగదారుల సమస్యలు తక్షణమే పరిష్కారం

విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్మన్ పెరుమాళ్ల సత్యనారాయణ

నవతెలంగాణ-ఆత్మకూర్

విద్యుత్ వినియోగదారుల సమస్యలు తక్షణమే పరిష్కరించి మెరుగైన విద్యుత్ సేవలు అందించడమే లక్ష్యంగా ట్రాన్స్‌కో ఉద్యోగులు పని చేయాలని విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్మన్ పెరుమాళ్ల సత్యనారాయణ అన్నారు. శనివారం ఆత్మకూరు మండలం పెంచికలపేట సబ్ స్టేషన్ పరిధిలో పరకాల నియోజకవర్గ విద్యుత్ సమస్యలు పరిష్కరించేందుకు ఏర్పాటు చేసిన వినియోగదారుల పరిష్కార వేదిక ఎస్‌ఈ వెంకట రమణ అధ్యక్షతన జరిగింది. నియోజకవర్గంలోని విద్యుత్ వినియోగదారుల సమస్యలను ఫోరంబృందానికి ఫిర్యాదు చేశారు. అలాగే వారి సమస్యలను వివరించడంతో విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్ పర్సన్ పెరుమాళ్ల సత్యనారాయణ మాట్లాడుతూ ఇప్పటి వరకు హనుమకొండ జిల్లాలో 1610 సర్వీసులు సమస్యతో ఉండడం వాళ్ల వినియోగదారులు మాకు తెలియ చేయడంతో 1106 సర్వీసుల సమస్యలను పరిష్కరించమని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడలేని విదంగా హనుమకొండ జిల్లాలో విద్యుత్ సమస్యలు పరిష్కరించడంతో పాటు అధికారులను,సిబ్బందిని అప్రమత్తం చేసి నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తున్నామన్నారు. గత రెండేళ్లుగా రైతులు,ప్రజలు ఎలాంటి సమస్యలు లేకుండా ఉంటున్నారని ట్రాన్స్‌కో ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉండి ఉత్తమ సేవలు అందించడంతోనే సాధ్యమైందన్నారు. జరిమానాలు పడ్డ రూ.6 లక్షలను వినియోగదారుని బిల్లుల్లో జమ చేయడం జరిగిందని అన్నారు. పరకాల నియోజకవర్గంలోని ఆత్మకూరు, దామెర, నడికూడా,పరకాల, భూపాలపెల్లి నియోజకవర్గంలోని శాయంపేట మండలలోని వినియోగదారులకు ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకొచ్చిన వెంటనే తక్షణమే పరిష్కరిస్తామన్నారు. ట్రాన్స్కో ఉద్యోగులు వినియోగదారుల పట్లమర్యాదగా వ్యవహరించాలని సూచించారు. ఎవరైనా ఉద్యోగులు మీకు ఇబ్బందులు కల్గిస్తే మా దష్టికి తీసుకురావాలని చైర్ పర్సన్ పెరుమాళ్ళ సత్యనారాయణ అన్నారు. వేదిక వద్దకు తీసుకొచ్చిన సమస్యలను వెంటనే ఆరు సమస్యలను పరిష్కరించారు.



సమస్యల పరిష్కారంలో హనుమకొండ జిల్లా మొదటి స్థానం

రాష్ట్రంలో 5 విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం ఫోరం ఉండగా మెరుగైన సేవలను అందిస్తూ తక్షణమే వినియోగదారుల సమస్యలు పరిష్కరించడంలో హనుమకొండ జిల్లా మొదటి స్థానం నిలిచిందని చైర్ పర్సన్ అన్నారు. ఏగ్రామంలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా సబ్ స్టేషన్ లను, ట్రాన్స్‌ఫార్మలను ఏర్పాటు చేయడంతో లో ఓల్టేజ్,విద్యుత్ పరికరాలు దెబ్బతినకుండా విద్యుత్ సరఫరా చేసినందుకు ప్రభుత్వం గుర్తింపు ఇచ్చిందని అన్నారు. విద్యుత్ ఉద్యోగుల ఐక్యతతోనే సాధ్యమైందన్నారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ నెంబర్ తిరుమలరావు, నెంబర్ ఫైనాన్స్‌చరణ్ రాజ్,ఇండిపెండెంట్ అధ్యక్షులు పి. నరేందర్, ఆత్మకూర్, శాయంపేట,నడికుడా,దామెర, పరకాలమండలాల ట్రాన్స్‌కో ఏఈలు, సబ్ ఇంజనీర్లు, ట్రాన్స్‌కో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యాశాఖలో పనిచేసే ప్రతీ ఉద్యోగి బాధ్యతగా వ్యవహరించాలి

హనుమకొండ డీఈఓ డాక్టర్ ఎండి.అబ్దుల్‌హై



నవతెలంగాణ-హనుమకొండ

కొత్త విద్యా సంవత్సరం 2023-24లో ఎలాంటి లోటుపాట్లకు అవకాశం ఇవ్వకుండా జిల్లా విద్యాశాఖలో పనిచేసే ప్రతి ఉద్యోగి క్రమశిక్షణాయుతంగా పనిచేయాలని హనుమకొండ డీఈవో అబ్దుల్ హై మరోసారి వారి బాధ్యతలను గుర్తు చేశారు. హనుమకొండ జిల్లాలోని అన్ని యాజమాన్య పాఠశాలలు డీఈవో జారీచేసిన రికార్డ్‌షీట్ (టిసిబుక్స్)లను మాత్రమే వినియోగించాలన్నారు. శనివారం విద్యాసంస్థల పరిరక్షణకొరకు, పర్యవేక్షణలో భాగంగా హనుమకొండ నగరంలోని ఉన్న పలు ప్రభుత్వ పాఠశాలల ను వాటిలో జరిగే మనఊరు మనబడి/మనబస్తీమనబడి కార్యక్రమంలోని పనుల ను, పాఠశాలల్లోని విద్యార్థుల హాజరు శాతం, ఉపాధ్యాయుల బోధనావిధానం,సమయపాలనను డిఇఓ పరిశీలించారు. ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం విద్యార్థులపై జరిగే విద్యాపర మైన ఒత్తిడిలను తీర్చుటకొరకు ప్రభుత్వపరంగా విద్యార్థుల హక్కుల పరిరక్షణ కల్పించమని స్టూడెంట్స్ యూనియన్, ఇతర యూనియన్ అయిన ఏబీవీపీ, ఏబిఎస్‌ఎఫ్, ఏఐఎఫ్‌డిఎస్, పిడిఎస్‌యు, ఏఐఎస్‌ఎఫ్, డిబిఎఫ్ కార్యకర్తలు హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎండి.అబ్దుల్ హైకి వినతి పత్రాలను సమర్పించారు. విద్యార్థి సంఘాల, విద్యార్థుల తల్లిదండ్రుల అభ్యర్థనల ఆధారంగా విద్యాశాఖ సూచనల మేరకు పాఠశాలలు నిర్వహించబడేటట్లు చేస్తామన్నారు.

ప్రైవేటు వి ద్యాసంస్థలుకొన్నివారి పాఠశాలల్లోనే పాఠ్యపుస్త కాలు నోట్‌బుక్స్, స్కూల్ యూనిఫాములు ఎక్కువ రేటుకు అమ్ముతూ వారివద్ద కొనాలని విద్యార్థుల తల్లిదండ్రులపై వత్తిడి పెంచే స్కూల్ యాజమాన్యాన్ని, పాఠశా లల్లోనే బుక్‌స్టాల్స్ ఏర్పాటు చేసే వారిపై జిల్లావిద్యాశాఖ అధికారి పాఠశాలల గుర్తింపు రద్దు లేదా క్రమ శిక్షణ రాహిత్య నోటీసులు జారీ చేస్తామన్నారు. అదేవిధంగా విద్యపేరుతో అధిక స్కూల్ ఫీజులు వసూలు చేయకుండా ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారంగా విద్యాబోధన ఫీజులు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం గుర్తింపు లేని పాఠశాలలను తక్షణమే రద్దుచేయాలని మండల విద్యాశాఖ అధికారులను ఆ దేశించారు. ఒకవేళ గుర్తింపు లేని పాఠశాలలు నిర్వహించిన ట్లయితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆడపడుచులకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం



నవతెలంగాణ-నల్లబెల్లి

మండలంలోని మేడపల్లి, రాంపూర్ గ్రామపంచాయతీ పరిధిలో చేపట్టిన చేయి చేయి కలుపుదాం కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొద్దాం దేశాన్ని రాష్ట్రాన్ని కాపాడుకుందాం అనే నినాదంతో నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చేపట్టిన యాత్రలో భాగంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆడపడుచులకు ఉచిత ఆర్టీసీబస్సు ప్రయాణం కల్పిస్తామని అన్నారు. రాష్ట్రంలో, దేశంలో మార్పు వచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ తో పాటు వ్యవసాయ భూమి ఉన్న రైతులకి కౌల రైతులకు ఎకరాకి రూ.15వేలు, భూమిలేని ఉపాధిహామీ కూలీలకు రూ.12 వేల చొప్పున ఉచితంగా అందిస్తుందన్నారు. గ్యాస్‌ధరలు తగ్గించి రూ.500కే గ్యాస్ అందిస్తామని, నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే వరకు ప్రతినెల రూ.4 వేల నిరుద్యోగభృతి అందిస్తామని తెలిపారు. అమరుల త్యాగాలకు గుర్తుగా వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, 25000 నెలవారి అమరుల గౌరవపెన్షన్ కల్పిస్తామని అన్నారు. తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇచ్చి ఉద్యమంలో నమోదైన కేసులను ఎత్తివేయడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తుందని అన్నారు. వైద్యం కోసం కుటుంబానికి సంవత్సరానికి ఉచితంగా ఐదు లక్షలు, ఉపాధి హామీ పథకంలో పని దినాలు కుటుంబానికి 300 రోజులు రోజు వేతనం 250 కి తగ్గకుండా ఇస్తామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి చర్ల శివారెడ్డి, వైనాలఅశోక్, ఇస్తారు శేఖర్, పెంతల కొమరారెడ్డి మాలోతు మోహన్, గుండ్లపహాడ్ సర్పంచ్ కదిరి కట్టయ్య, మేడపల్లి ఎంపీటీసీ మాలోతు అంజలి, చల్పూరి జ్యోతి, పురుషోత్తం సురేష్, రఘుపతి, భూక్య బౌసింగ్, రామ్మూర్తి, తదితర పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల అరెస్టులతో కార్యకర్తల నిరసనలు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

మంత్రి కేటిఆర్ వరంగల్ జిల్లా పర్యటనలో భాగంగా హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డిని తన స్వగృహంలో పోలీసులు హౌస్ అరెస్ట్ చేసారు. కేటిఆర్ వరంగల్ పర్యటనను నిరసిస్తూ హన్మకొండ కాంగ్రెస్ కూడలిలో నల్లబెలూన్లతో నిరసన తెలుపుతున్న వరంగల్ పశ్చిమ కాంగ్రెస్ నేతలు రాజేందర్ రెడ్డి ఆదేశాలమేరకు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం కూడలిలో కేటిఆర్ పర్యటనను నిరసిస్తూ నల్ల బెలూన్లతో నిరసన తెలిపారు. కేటీఆర్ డౌన్ డౌన్ అంటూ నినాదనలు చేసారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కెసిఆర్ అధికారం చేపట్టిన నాటినుండి నేటి వరకు ఓరుగల్లు చేసిన అభివృద్ధి శూన్యం. పైగా నిరుపేదలకు ఇస్తానన్నటువంటి డబుల్ బెడ్‌రూం ఇళ్లను ఇవ్వకుండా, దళితబంధు కేవలం తమపార్టీ కార్యకర్తలకు ఇస్తూ, ఇన్నర్ రింగ్ కోసమని భూములు ఇచ్చిన వారికి నష్టపరిహారం ఇవ్వకుండా నేడు శంకుస్థాపన చేయడానికి వస్తున్న కేటీఆర్ ఇదేనా మీ అభివృద్ధి అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా ఎన్‌ఎస్‌యుఐ ప్రెసిడెంట్ పల్లకొండ సతీష్,యూత్ కాంగ్రెస్ నేతలు పల్లె రాహుల్ రెడ్డి, బంక సంపత్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

నియంతత్వ పాలనకు చరమగీతం పాడాలి : బొంపెల్లి

పర్వతగిరి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తాము అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు,నియంతత్వ పోకడలతో ప్రశ్నించే గొంతుకలను అరెస్టులు చేసినంత మాత్రాన ఆందోళనలు ఆపలేరని కిసాన్‌కాంగ్రెస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు బోంపెల్లి దేవేందర్‌రావు ఆగ్రహంవ్యక్తం చేశారు.శనివారం సంగెం మండలంలోని టెక్స్ టైల్ పార్క్ పర్యటన కు కేటీఆర్ వస్తున్న సందర్భంగా బొంపల్లి దేవేందర్‌రావు, కాంగ్రెస్ పార్టీ 50వ డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఆఫ్జర్ పాషాలను శనివారం తెల్లవారు జామున పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ మండలాల్లో, గ్రామాల్లోని ప్రతిపక్ష పార్టీల నా యకులను పార్టీ సమావేశాలకు ముందు ఏంచేస్తారోరని భయపడి ముందస్తు అరెస్టులుచేయడం ప్రభుత్వ చేతగాని తనం ను గుర్తు చేస్తోందని విమర్శించారు. ఇప్పటికైనా అరెస్టులు ఆపాలన్నారు.

అర్హులైన వారందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలి


నవతెలంగాణ-ధర్మసాగర్

అర్హులైన నిరుపేదలందరికీ ఇండ్ల స్థలాలను కేటాయించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు, మండల కార్యదర్శి చిలుక రాఘవులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని ముప్పారంలో వల్లెపు రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిలువనీడలేని నిరుపేద కుటుంబా లకు ప్రభుత్వ స్థలంలో ఇండ్లస్థలాలను కేటాయించి ము ఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన రూ.3 లక్షలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 19న నిర్వహించే తహశీల్దార్ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో



వేసే కార్మిక సంఘం జిల్లా నాయకురాలు ఆరూరి భాగ్యలక్ష్మిసుల్తూరి ప్రమీల, మోడం రాజేశ్వరి, కమిటీ సభ్యులు బత్తిని లావణ్య, కందుకూరిరేణుక, మోడం కవిత, కందుకూరి సుగుణ, కర్నే దీప, కందుకూరి ప్రభాకర్, మేకల సరిత, కందుకూరినాగులు, మేకల తిరుమల పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్నప్రజావ్యతిరేక విధానాలను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యవంతులు చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శనివారం ఐఎన్‌టియుసి మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉచిత సంక్షేమ పథకాల పేరుతో నిరుపేదలపై ఆర్థిక భారం మోపుతుందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వపాలనలో అన్ని వర్గాల ప్రజలు అసంతృప్తితో ఉన్నారని, కార్యకర్తలు కష్టపడి పనిచేసి రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసేలా కృషి చేయాలన్నారు.

ఐఎన్‌టియుసి మండల అధ్యక్షులుగా రాజేందర్

ఐఎన్‌టియుసి మండల అధ్యక్షులుగా మారపల్లి రాజేందర్, ఉపాధ్యక్షులుగా అక్కపాక రాజు, ప్రధాన కార్యదర్శిగా తొప్పెట్ల సురేందర్, కార్యనిర్వాక కార్యదర్శిగా అడప కుమారస్వామి, ప్రచార కార్యదర్శిగా కోగీల రాజు, సహాయ కార్యదర్శిగా వడ్డేపల్లి మహేందర్, కోశాధికారిగా కౌటం లక్ష్మీనారాయణ, కార్యవర్గ సభ్యులుగా యార తిరుపతి, యాట సదానందం, రమేష్, శ్రీను, సురేష్, వీరన్న, రమేష్, సాదిక్, శ్రీనివాస్, శరత్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు బుచ్చిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు లడే రాజకుమార్, చింతల రవిపాల్, బాసాని మార్కండేయ, మారేపల్లి రాజు, కటయ్య పాల్గొన్నారు.

బీసీ కార్పొరేషన్ దరఖాస్తుకు గడువు పొడిగించాలి

నవతెలంగాణ-శాయంపేట

వెనుకబడిన తరగతుల కుల వత్తుల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించనున్న బీసీ కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తు చేసుకునేం దుకు గడువు పొడిగించాలని విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు సలేంద్ర రవీంద్రచారి శనివారం ప్రభుత్వాన్ని కోరారు. ఈనెల 20 వరకే గడువు విధించడంతో, కులం, నివాసం, ఆదాయ ధ్రువపత్రాలు పొందడానికి నిత్యం వందలాది మంది తహసిల్దార్ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణ చేస్తున్న, సర్వర్ సమస్యతో ధ్రువీకరణ పత్రాలు జారీ కావడం లేదన్నారు. దీన్ని దష్టిలో పెట్టుకొని ప్రభుత్వం బీసీ కార్పొరేషన్ రుణాల గడువును మరొక వారం రోజుల పాటు పొడిగించాలని రవీంద్ర చారి కోరారు.

గిరిజన సంక్షేమానికి కేసీఆర్ పెద్దపీట

జెడ్పీటీసీ చాడ సరితరెడ్డి



నవతెలంగాణ-వేలేరు

తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహి స్తున్న తెలంగాణ రాష్ట్ర అవతర ణ దశాబ్ది ఉత్సావాలలో భాగం గా గిరిజన దినోత్సవ వేడుకలు శనివారం మండలంలోని ఆ యా తండాలలో గిరిజన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఇట్టి వేడుకలకు స్థానిక జడ్పిటిసి చాడ సరిత రెడ్డి, వైస్ ఎంపిపి అంగోత్ సంపత్, జడ్పీ సీఈవో సురభి వెంకటేశ్వర్లు, ఎంపీడీవో లక్ష్మీ ప్రసన్న ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సర్వతో ముఖాభివృద్ధే లక్ష్యంగా సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నట్టు తెలిపారు. చింతల తండా, బండ తండా, లోక్యాతండ గ్రామాలకు ఐటీడీఏ తరపున నూతన గ్రామపంచాయతీ నిర్మాణానికి 20 లక్షల నిధులు కేటాయించినట్లు తెలియజేశారు. నూతన గ్రామ పంచాయతీ నిర్మాణ కార్యక్రమాలకు శిలాఫలకంతో శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించినట్లు తెలిపారు. కార్యక్రమాల్లో ఆయా గిరిజన గ్రామాల సర్పంచులు రాంచందర్, సంపత్ , అనురాధ మండల, గ్రామాల ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

మొరాయిస్తున్న మీ సేవా సేవలు

ఆందోళనలో లబ్దిదారులు - గడువు కాలం పెంచాలని వేడుకోలు

నవతెలంగాణ-హసన్‌పర్తి

రాష్ట్ర ప్రభుత్వం బీసీల సంక్షేమం కోసం రూ.1 లక్ష ఆర్థిక సహాయం ప్రకటించడంతో రాష్ట్ర వ్యాప్తంగా కులం, ఆదాయ సర్టిఫికెట్ల దరఖాస్తుల సంఖ్య రోజురోజుకు పెరిగిపోయాయి. తహశీల్దారు కార్యాలయంలో కుప్పలుకుప్పలుగా దరఖాస్తులు పెరగడంతో అధికారులు తలలు పట్టుకుంటున్నారు. అరకొర సిబ్బందితో రాత్రింబవళ్లు దరఖాస్తులను పరిశీలించి సర్టిఫికెట్ల జారీ చేసేందుకు యుద్ధం ప్రతిపదికన పనులు వేగవంతం చేస్తున్నారు. అయినప్పటికి లబ్దిదారులకు సకాలంలో సర్టిఫికెట్లను అందించడంలో అధికారులు పూర్తిగా విఫలమవుతూనే ఉన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సర్టిఫికెట్ల కోసం మీసేవా ఆన్‌లైన్ దరఖాస్తులు చేసుకోవడంతో సర్వర్ బీజీ అయిపోయింది. ఒక్కో అప్లికేషన్ ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లు మాత్రం నిద్రహారాలు మానీ ఆరోగ్యాలు దెబ్బతింటున్నా పనులు పూర్తి చేయాలన్న లక్ష్యంతో శ్రమపడుతున్నారు. అయినప్పటికి సర్వర్ బిజీగా ఉండడంతో సర్టిఫికెట్ ఆన్‌లైన్ కాకపోవడంతో ఒక్కో దరఖాస్తును పరిశీలించి అప్‌లోడ్ చేసేందుకు గంట నుంచి మూడు గంటలు పడుతుండడంతో లబ్దిదారులు ఆదోళనకు గురవుతున్నారు. ఈ నెల 20తో బీసీల ఆర్థిక సహాయం దరఖాస్తు గడువు ముగుస్తుండడంతో మీసేవా కులం, ఆదాయం సర్టిఫికెట్లు అప్‌లోడ్ కాకా తహశీల్దారు కార్యాలయం ముందు లబ్దిదారులు ఇబ్బందులు పడుతున్నారు. కులం, ఆదాయం సర్టిఫికెట్లతో బీసీలు ఆర్థిక సహాయం కోసం ఆన్‌లైన్ చేసుకోవడంలో జాప్యం అవుతుందని ఆవేధన వ్యక్తం చేస్తున్నారు.

కేసముద్రంలో గిరిజన దినోత్సవం



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గిరిజన దినోత్సవం సందర్భంగా కేసముద్రం మండలంలోని భవాని గడ్డ తండా, బోడమంచ్య తండా, గ్రామాలలో నిర్వహించిన భోగ్ బండారో కార్యక్రమంలో ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ సతీమణి డాక్టర్ సీతామహాలక్ష్మీ పాల్గొన్నారు. అనంతరం గ్రామాల్లో ఏర్పాటు చేసిన భోజనాలను ప్రజలకు వడ్డన చేసి వారితో కలిసి భోజనం చేసి, గిరిజన మహిళలతో నత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చంద్రమోహన్, జెడ్పీటీసీ శ్రీనాథ్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ నీలం సుహాసిని దుర్గేష్, మండల అధ్యక్షులు నజీర్ అహ్మద్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, బీఆర్ఎస్ ముఖ్యనాయకులు, గిరిజనలు తదితరులు పాల్గొన్నారు.

మండలంలో ఘనంగా గిరిజనోత్సవం



నవతెలంగాణ-గోవిందరావుపేట

రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శనివారం మండల వ్యాప్తంగా గిరిజన ఉత్సవం కార్యక్రమాన్ని 17 గ్రామ పంచాయతీలలో మచ్చాపూర్ తప్ప అన్ని పంచాయతీలలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అన్ని గ్రామ పంచాయతీలలో ఊరూరా పండుగ వాతావరణంలా ముగ్గురు వేసి మంగళ తోరణాలు కట్టి బాజా భజంత్రీలతో నృత్యాలు కోలాటాలు పాటలు పాడుతూ కార్యక్రమాలు జరుపుకున్నారు. ఈకార్యక్రమాలలో భాగంగా ఎంపిడిఓ జే.ప్రవీణ్‌కుమార్, తహసిల్దార్ అల్లం రాజకుమార్, ఎంపీఓ సాజిదా బేగం, ఎస్సై కరుణాకర్ రావు, పంచాయతీ కార్యదర్శులు, వార్డ్ మెంబర్లు, పుర ప్రముఖులతో ముట్లగూడెం, సోమలగడ్డ, గోవిందరావుపేట గ్రామపంచాయతీలు సందర్శించి ఆయా గ్రామ పంచాయతీల సర్పంచులు, ఇతర గిరిజన ప్రముఖులను శాలువాలతో మెమొంటో అందించి సన్మానం చేశారు.



పుస్తక ప్రదర్శనను సద్వినియోగం చేసుకోవాలి

సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు జీ.నాగయ్య

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నవతెలంగాణ పబ్లిషర్ ఆధ్వర్యంలో ప్రారంభించిన పుస్తక ప్రదర్శనను విద్యార్థులు, నిరుద్యోగులు విద్యా విజ్ఞాన మేధావులు సాహితీ వేత్తలు సద్వినియోగం చేసుకోవాలని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు జీ.నాగయ్య కోరారు. ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వెనక గేటు ఎదురుగా ప్రెస్ క్లబ్ పక్కన ఏర్పాటు చేసిన నవతెలంగాణ పుస్తక ప్రదర్శన కేంద్రాన్ని జీ.నాగయ్య ప్రారంభించి మాట్లాడారు. నూతన రాజకీయ విశ్లేషణలు రాజకీయ చర్చలు, పాలకవర్గ విధానాలు, మేధావుల చర్చలతో పాటు విద్యార్థులకు నిరుద్యోగులకు, కవులు, రచయితలు, సాహితీవేత్తలు అవసరమైన సాహిత్యం సమరయోధులు రచనలు మహనీయుల జీవిత చరిత్రలు ప్రజల జీవన విధానం నాడు నేడు సమాజ స్థితిగతులు తెలుసుకోవడానికి ప్రతి ఒక్కరూ ప్రతినిత్యం అధ్యయనం చేయాలని అన్నారు. నవతెలంగాణ బుక్ హౌస్ మేనేజర్ బండారి బాబు మాట్లాడుతూ ఈ పుస్తక ప్రదర్శన ఈనెల 17వ తేదీ నుంచి 25వ తేదీ వరకు మానుకోటలో కొనసాగించనున్నట్టు తెలిపారు. ప్రదర్శనలో వివిధ పబ్లికేషన్స్ ముద్రించిన రచనలు వివిధ రచయితల నవలలు పోటీ పరీక్షలు సన్నద్ధమయ్యే నిరుద్యోగులకు అవసరమయ్యే ప్రత్యేక సమీక్ష గ్రంథాలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. పుస్తకాలపై పది శాతం రాయితీ ఇస్తున్నట్లు తెలిపారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజలకు అవసరమయ్యే పుస్తకాలు తమ వద్ద లభిస్తాయి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సుర్ణపు సోమయ్య, గునిగంటి రాజన్న, ఆకుల రాజు, నవ తెలంగాణ ఉద్యోగులు పాల్గొన్నారు.

సేవాలాల్ జయంతి సెలవు దినంగా ప్రకటించాలి

జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రవి నాయక్



నవతెలంగాణ-బయ్యారం

సేవాలాల్ మహారాజ్ జయంతి ఫిబ్రవరి 15 వ తేదీన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని సేవాలాల్ సేన జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య రవి నాయక్ అన్నారు. శనివారం మండలంలోని బాల్యతండ గ్రామంలో సేవాలాల్ సేన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవాల్లో సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన దినోత్సవం జరుపుకోవడం శుభ పరిణామమేనని, అన్ని గ్రామ పంచాయతీల్లో సేవాలాల్ మహారాజ్ భోగ్ బండారో కార్యక్రమం నిర్వహిస్తున్నారు సంతోషమే కానీ సేవాలాల్ మహారాజ్ జయంతి ఫిబ్రవరి 15వతేదీన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 60 లక్షలకు పై చిలుకు ఉన్న గిరిజనులు గిరిజన ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ జయంతి రోజున ప్రభుత్వం లంబాడిల ఆత్మ గౌరవాన్ని గుర్తించి సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి పవిత్ర దినాన్ని సెలవు దినంగా ప్రకటించాలని ప్రభుత్వానికి కోరారు. గిరిజనులకు గిరిజన బంధు ఇవ్వాలని, సేవాలాల్ మహారాజ్ జయంతికి 25 కోట్ల రూపాయలు కేటాయించాలని డిమాండ్ చేశారు. లంబాడీ, బంజార బావోజీలు, సాదుసంత్ లకు (పూజారులకు) ధూప దీప నైవేద్యం, జీతభత్యాలుగా 15,000/- కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రతి ఒక్కరూ దేశ ప్రగతికి పాటుపడుతూ పుట్టిన తల్లి లాంటి జాతినీ ఎప్పటికీ మర్చిపోకూడదనీ, జాతి అభివద్ధి కోసం ప్రతీ ఒక్కరు నడుం బిగించాలన్నారు. రాష్ట్రంలో జాతి పై జరుగుతున్నా కుట్రలను ఐక్యంగా ఉండి తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. రాజకీయ కుట్రలు జాతి హక్కుల సాధన కై ప్రతి ఒక్కరు బాధ్యతగా ముందుకు వచ్చి తమ వంతు బరోసాగా నిలవాలన్నారు. జాతి భవిష్యత్‌కై నిస్వార్థంగా ముందుకు వచ్చి పని చేయాలని జాతీ ఎదుర్కొంటున్న అనేక సమస్యల పై పోరాటం చేసి భవిష్యత్ తరాలకు భరోసగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ రైతు సేన మండల అధ్యక్షులు గుగులోత్ నరేష్ నాయక్, సేవాలాల్ రైతు సేన జిల్లా నాయకులు భూక్య లక్ష్మ నాయక్, నాగ, అజ్మీర వీరన్న, చిరంజీవి, కిమ్యా, చిలకమ్మా కవిత, కాంతి, దుగ్గి తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో గొర్రెల పెంపకం దారు మృతి

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని పసర గ్రామానికి చెందిన కుంట సాంబయ్య గొర్రెల పెంపకందారు శనివారం గుండెపోటుతో మృతి చెందారు. మృతిని భార్య యాకలక్ష్మి కథనం ప్రకారం ఉదయం ఛాతిలో నొప్పి అంటూ కుప్పకూలి పోయాడని వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తీసుకెళ్లగా పల్స్ పూర్తిగాడౌన్ అయినట్లు తెలిపారు. కృత్రిమ శ్వాస కోసం ఎంతో ప్రయత్నించిన ఫలితం లేకపోయిందని అన్నారు. మతునికి భార్యతో పాటు కుమారులు రవి, సంతోష్‌లు వృద్ధుడైన తండ్రి గట్టయ్య ఉన్నారు. మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు రైతు సంఘాల నాయకులు, గొర్రెల పెంపకం దారుల సంఘం నాయకులు పలు రాజకీయ పార్టీల నాయకులు ప్రభుత్వాన్ని కోరారు.

పసర పోలీస్ ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్


నవతెలంగాణ-గోవిందరావుపేట

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పసర పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంటును నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ సిహెచ్ కరుణాకర్ రావు తెలిపారు. శనివారం పసర పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ సిహెచ్ కరుణాకర్ రావు మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామపంచాయతీ నుండి ఒక టీం పోలీస్ స్టేషన్లో పేర్లతో సహా నమోదు చేయించుకోవాలి. క్రీడాకారులందరూ గోవిందరావుపేట మండలానికి చెందిన వారై ఉండాలి. ఆధార్ కార్డు చూపించాలి. 18, 19 తేదీలలో ఈ టోర్నమెంట్ నిర్వహిస్తామని అన్నారు. ప్రథమ బహుమతి 5016/- రూపాయలు ద్వితీయ బహుమతి 3016/- రూపాయలు ప్రకటించడం జరిగింది. మరిన్ని వివరాల కొరకు డిఎస్పీ ములుగు 8712670103, సీఐ పసర 8712670112, ఎస్ఐ పసర 8712670085 నంబర్లకు ఫోన్ ద్వారా సంప్రదించవచ్చని అన్నారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ-ములుగు

మండలంలోని అబ్బాపూర్ గ్రామానికి చెందిన కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్ల పెల్లి రాజేందర్ గౌడ్ సోదరుడు గొల్ల పెల్లి లక్ష్మయ్య ఇటీవలే మరణించగా వారి దశ దిన కర్మకు కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్యే సీతక్క శనివారం హాజరై ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. అదే విధంగా ములుగు కేంద్రానికి చెందిన రఫతుల్ల తల్లి మృతి చెందగా వారి కుటుంబాన్ని ఎమ్మెల్యే సీతక్క పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి బాగ్‌వాన్ రెడ్డి, మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఆకుతోట చంద్రమౌళి, నల్లెల భరత్ కుమార్, బండి శ్రీనివాస్‌సహకార సంఘం చైర్మన్ బొక్క సత్తి రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దొంతర వేణి కుమార్, పల్లె జయ పాల్ రెడ్డికొండం రవీందర్ రెడ్డి, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు షకీల్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిద్దం రాఘవేందర్, మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి ఎండీ అజ్జు, జాఫర్ తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణలోనే తండాల అభివృద్ధి

గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలు గొప్పవి - జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య



నవతెలంగాణ-పాలకుర్తి

తెలంగాణ రాష్ట్రంలోనే గిరిజన తండాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాయని జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య అన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం మండలంలోని పెద్దతండా (బి) పంచాయతీలో నిర్వహించిన గిరిజన ఉత్సవ కార్యక్రమంలో గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అంతరం భోగ్ బండారో కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆ గ్రామ సర్పంచ్ జరుపుల మోజీబాలు నాయక్ అధ్యక్షతన జరిగిన గిరిజన ఉత్సవ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయి, ఎంపీపీ నల్లగిరెడ్డి, డిఆర్‌డిఓ గూడూరు రామ్ రెడ్డిలతో కలిసి కలెక్టర్ శివలింగయ్య మాట్లాడుతూ గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు, ఆచారాలు చాలా గొప్పవని వాటిని కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గ్రామాల అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణ ఏర్పాటు చేసి 500 జనాభా పైబడిన గిరిజన తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయడం, తండాలు అభివృద్ధి మరింత వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. గిరిజన ప్రతినిధులు పారదర్శకంగా గ్రామాల అభివృద్ధికి స్వయంగా ప్రతిపాదనలు సమర్పించి పనులు నిర్వహించుకోవడం శుభపరిణామం అని కొనియాడారు. గిరిజనులు సంస్కృతి సాంప్రదాయాలను ఆచారాలు సంత్ సేవాలాల్ ప్రబోధనల ద్వారా సమాజానికి మంచి చేయాలనే సంకల్పంతో గిరిజనులు ఉంటారని తెలిపారు. గిరిజన దినోత్సవం రోజు వారితో కలిసి ఈకార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని తెలిపారు. అంతకు ముందు గిరిజన సాంప్రదాయ నత్యాలు కోలాటాలతో కలెక్టర్, అదనపు కలెక్టర్లకు ఘనంగా స్వాగతం పలికారు. తండాలను ప్రత్యేక గ్రామపంచాయతీలుగా చేయడంతో సీఎం కేసీఆర్ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో డిడిపిఓ రంగాచారి, పాలకుర్తి సర్పంచ్ వీరమనేని యాకంతారావు, ఎంపీడీవో వనపర్తి అశోక్ కుమార్, తహసిల్దార్ భూక్య పాల్‌సింగ్ నాయక్, ఎంపిటిసి బానోతు చత్రునాయక్ తదితరులు పాల్గొన్నారు. గిరిజన దినోత్సవం సందర్భంగా మండలంలోని పెద్దతండ (కె), దుబ్బ తండా ఎస్పీ, టీఎస్‌కే తండా, గుడికుంట తండా, కిష్టాపురం తండా, నర్సింగాపురం తండా, విద్య నాయక్ పెద్ద తండా, హటియ తండా, మైలారం గ్రామపంచాయతీలలో ఆయా గ్రామాల సర్పంచుల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గిరిజన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గిరిజన దినోత్సవ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, ఎంపీటీసీ లలితా దేవేందర్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ లావుడియా దేవానాయక్, బిఆర్‌ఎస్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు ధరావత్ యాకూబ్ నాయక్, ఉపసర్పంచ్ లావుడియా రవి, బిఆర్‌ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు లావుడియా రమేష్ నాయక్, వార్డు మెంబర్లు, పంచాయతీ సెక్రటరీ, స్పెషల్ ఆఫీసర్, ఆశా వర్కర్లు అంగన్వాడీ, తండా పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

స్వరాష్ట్రంలో గిరిజనులకు ప్రత్యేక గుర్తింపు

ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్



నవతెలంగాణ-బయ్యారం

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గిరిజన దినోత్సవాన్ని పురస్కరించుకొని బయ్యారం మండలంలో చర్లపల్లి, అల్లిగూడెం గ్రామ పంచాయతీల నూతన గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణ పనులకు శనివారం ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరిప్రియ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గిరిజనోత్సవం శుభాకాంక్షలు అందరికీ తెలిపారు. బయ్యారం మండలంలో 12 గ్రామ పంచాయతీలలో నూతన గ్రామ పంచాయతీ భవనాలు 2కోట్ల 40 లక్షల అంచనా వ్యయంతో శంకుస్థాపన చేసుకోవడం జరిగిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో పాలకులు గిరిజనులను ఓటు బ్యాంకుగా మాత్రమే చూడగా, బీఆర్ఎస్ ప్రభుత్వం వారికి అన్ని విధాలా బాధ్యతగా భరోసా కల్పిసస్తూ అభివృద్ధి, సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. గిరిజనుల అభ్యున్నతికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని తెలిపారు. స్వయం పాలనే ధ్యేయంగా తండాలను గ్రామ పంచాయతీలుగా చేసి ప్రత్యేక నిధులతో అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం గిరిజనుల సమగ్ర వికాసానికి పాటు పడుతున్నదని పేర్కొన్నారు. పాత గ్రామ పంచాయతీలకు దీటుగా మౌలిక వసతులు కల్పించడంతో పాటు గిరిజనుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చేపూరి మౌనిక, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, వైస్ ఎంపీపీ తాత గణేష్, సొసైటీ వైస్ చైర్మన్ గంగుల సత్యనారాయణ, పార్టీ మండల ఉపాధ్యక్షులు తిరుమల ప్రభాకర్ రెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షులు రేఖ ఉప్పలయ్య, జిల్లా రైతు బంధు కమిటీ సభ్యులు సోమిరెడ్డి, ఆత్మ కమిటీ జిల్లా సభ్యులు ఏనుగుల ఐలయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మోకాళ్ళ రవి, సర్పంచులు వజ్జ సరూప, చింత సుభద్ర, ఎంపీటీసీ జర్పుల కవిత శ్రీనివాస్, యూత్ మండల అధ్యక్షులు బానోత్ లక్ష్మణ్ నాయక్, జిల్లా నాయకులు రాజేష్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు ఇస్లావత్ వీరన్న, మండల సోషల్ మీడియా రేపాకుల వెంకన్న, తేజావత్ ధర్మరాజు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పై పోరాటాలు

సీపీఐ(ఎం) భద్రాచలం నియోజకవర్గ కన్వీనర్ మచ్చ వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-వెంకటాపురం

ప్రభుత్వ భూముల్లో ఇల్లు నిర్మించుకున్న పేదలందరికి 3 సెంట్లకు పట్టాలు ఇవ్వాలని సీపీఐ(ఎం) పార్టీ భద్రాచలం నియోజకవర్గ ఇంచార్జ్ మచ్చ వేంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సీపీఐ(ఎం) పార్టీ కార్యాలయంలో గ్యానం వాసు అధ్యక్షతన ముఖ్యకార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన మచ్చ మాట్లాడుతూ ఈ నెల 18 నుంచి 27 వరకు వరకు రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక ద్వారా ఈ రాష్ట్రంలో ఉన్న పేదలకు గిరిజనులకు సౌకర్యాలు కల్పించాలని బస్సుజాత జరుగుతుందన్నారు. అందులో భాగంగా ఈ మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సర్వేల ద్వారా గుర్తించి ఈ యొక్క సమస్యలపై స్థానిక తహసిల్దార్ కార్యాలయం నందు, జిల్లా కలెక్టర్ కార్యాలయాల నందు రాష్ట్రవ్యాప్తంగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఇండ్లు నిర్మించుకున్న పేదలపై ప్రభుత్వం నిర్బంధం వెంటనే ఆపాలి, అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఇండ్ల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం 10 లక్షలు రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షల ఆర్థిక సాయం చేయాలని డిమాండ్ చేశారు. కట్టిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే పేదలకు ఇవ్వాలన్నారు. గతంలో పట్టా పొందిన పేద వాళ్లకు ఇండ్ల జాగా సరిహద్దులను నిర్ణయించి భూమిని అప్పగించాలని డిమాండ్ చేశారు. ఇంటి స్థలం లేని పేదలకు స్థలం కేటాయించి, కనీసం ఐదు లక్షల నిర్మాణవ్యయం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా తునికాకు కోసిన ప్రజలందరికీ బోనస్ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ వెంకటాపురం మండల ఇన్చార్జి బీరెడ్డి సాంబశివ, మండల కార్యదర్శి కుమ్మరి శ్రీను, పార్టీ సీనియర్ నాయకులు వంకా రాములు, గ్యానం వాసు, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దావూద్, పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రత్నం రాజేందర్, మండల నాయకులు కట్ల నరసింహచారి, రాంబాబు, కంటెం సత్యం తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో గిరిజనులకు ప్రాధాన్యత

జిల్లా జెడ్పీ చైర్మన్ బిందు నాయక్



నవతెలంగాణ-బయ్యారం

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శనివారం మండలంలోని మొట్ల తిమ్మాపురం గ్రామం, గురిమేళ్ళ గ్రామాలలో జరిగిన తెలంగాణ గిరిజనోత్సవం కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా జడ్పీ చైర్మన్ బిందు నాయక్ పాల్గొని గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా బిందు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల శుభాకాంక్షలు తెలుపుతూ తెలంగాణ రాష్ట్రంలో గిరిజనులకు సీఎం కేసిఆర్ ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని గిరిజన తండాలను, ఆదివాసీ గూడెంలను గ్రామ పంచాయతీలు చేసి పంచాయితీల పరిపాలన గిరిజనులకు ఇచ్చారన్నారు. గిరిజన జనాభా ప్రాతిపదికన విద్యా ఉద్యోగ అవకాశాల్లో గిరిజన రిజర్వేషన్లు 6నుండి 10 శాతానికి పెంచారని, గిరిజన విద్యార్థులకు గిరిజన గురుకులాలు ఏర్పాటు చేసి ఉన్నత విద్యను అందిస్తున్నారని, గిరిజనులకు విదేశీ విద్య అవకాశాలను కల్పిస్తున్నారని, గిరిజన ప్రాంతాల్లో పోషక ఆహారం కొరకు న్యూట్రిషన్ కిట్‌లను ఇస్తున్నారని, గిరిజన యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి వారిని పారిశ్రామిక వేత్తలు అవడానికి ప్రోత్సాహం ఇస్తున్నారని, పోడు వ్యవసాయం చేస్తున్న గిరిజనులకు పోడు పట్టాలు పంపిణీ 24వ తేదీ నుండి చేసుకోబోతున్నామని, వారందరికీ రైతు బంధు, రైతు భీమా కల్పిస్తారని, గిరిజన ఆవాసాల్లో మౌళిక సదుపాయాలు కల్పించేందుకు వేల కోట్ల రూపాయల నిధులను ఖర్చు చేస్తున్నారని, గిరిజనులకు ఇంత ప్రాధాన్యత ఇస్తూ నిధులను మంజూరు చేసిన ఏకైక రాష్ట్రం మన తెలంగాణ రాష్ట్రమే అని ఆ ఘనత మన సీఎం కేసిఆర్ కే దక్కుతుందిని ఈ సందర్భంగా వారికి తన కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మనం అందరం సీఎం కేసిఆర్‌కు అండదండలు అందజేసి రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ఘన విజయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మొట్ల తిమ్మాపురం సర్పంచ్ బిజ్జా స్వరూప-శ్రీ రాములు, గురిమెళ్ళ సర్పంచ్ వజ్జ అనసూయ-సమ్మయ్య, జెడ్పీ డిప్యూటీ సీఈవో నర్మద, ఎంపిడివో బి.వి చలపతి రావు, ఐటిడిఎ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ రావు, ఎంపిఓ వెంకట రమణ, గ్రామ పెద్దలు, బిఆర్ఎస్ నాయకులు బిజ్జ వెంకటేశ్వర్లు, బిజ్జ విశ్వనాథం, బిజ్జ రామచంద్రయ్య, నిమ్మల రామారావు, బానోత్ మంత్రియ, పంచాయితీ సెక్రటరీలు నరేష్, రవి పాల్గొన్నారు.

నేడు జరిగే బస్సు యాత్ర

ప్రారంభ సభను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-గార్ల

రాష్ట్ర వ్యాప్తంగా ఇళ్ల స్థలాలు లేని నిరుపేదల కు ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వాలని సీపీఎం జిల్లా నాయకురాలు కందునూరి కవితా, మేదరమెట్ల గిరిప్రసాద్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా సీపీఎం ప్రజా సంఘాల ఐక్య వేదిక అధ్వర్యంలో చేపడుతున్న బస్సు యాత్ర ప్రారంభ సభ నేడు మానుకోట పట్టణంలో ఉదయం గంటలకు 10:30 జరగనున్న ప్రారంభ సభను జయప్రదం చేయాలని సీపీఎం అధ్వర్యంలో మండలంలోని బుద్ధారం గ్రామంలో శనివారం కరపత్రాలతో ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా గుడెసెలు వేసుకున్న నిరుపేదలకు ఇండ్ల స్థలాలకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భాగం లోకేశ్వరావు, సిపిఎం నాయకులు గుంటి శ్రీను, సింగంవెంకటేశ్వర్లు, వాణి, నీలమ్మ, మోహన్, తులిస్య, వశ్యా, రాము, బిచ్చి, రామయ్య, కోటమ్మ పాల్గొన్నారు.

డోర్నకల్ పట్టణంలో కరపత్రాలతో ప్రచారం...

నేడు మానుకోట జిల్లా కేంద్రంలో ప్రజా సంఘాల ఐక్య వేదిక అధ్వర్యంలో జరగనున్న బస్సు యాత్ర ప్రారంభ సభను జయప్రదం చేయాలని సీఐటీయూ డోర్నకల్ మండల కార్యదర్శి దాసరి మల్లేశం కోరారు. నేడు మానుకోట జిల్లా కేంద్రంలో జరిగే ప్రజా సంఘాల బస్సు యాత్ర బహిరంగ సభను జయప్రదం చేయాలని శనివారం డోర్నకల్ పట్టణంలో కరపత్రాలతో ప్రచారం నిర్వహించారు. ఈ సభకు కార్మికులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు సైదులు, రాము, నాగరాజు, పున్నయ్య, మల్లేశ్ తదితరులు ఉన్నారు.



విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టిఎల్ రవి



నవతెలంగాణ-ములుగు

విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టిఎల్ రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా కార్యాలయంలో జిల్లా ఉపాధ్యక్షులు గుగులోతు రమేష్ అధ్యకత్షన శనివారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టిఎల్ రవి హాజరై మాట్లాడుతూ ములుగు జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో కనీసం మౌలిక వసతులు లేకపోవడం, అనేక సమస్యలతోనే విద్యారంగం ప్రారంభం అయిన పరిస్థితి నెలకొంది అని అన్నారు. ప్రభుత్వ అధికారులు పాఠశాలలో సందర్శించకపోవడంతో సమస్యలు ఎక్కడికక్కడే కనపడుతున్న పరిస్థితి నెలకొందన్నారు. అనేక పాఠశాలలు శిథిలావస్థలలో ఉండడం ఎప్పుడు కూలిపోతుందో తెలియని పరిస్థితిలో విద్యార్థులు అయోమయంలో ఉండడం చాలా బాధాకరమని వారు అన్నారు. పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు, రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని, మోడల్ స్కూల్ జూనియర్ కళాశాలలో, కేజీబీవీలలో ఖాళీగా ఉన్న లెక్చర్ పోస్టులను భర్తీ చేయాలని, సరిపడా అధ్యాపకులు లేక చదువుకు నోచుకోలేని పరిస్థితిలో విద్యార్థులు ఉన్నారన్నారు. దానితో పాటు ప్రైవేట్ పాఠశాలలో ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయకపోవడం ద్వారా ఇష్టానుసారంగా విద్యార్థుల నుండి దోచుకున్న పరిస్థితి నెలకొందన్నారు. జిల్లా కేంద్రంలో సెంట్ ఆంతోనీస్ పాఠశాలలలో యూనిఫామ్ పుస్తకాల పేరిట అధికంగా వసూలు చేస్తున్నారని, ప్రభుత్వ నిబంధనలను విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని ఆయన మండిపడ్డారు. అధికారుల తక్షణమే పరిష్కరించి విద్యార్థులకు సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. పరిష్కరించని యెడల రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధమవుతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సాదు రాకేష్, సోషల్ మీడియా ఇంచార్జీ సాయి చరణ్, శివ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర పోటీలకు జిల్లా నుంచి రెండు ఆలోచనలు ఎంపిక

జిల్లా విద్యాశాఖ అధికారి జి.పాణిని



నవతెలంగాణ-ములుగు

స్కూల్ ఇన్నోవేషన్ ఛాలెంజ్ (2022-23) రాష్ట్ర స్థాయి పోటీలకు జిల్లా నుంచి రెండు ఆలోచనలు ఎంపికైనట్లు డీఈవో జి పాణిని, జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్లూరు జడ్పీ ఉన్నత పాఠశాల నుంచి ఈసం కృష్ణవేణి ఆధ్వర్యంలో సెన్సార్ పెన్ విత్ రెడ్ లైట్, రోజా మిస్టికా కాన్వెంట్నుంచి జగ్గాని దామోదర్ ఆధ్వర్యంలోస్మార్ట్ డిస్క్ ఫర్ ప్రీ ప్రైమరీ స్టూడెంట్స్ ఆలోచనలు ఎంపికైనట్లు చెప్పారు. రాష్ట్రస్థాయిలో మొత్తం 70ఎంపిక కాగా అందులో జిల్లా నుంచి రెండు స్థానం దక్కించుకున్నాయన్నారు. ఈ నెల 19 నుండి 21 తేదీ వరకు రాష్ట్రస్థాయిలో హైదరాబాద్‌లో బూట్ క్యాంపు జరగనుందని, ప్రాజెక్టుల రూపకల్పన చేస్తారన్నారు. అక్కడే తుది పోటీలు నిర్వహిస్తారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు సహా మార్గదర్శకులుగా నిలిచిన ఉపాధ్యాయులను అభినందించారు.

ఈనెల 20 నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో రాగిజావ పంపిణీ



ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల ఆరోగ్యమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖ మధ్యాహ్న భోజనంలో వారానికి మూడు రోజులు రాగిజావ పంపిణీ ప్రవేశపెట్టడం జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని తెలిపారు. ఈనెల 20 నుండి ములుగు జిల్లాలో ఎంపిక చేయబడినటువంటి 93 పాఠశాలల్లో రాగిజావ పంపిణీ చేయబడుతుందని, జూలై 1 నుండి జిల్లాలోని అన్ని ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లో ఉచిత రాగిజావ పంపిణీ కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు. విద్యారంగంలో మన ఊరు మనబడి పథకం ద్వారా ఎంపిక చేయబడినటువంటి పాఠశాలల్లో మొదటి విడతలో అవసరమైనటువంటి 12 రకాల మౌలిక సదుపాయాలను కల్పించడం జరిగిందని, ఉన్నత పాఠశాలల్లో డిజిటల్ విద్య అందుబాటులోకి తేవడం జరిగిందన్నారు. అదేవిధంగా విద్యార్థులఆరోగ్యం దృష్ట్యా పోషకాలతో కూడినటువంటి మధ్యాహ్న భోజనంతో పాటు వారానికి మూడు రోజులు రాగిజావను ఈనెల 20 నుంచి ప్రారంభించడం జరుగుతుందని వారు తెలిపారు. కావున జిల్లాలోని తల్లిదండ్రులు ప్రజలు ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించి వారి సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడాలని కోరారు. అనంతరం జిల్లాలోని పలు పాఠశాలల ఉపాధ్యాయులకు రాగిజావ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు బద్దం సుదర్శన్ రెడ్డి, అర్షం రాజు, సాంబయ్య, జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్ వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ సాధన కోసం

ములుగు నియోజకవర్గంలో మహాసభ



నవతెలంగాణ-ములుగు

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ జూన్ 24న ఏటూరునాగారం కేంద్రంలో మహాసభ నిర్వహిస్తున్నామని, ఈ సభల్లో మాదిగ, ఉప కులాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్రి సతీష్ మాదిగ శనివారం పిలుపు నిచ్చారు. ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి మడిపల్లి శ్యాంబాబు మాదిగ అధ్యక్షతన నియోజకవర్గం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బుర్రి సతీష్ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం సుదీర్ఘ కాలంగా నడుస్తున్న ఉద్యమం కీలక దశకు చేరుకుందన్నారు. బీజేపీ పెద్దలు చొరవ తీసుకుని పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెడితే సమస్య పరిష్కారం అవుతుందన్నారు. కానీ గత తొమ్మిది ఏండ్లుగా అధికారంలో ఉన్న బీజేపీ మాటలతో కాలం గడుపుతున్నారే తప్ప ఆచరణలో చిత్తశుద్ధి చూపడం లేదన్నారు. పార్లమెంట్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న రాజకీయ పార్టీలన్నీ ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలిపాయి కనుక కేంద్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత రోడ్ మ్యాప్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ కీలక దశకు చేరుకున్న ఈ సమయంలో మాదిగలు రాజకీయాలకతతంగా ఐక్యమత్యంతో ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. జూన్ 24 వ తేదీన ములుగు నియోజకవర్గ బహిరగసభను ఏటూరునాగారం పట్టణ కేంద్రంలో బిఆర్ ఫంక్షన్ హాల్‌లో ఆవరణలో నిర్వహిస్తున్నామని, ఈ సభలో ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా పాల్గొంటారు. కనుక ములుగు జిల్లా నియోజకవర్గ వ్యాప్తంగా మాదిగ ఉప కులాల ప్రజలు పెద్ద ఎత్తున కదలి రావాలని పిలుపు నిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎంఎస్పి మహాజన సోషలిస్టు పార్టీ ములుగు జిల్లా ఇన్చార్జి ఇరుగుపైడి మాదిగ, జన్ను రవి మాదిగ, ఏంఎస్పి పార్టీ జిల్లా నాయకులు కనకం దాసు మాదిగ, ఏంఎస్పి మండలపార్టీ కన్వీనర్ కడారి సాంబయ్య, విహెచ్పీఎస్ జిల్లా నాయకులు సిలివేరి మొగిలి మాదిగ, సింగరేణి కార్మిక సమాఖ్య నాయకుడు శంకరన్న మాదిగ, తిక్క దుర్గారావు మాదిగ, మస్కా ప్రభాకర్ మాదిగ, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

నవతెలంగాణ-నర్సింహులపేట

నరసింహుల పేట మండలంలోని ఆకేరు వాగు మండలంలోని రామన్నగూడెం నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న నాలుగు ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నారు. స్థానిక ఎస్సై మంగీలాల్ వివరణ కోరగా అక్రమ ఇసుక రవాణా చేసే వారిపై చట్టరీత్యా చర్యలు తప్పవు అని తెలిపారు.

సవరణ

ది.17-06-2023న నవతెలంగాణ మహబూబాబాద్ జిల్లా ఎడిషన్‌లో ప్రచురితమైన బహిరంగ ప్రకటనలో జాటోత్ సురేష్, తండ్రి : వెంకన్న, నివాసం : దుబ్బతండా, హరిపిరాల గ్రామం, తొర్రూరు మండలం, మహబూబాబాద్ జిల్లా డాక్యుమెంట్ నెం. 541/2023కి బదులుగా 531/2023గా చదువు కోగలరు. మరియు షెడ్యూల్ స్థిరాస్తిలో సర్వే నెం. 224/ఎ3గా చదువుకోగలరు.

పాడకంటి యాకాంబ్రం
న్యాయవాది & నోటరీ
బీరప్పనగర్, తొర్రూరు మం॥,
మహబూబాబాద్ జిల్లా.
సెల్ : 9440663236

నవతెలంగాణ
వరంగల్, హనుమకొండ
ఆదివారం 18 జూన్ 2023

19న ఉపాధిహామీ సామాజిక తనిఖీ ప్రజావేదిక

ఎంపీడీవో ఆమంచ కృష్ణమూర్తి

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఈనెల 19న ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీపై ఓపెన్ ఫోరం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఆమంచ కృష్ణమూర్తి శనివారం తెలిపారు. మండల పరిధిలోని 24 గ్రామ పంచాయతీలలో ఫిబ్రవరి 1, 2021 నుండి మార్చి 31, 2023 వరకు నిర్వహించిన ఉపాధి పనులపై 14వ విడత సామాజిక తనిఖీ బృందాలు ఈ నెల 9 నుండి 18 వరకు తనిఖీలు నిర్వహించి గ్రామాల్లో గ్రామసభలు పూర్తిచేసి, తుది నివేదికను సమర్పించుటకు ఈనెల 19న ఉదయం 10:30 గంటలకు మండల స్థాయి ప్రజావేదిక ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ ఈ ప్రజా వేదికకు అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొనాలని ఎంపీడీవో కష్ణమూర్తి కోరారు.

అంగన్వాడీల సమస్యలపై కేటీఆర్‌కు వినతి



నవతెలంగాణ-మట్టెవాడ

ఐటి పురపాలక శాఖమాత్యులు కల్వకుంట్ల తారక రామారావు గారు వరంగల్ వచ్చిన సందర్భంగా తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్ప ర్స్ యూనియన్ (బీఆర్‌టీయూ) వరంగల్ జిల్లా నాయకత్వంలో వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 48 ఏళ్ళు గా కేం ద్ర ప్రభుత్వ స్కీమ్ వర్కర్ల పేరుతో పని చేస్తూ రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్స్ సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్న అంగన్వాడీ టీచర్లు,ఆయాలకు టీచర్ కు రూ.5 లక్షలు, ఆయాకు రూ.3లక్షల రిటైర్మెంట్ బెని ఫిట్స్ కల్పించాలని వినతిపత్రం అందించగా మంత్రి కేటీఆర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు ఉమాదేవి, ప్రాజెక్ట్ అధ్యక్షురాలు సునీత, ఉపాధ్యక్షురాలు సత్యవేద, ఇందిర ఉన్నారు.

స్వరాష్ట్రంలో గిరిజనులకు ప్రత్యేక గుర్తింపు : ఆరూరి











నవతెలంగాణ-పర్వతగిరి

స్వరాష్ట్రం లో గిరిజనులకు ప్రత్యేక గుర్తింపు కోసం బీ ఆర్ ఎస్ ప్రభుత్వం నిరంతరం కషి చేస్తోందని,వారికి అన్ని విధాలుగా బాధ్యతగా భరోసా కల్పిస్తూ అభివద్ధి, సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యమిస్తున్నదని బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గిరిజన దినోత్సవాన్ని పురస్కరించుకొని పర్వతగిరి మండలం లోని మాల్యా తండాలో శనివారం గిరిజన సంక్షేమ శాఖ ద్వారా 25లక్షల నిధులతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తో కలిసి ఎమ్మెల్యే అరూరి రమేష్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రమేష్ మాట్లాడుతూ గిరిజనుల అభ్యున్నతికి ముఖ్యమంత్రి కేసీఆర్ కషి చేస్తున్నారని తెలిపారు. స్వయం పాలనే ధ్యేయంగా తండాలను గ్రామ పంచాయతీలుగా చేసి ప్రత్యేక నిధులతో అభివద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం గిరిజనుల సమగ్ర వికాసానికి పాటు పడుతున్నదని పేర్కొన్నారు.

విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ అవకాశాల్లో రిజర్వేషన్లను పెంచిన ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం మాత్రమే నని అన్నారు. గురుకులాలు, గహవినియోగానికి ఉచిత కరెంట్‌తో గిరిజనుల కుటుంబాల్లో సీఎం కేసీఆర్ గారు వెలుగులు నింపుతున్నారని వివరించారు.పాత గ్రామ పంచాయతీలకు దీటుగా మౌలిక వసతులు కల్పించడంతో పాటు గిరిజనుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చేస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బోడ సుజాత,జడ్పీటిసి బానోతు సింగులాల్, పర్వత గిరి సొసైటీ చైర్మన్ మనోజ్ కుమార్, ఏనుగల్ సర్పంచ్ సంధ్యారాణినరసింగం, ఎంపిడిఓ చక్రాల సంతోష్ కుమార్,నాయకులు, కార్యకర్తలు, గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల అభివద్ధి కోసం ప్రభుత్వం నిరంతర కృషి

గిరిజనుల అభివద్ధి కోసం బీ ఆర్ ఎస్ ప్రభుత్వం నిరంతరం కషి చేస్తోందని మండలం లోని ఇస్లావత్ తండా సర్పంచ్ రమేష్ అన్నారు. శనివారం దశాబ్ది ఉత్సవాలలో బాగంగా గిరిజనోత్సవం - గిరిజన గ్రామాల్లో కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంత్ సేవాలాల్ మహారాజ్ చిత్ర పటానికి పూలమాల వేసి నైవేద్యం బోగ్ బండరో కార్యక్రమాలు నిర్వహించి పండ్లు,స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పీర్య నాయక్,పంచాయతీ కార్యదర్శి డి.కష్ణం రాజు,వార్డు సభ్యులు,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ హయాంలోనే గిరిజన తండాలను జీపిలుగా ఏర్పాటు

10 శాతం రిజర్వేషన్‌ల పెంపు : జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి

శాయంపేట : ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక సీఎం కేసీఆర్ గిరిజన తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసి గిరిజనులకు పంచాయతీ హెూదా కల్పించారని వరంగల్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి అన్నారు. మండలంలోని సూర్యానాయక్ తండ, నూర్జహాన్ పల్లె గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని శనివారం గిరిజన దినోత్సవ కార్యక్రమం నిర్వహించగా, ముఖ్యఅతిథిగా జెడ్పి చైర్ పర్సన్ జ్యోతి పాల్గొన్నారు. ముందుగా సంత్ సేవాలాల్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్య ఉద్యోగాలలో గిరిజనులు ముందంజలో ఉండాలని ఎస్టీ రిజర్వేషన్ 6నుండి10 శాతం పెంచి, గిరిజన జీవితాల్లో వెలుగులో నింపుతున్నారని అన్నారు. గిరిజనుల ఆత్మగౌరవానికి ప్రతీకగా హైదరాబాద్ నడిబొడ్డున 45 కోట్లతో సంత్ సేవాలాల్, కొమరంభీం భవనాలను గిరిజనుల కోసం నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. గిరిజనులు, ఆదివాసులు ఆరాధ్యంగా భావించే సంతు సేవాలాల్, నాగోబా, మేడారం జాతరను తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు సీఎం కేసీఆర్ పట్టాలు ఇవ్వడమే కాక, అతి త్వరలో రైతుబంధు కూడా అందిస్తామని ప్రకటించారని గుర్తు చేశారు. గిరిజనులకు గిరిజన బందు కూడా అతి త్వరలో ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. అభివద్ధికి ఆమడ దూరంలో ఉన్న తండాలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారని అన్నారు.

న్యూట్రిషన్ కిట్ల పంపిణీ

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న న్యూట్రిషన్ కిట్లను వరంగల్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి 29 మంది గర్భిణీ స్త్రీలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం కేసీఆర్ గర్భిణీలకు పౌష్టికాహారం అందజేయడానికి న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. సుఖప్రసవాలు జరగడానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అన్ని వసతులు సమకూర్చినట్లు తెలిపారు. డెలివరీ అయ్యాక కేసీఆర్ కిట్లు కూడా పంపిణీ చేస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ రామ్ శెట్టి లతా లక్ష్మారెడ్డి, సర్పంచ్ భూక్య రమేష్, పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, ఎంపీడీవో ఆమంచ కష్ణమూర్తి, పి హెచ్ సి వైద్యాధికారి డాక్టర్ సాయి కష్ణ, నాయకులు పాల్గొన్నారు.

సేవాలాల్ బోగ్ బండార కార్యక్రమం

చెన్నారావుపేట : మండల పరిధిలోని పుల్లయ్యబోడు తండలో బంజారా బోగ్ బండార కార్యక్రమాన్ని శనివారం గ్రామస్తులు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, గ్రామ పెద్దలను, వార్డు సభ్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఎంపీటీసీ మౌనిక రాథోడ్, ఉప సర్పంచ్

గులోలోతు హస్లీ, వార్డ్ నెబర్లు ఈర్య గగమ్మ రవి ఉమా కవిత గ్రామ పెద్దలు కార్యదర్శి శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గిరిజన ఉత్సవం

ఖానాపురం : మండలంలోని వేప చెట్టు తండా గ్రామపంచాయతీలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గిరిజన దినోత్సవాన్ని సాంప్రదాయబద్ధంగా పెద్ద ఎత్తున ఘనంగా నిర్వహించారు. స్థానిక సర్పంచ్ పద్మావతి వెంకన్న ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా ఎంపీపీ వేములపెల్లి ప్రకాష్ రావు,జడ్పిటిసి బత్తిని స్వప్న శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకట నరసయ్య విచ్చేసి శ్రీశ్రీ సంత్‌సేవాలాల్ మహారాజ్ బోగ్బండారో కార్యక్రమము పాల్గొన్నారు. ప్రస్తుత కాలంలో అంతరించిపోతున్న బంజారాల వేషధారణలో ఉన్న 18 మంది మహిళలను, మాతమూర్తులను శాలువాలతో సన్మానించారు. అనంతరం తండా పెద్ద మనుషులు శీతల భవాని పూజారులను సత్కరించారు. ఐటీడీఏ నిధుల ద్వారా మంజూరైన గ్రామపంచాయతీ భవనానికి ఎంపీపీ భూమి పూజ నిర్వహించి ప్రారంభించారు. నూతన గ్రామపంచాయతీ భవనాన్ని మంజూరు చేయడానికి కషిచేసిన ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి గ్రామ ప్రజలు తోడుగా నిలుస్తామని కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దేవేందర్, వార్డ్ మెంబర్ సునీత, అనిత, విజయ్, కోఆప్షన్ మెంబర్ రెడ్యానాయక్, రమేష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు బుచ్చా నాయక్, హేమ, లక్ష్మణ్, తండా పెద్దమనుషులు, లుంబా నాయక్, హరి సింగ్, వస్త్రం దేవ్ యూత్ అధ్యక్షుడు సుమన్, బిక్షపతి, పంచాయతీ కార్యదర్శి సుధాకర్, ఆశా వర్కర్ అంగన్వాడీ టీచర్స్, ఐటీడీఏ ప్రత్యేక అధికారి సమ్మయ్య తండా ప్రజలు పాల్గొన్నారు.

తండాలను జీపీలుగా ఏర్పాటుచేసిన ఘనుడు కేసీఆర్

రాయపర్తి : మారుమూల తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి అభివద్ధి చేసిన ఘనుడు కేసీఆర్ అని మండల ఎంపిపి జినుగు అనిమిరెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శనివారం తెలంగాణ గిరిజనోత్సవాన్ని మండలంలోని వెంకటో తండా, తదితర తండాల్లో ఘనంగా నిర్వహించారు. సంత్ సేవాలాల్, ముఖ్యమంత్రి కేసీఆర్, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ.. పరిపాలనా సౌలభ్యం కోసం చిన్న తండాలను పంచాయతీలుగా ఏర్పాటు చేసిన ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ అన్నారు. గతంలో తండాలకు విద్యుత్ సౌకర్యం కూడా ఉండేది కాదని కానీ కెసిఆర్ వచ్చిన తర్వాత పరిస్థితులు పూర్తిగా మారాయని మారుమూల తండాలు సైతం పట్టణాలకు దీటుగా అభివద్ధి చెందుతున్నాయి అన్నారు. మంత్రి ఎర్రబెల్లి ప్రతి ఒక్క తండాను ఒక మోడల్ గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయడానికి అహర్నిశలు కషి చేస్తున్నారని తెలిపారు. తండావాసులు వ్యవసాయ బావుల వద్దకు వెళ్లి నీళ్లు తెచ్చుకునే వారని ఇప్పుడు మిషన్ భగీరథ శుద్ధిత త్రాగునీరును ప్రభుత్వం ఇంటికే సరఫరా చేయడం సంతోషకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, ఎంపీడీఓ కిషన్, గ్రామ సర్పంచ్ సరిత సజ్జన్, పీఏసీఎస్ చైర్మన్ కుందూరు రామచంద్రా రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు నర్సింహా చార్యులు, తదితరులు పాల్గొన్నారు.

పండుగలు భారతీయ సంస్కృతికి దర్పణాలు

హసన్‌పర్తి : పండుగలు భారతీయ సంస్కృతికి దర్పణాలు అని ఎంపీడీఓ రామక్రిష్ణ అన్నారు. మండలంలోని హరిశ్చంద్రనాయక్ తండాలో తీజ్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ నూనావత్ ఐలమ్మమొగిళి ఆధ్వర్యంలో నిర్వహించి ఉత్సవంలో లంబాడీలు నృత్యాలు చేస్తూ అధికారులకు, ప్రజాప్రతినిదులకు స్వాగతం పలికారు. అనంతరం ఎంపీటీసీ జట్టి మంజులను తీజ్ ఉత్సవ వేడుకలలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రవిబాబు, ఏపీఓ విజయలక్ష్మి, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ ఆమ్లా, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బండి రజనీకుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఆ గట్టునుంటావా.. విద్యార్థి ఈ గట్టు కొస్తావా

చర్లపల్లి బడిబాటలో హెచ్‌ఎం వినూత్న ప్రచారం

ప్రభుత్వ పాఠశాల- ప్రైవేట్ పాఠశాల వ్యత్యాసాలపై ఫ్లెక్సీ ఏర్పాటు



నవతెలంగాణ-నడికూడ

ఆ గట్టునుంటావా విద్యార్థి ఈ గట్టుకు వస్తావా అని నడికూడ మండలం చర్లపల్లి గ్రామంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రైవేట్ పాఠశాల దోపిడిని, ప్రభుత్వ పాఠశాలల ఉచిత విద్యాపై, ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. శనివారం చర్లపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ ఆధ్వర్యం లో ఉపాధ్యాయ బందం ఇంటింటికి తిరుగుతూ విద్యార్థులను చేర్పించుకుంటూ, ప్రైవేట్ పాఠశాలల దోపిడిని, ప్రభుత్వ పాఠశాలలో ఉన్న ఉచిత విద్యా సదుపా యాలపై ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. చర్లపల్లి గ్రామంలో ప్రధాన కూడలి వద్ద ఏర్పా టు చేసిన ఫ్లెక్సిని గ్రామంలోని పిల్లలు, తల్లిదండ్రులు విద్యార్థులు, చదవడం జరిగింది. ప్రైవేట్ పాఠశాలల ఫీజుల ఖర్చులు, ప్రభుత్వ పాఠశాల ద్వారా పైస ఖర్చు లేకుండా విద్యను నేర్చుకోవడం పైఫ్లెక్సీ ద్వారా విస్తీకరించడంతో గ్రామం లోని విద్యార్థుల, తల్లిదండ్రులు చర్చించుకుంటున్నారు. ఈ సందర్భంగా పాఠశా ల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ మాట్లాడుతూ ప్రభుత్వ నుండి విద్యార్థు లకు అందే సహాయం తల్లిదండ్రులకు వివరించారు. ఈ సంవత్సరం నుండి పౌష్టికాహారం లోపం లేకుండా విద్యా దినోత్సవం సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు ఉదయం పూట రాగిజావ ఇవ్వడం జరుగు తుందన్నారు. ఇప్పటివరకు బాడి బాట కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో 31 మంది విద్యార్థిని విద్యార్థులు అడ్మిషన్లు పొందారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పొలంపెల్లి విజేందర్, నిగ్గుల శ్రీదేవి, అంగన్వాడి టీ చర్స్ భీముడి లక్ష్మీ, నందిపాటి సంధ్య పాల్గొన్నారు.

బ్యాంకు అధికారిపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల పరిధిలోని ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ , సిబ్బంది, సమాచార హక్కు చట్టాన్ని ఉల్లంఘిస్తు ఖాతాదారులపై దురుసుగా ప్రవర్తిస్తున్న ఎస్బిఐ అధికారులపై చట్టపైనమైన చర్యలు తీసుకోవాలని కాట కుమారస్వామి, జిల్లా పరిరక్షణ కమిటీ చైర్మన్ పూర్ణచందర్, జిల్లా ఇన్చార్జి జాటోత్ యాకుబ్ అన్నారు. 30 రోజుల క్రితం ఎస్‌బీఐలో ఖాతాదారుల పూర్తి వివరాలు కావాలని సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం గడువు ముగిసినప్పటికీ సమాచారం ఇవ్వకుండా నిర్లక్ష్య ధోరణికి పాల్పడుతూ వివరాలు ఎవరికీ ఇవ్వం అంటూ గోప్యంగా ఉంచడం మా బ్యాంకు లక్ష్యం అంటూ పబ్లిక్ చేయడం వీలు కదంటూ సమాచార చట్టాన్ని ఉల్లంఘిస్తున్న తుంగలో తొక్కుతు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న బ్యాక్ మేనేజర్ చర్యలు తీసుకోవాలని తప్పు దోవలో తప్పుడు సమాచారాన్ని అందిస్తున్నారని భావించి కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి సెక్షన్ 19 (1) ప్రకారం వారు ఎందుకు సమాచారం ఇవ్వకపోవడానికి కారణాలు తెలుపగలరు తప్పుడు సమాచారాన్ని వెంటనే ఇవ్వాలని బ్యాంక్ మేనేజర్, సిబ్బందిపై చర్యలు తీసుకోవాల కోరామన్నారు.

జిల్లా అధ్యక్షుడిగా బండి లింగయ్య యాదవ్

నవతెలంగాణ-రాయపర్తి

యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన బండి లింగయ్య యాదవ్ ను నియమిస్తున్నట్లు యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు మేకల రాములు యాదవ్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా బండి లింగయ్య యాదవ్ మాట్లాడుతూ యాదవ సోదరుల సమస్యల పరిష్కారం కోసం కషి చేస్తానన్నారు. యాదవులు రాజకీయ అభివద్ధి సాధించడానికి సాయశక్తుల కష్టపడుత అన్నారు. యాదవుల్లో చైతన్యం నింపడానికి అందరిని సంఘటితం చేస్తామన్నారు. తమ నియామకానికి సహకరించిన జిల్లా, మండల యాదవ సోదరులకు కృతజ్ఞతలు తెలిపారు.

రాయపర్తి జీపీకి అవార్డుల పంట



నవతెలంగాణ-రాయపర్తి

రాయపర్తి గ్రామపంచాయతీకి అవార్డుల పంట పండింది. తెలంగాణ హరితహారం కేటగిరిలో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ గ్రామపంచాయతీగా రాయపర్తి, ఉత్తమ సర్పంచుగా గారె నర్సయ్య, ఉత్తమ గ్రామపంచాయతీ కార్యదర్శిగా గుగులోతు అశోక్‌నాయక్ ఎన్నికయ్యారని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీవాకాడే శనివారం తెలిపారు. వీరు సోమవారం హైదరాబాద్ రవీంద్రభారతిలో సీఎం కేసీఆర్, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, అటవీ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి చేతుల మీదుగా అవార్డులు, ప్రశంస పత్రాలు అందుకొనున్నట్లు తెలిపారు. ఈ విషయం తెలియడంతో సర్పంచ్ గారె నర్సయ్యకు, గ్రామపంచాయతీ కార్యదర్శి అశోక్ నాయక్ కు అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు.

బాధిత కుటుంబానికి అండగా నిలిచిన బాల్యమిత్రులు



నవతెలంగాణ-ఆత్మకూర్

బాల్యంలో కలిసి చదువుకున్న మిత్రుడు అకాల మరణం చెందగా ఆ కుటుంబానికి చేయూతనిచ్చి ఆదుకునేందుకు మిత్రులంతా కలిసి ముందుకు వచ్చారు. శనివారం మండల కేంద్రానికి చెందిన తోట నారాయణస్వామి ఇటీవల అకాల మరణం చెందగా 96-97 ఎస్ఎస్‌సి బ్యాచ్‌కి చెందిన పూర్వవిద్యార్థులు నారాయణస్వామి కుటుంబ సభ్యులను ఓదార్చి మనో ధైర్యంకల్పించి 43 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని నారాయణస్వామి కూతురు శరణ్య పేరు మీద బ్యాంకులో డిపాజిట్ చేశారు భవిష్యత్తులో ఆ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. పూర్వ విద్యార్థులు యూఎస్‌ఏ రాజు, బూర బాలకష్ణ, వంగాల భగవాన్ రెడ్డి, కక్కర్ల రాజు,బలభద్ర జితేందర్,సురేష్, బరుపట్ల కిరీటి, కోడూరి రమేష్, కొంపెల్లి రవి, మొగిలి తదితరులు పాల్గొన్నారు.

గోహత్య నిషేధ చట్టాన్ని అమలు చేయాలి

నవతెలంగాణ-సుబేదారి


గోహత్య నిషేధచట్టాన్ని కఠినంగా అమలు చేయాలని విశ్వహిందూ పరిషత్ వరంగల్ మహా నగర కార్యదర్శి శ్రీరామ్ ఉదయ్ కుమార్ అన్నారు. శనివారం భారతీయ గోవంశ రక్షణ సంవర్ధన పరిషత్- విహెచ్‌పీ-గోరక్ష విభాగం ఆధ్వర్యంలో రాష్ట్ర శాఖ పిలుపుమేరకు హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ కు గోహత్య నిషేధ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని, చట్ట విరుద్ధంగా నడుస్తున్న గోవధశాలలను తక్షణమే మూసివేయాలని వినతి పత్రం అందించారు. ఈ కార్యక్ర మంలో తాడిశెట్టి శ్రీధర్,గూడూరు రాకేష్, ఆదిత్య సాయి, సుతారి సాయిరాం, తిరుపతిరెడ్డి, నాగుల ప్రసాద్, సిరిగిరి సాయినాథ్, హరీష్, అనుమాండ్ల శివకృష్ణ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతులు తొందరపడి విత్తనాలు నాటవద్దు

నవతెలంగాణ-ఎల్కతుర్తి

రైతులు సరైన వర్షం కురిసిన తర్వాతనే విత్తనాలు విత్తుకోవాలని,తొందరపడి పత్తి విత్తనాలు విత్తుకోవడం వల్ల నష్టం వస్తుందని బీసీఐ ప్రాజెక్ట్ మేనేజర్ కే.మహేందర్ అన్నారు. డబ్ల్యుడబ్ల్యుఎఫ్ ఇండియా సహకారం తో కేశవపూర్ రైతు ఉత్పత్తి దారుల సంస్థ ఆధ్వర్యంలో, ఉత్తమ పత్తి యాజమాన్య పథకంలో భాగంగా ఎల్కతుర్తి మండలం పెంచికలపేట గ్రామంలో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్షేత్రసహాయకుడు వంగ రఘు, రాజేష్, స్థానిక రైతులు రమణ రెడ్డి, తిరుపతి రెడ్డి,చీరంజీవి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి శ్రీను, కుమారస్వామి, లింగారెడ్డి,ఎర్రయ్య 30మంది రైతులు పాల్గొన్నారు.

మంత్రి కేటీఆర్‌ను కలిసిన టీఎన్జీవోస్



నవతెలంగాణ-సుబేదారి

టీఎన్జీవోస్ యూనియన్ నాయకులు ప్రభుత్వ ఉద్యోగులకు కడిపికొండ లో కేటాయించిన స్థలానికి సంబంధించి కేటీఆర్ ను కలిసి వినతి పత్రం అందించారు. శనివారం హనుమకొండ జిల్లా టీఎన్జీఓస్ యూనియన్ అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో ఉద్యోగ సంఘాల నాయకులు మున్సిపల్‌శాఖ మంత్రివర్యులు కేటీఆర్‌ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించడం జరిగిందని అసోసియేట్ ప్రెసిడెంట్ పుల్లూరి వేణు గోపాల్ తెలిపారు. వినతి పత్రం స్వీకరించిన మున్సిపల్ శాఖ మాత్యులు కేటీఆర్ సానుకూలంగా స్పందించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కేటీఆర్ ను కలిసిన వారిలో టీ జీ ఓస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు అన్న మనేని జగన్‌మోహన్‌రావు, హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు లక్ష్మణరావు, టీఎన్జీఓస్ కార్యదర్శి బైరి సోమయ్య ,జిల్లా కోశాధికారి పనికెల రాజేష్,కేంద్ర సంఘం నాయ కులు శనిగరపు శ్యామ్ సుందర్, ప్రవీణ్, భరత్, ప్రణయ్, అశోక్, రజిత తదితరులు వున్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిక

నవతెలంగాణ-నెక్కొండ

పట్టణ కేంద్రానికి చెందిన బీజేపీ మండల నాయకుడు కక్కెర్ల నాగయ్య ఆ పార్టీకి రాజీనామా చేసి దొంతి మాధవ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఆయనతో పాటు నెక్కొండ బీసీకాలనీకి చెందిన కోలా మహేష్ ,కొలబోయిన రమేష్ లు దొంతి మీద అభిమానం తో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తోనే బీసీ ల అభ్యున్నతి జరుగుతుందని,రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, కాంగ్రెస్ పార్టీ బిసి డిక్లరేషన్ ద్వారా బీసీలకు అన్నివిధాల ఆర్థిక చేయూతను ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ మెంబర్ సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి ,జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రావుల హరీష్‌రెడ్డి, పెండ్యాల హరిప్రసాద్, రావుల మహిపాల్ రెడ్డి, అడ్వకేట్ బండి శివ, సముద్రాల కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

సమాజంలో విలువలు కాపాడే నాయకులు రావాలి

జమ్ముకాశ్మీర్ మాజీ డిప్యూటీ సీఎం డాక్టర్ నిర్మల్ సింగ్



నవతెలంగాణ-హసన్‌పర్తి

సమాజంలో విలువలు కాపాడే నాయకులు రావాలని జమ్ముకాశ్మీర్ మాజీ డిప్యూటీ సీఎం డాక్టర్ నిర్మల్ సింగ్ అన్నారు. హనుమకొండ బీజేపీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షురాలు రావుపద్మ ఆధ్వర్యంలో జరిగిన ఓ కార్యక్రమంలో హసన్‌పర్తికి చెందిన బీజేపీ సీనియర్ నాయకులను మాజీ డిప్యూటీ సీఎం డాక్టర్ నిర్మల్‌సింగ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భం గా విలువలతో కూడిన రాజకీయాలలో కీలక పాత్ర పోషించిన హసన్‌పర్తికి చెందిన బీజేపీ సినియర్ నాయకులు పావుశెట్టి సాంబయ్య, తాళ్ల సాంబయ్యలను ఆయన శాలువాతో సత్కరించి అభినందించి మాట్లాడారు. రాబోయే కాలంలో అడుగంటి పోతున్న మానవతా విలువలను కాపాడేందుకు నూతనోత్సాహం కలిగిన యువ నాయకత్వం రావాలన్నారు. యువత చేతుల్లోనే దేశభవిష్యత్తు ఉందన్నారు.

ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ సీఎం డాక్టర్ నిర్మల్‌సింగ్‌ను కలిసిన వారిలో కార్పోరేటర్ గురుమూర్తి శివకుమార్, తాళ్లపెల్లి కుమారస్వామి, దాసరి రాజు, శీలం భిక్షపతి తదితరులున్నారు.

జూలై 20 వరకు దరఖాస్తు గడువు పొడిగించాలి

బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు వెంకట్ రాములు

నవతెలంగాణ-హనుమకొండ

బీసీ రుణాల దరఖాస్తులను జూలై 20 వరకు పొడిగించాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు వెంకట్రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ బీసీ రుణాలు బీసీల అన్ని కులాలకు ఈ పథకం వర్తింపజేయాలని బీసీ బంధు ప్రవేశపెట్టి అమలు జరుపకుంటే బిఆర్ఎస్ ప్రభుత్వానికి పతనం తప్పదని హెచ్చరించారు. బీసీ కులవత్తిదారులు లక్ష రూపాయల ఆర్థిక సహాయం కోసం కుల ,ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం తహసిల్ కార్యాలయాల చుట్టూమండు టెండలలో తిరుగుతూ పడుతున్న బాధలు వర్ణనాతీతమన్నారు.సర్టిఫికెట్లు సకాలంలో ఇవ్వకపోవడంతో మనస్థాపానికి గురై తిరుమలగిరి మండల కార్యాలయంలో ఒక యువకుడు ఆత్మహత్యకు పాల్పడటం అత్యంత బాధాకరమన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ప్రత్యేకకౌంటర్లుఏర్పాటుచేసిసర్టిఫికెట్స్ఇవ్వాలన్నారు.

అరెస్టులు చేయకుండా పర్యటించే దమ్ముందా

నవతెలంగాణ-ఆత్మకూర్

రాష్ట్రంలో తుగ్లక్ నియంతత్వ పాలన నడుస్తుందని ముందస్తు అరెస్టులు లేకుండా జిల్లా పర్యటనలకు వచ్చే దమ్ము కెసిఆర్, కేటీర్ కల్వకుంట్ల కుటుంబానికి ఉందా అంటూ కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు సవాల్ విసిరారు.విద్యార్థి నాయకులను,వివిధ పార్టీల,ప్రజాసంఘాల నాయకులను అరెస్టులు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. శనివారం మంత్రి కేటీఆర్ టెక్స్టైల్ పార్కు, వరంగల్ నూతన కలెక్టర్ తో పాటు పలు అభివద్ధి కార్యక్రమాలు ప్రారంభించడానికి రావడంతో కాంగ్రెస్ నేతలు ఎక్కడ అడ్డుకుంటారో అని పోలీసులు ముందస్తు అరెస్టులతో పాటు గహ నిర్బంధం చేసారు. కాంగ్రెస్‌పార్టీ జిల్లా ఓబీసీ చైర్మన్ చిమ్మటి దేవరాజు, నియోజకవర్గ ఓబిసి కన్వీనర్ బయ్య తిరుపతి,పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాలు వాసు తోపాటు మండలంలోని కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేసి సాయంత్రం వరకు పోలీస్ స్టేషన్‌లోనే నిర్బందించడంతో వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ పిరిగి పందల చర్య అని మండిపడ్డారు. ఎన్ని నిర్బంధాలు చేసి అక్రమ కేసులు పెట్టిన రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు పతనం తప్పదని హెచ్చరించారు.మండలంలోని పలుగ్రామల ముఖ్య నేతలను గహ నిర్బంధం చేసి పోలీస్ లు పహారా నిర్వహిం చారు. పోలీసులు అరెస్ట్ చేసిన వారిలో రేవూరి జైపాల్‌రెడ్డి, గుండెబోయిన శ్యామ్, కార్యదర్శి వెల్దె వెంకటే శ్వర్లు, యూత్ ప్రధాన కార్యదర్శి తనుగుల సందీప్, అలు వాల రవి, అంజలి రమేష్ తదితరులు ఉన్నారు.

టెక్స్ టైల్ పార్క్ కు భూమి ఇచ్చిన రైతులకు నష్ట పరిహారం అందలేదు

టెక్స్టైల్ పార్క్‌కు భూమి ఇచ్చిన రైతులకు ఇప్పటికీ నష్ట పరిహారం చెల్లించలేదని..100గజాల భూమి, ఇంటికో ఉద్యగం అని హామీలు ఇచ్చి పక్క రాష్ట్రాల నుండి ఉద్యోగులను తెచ్చుకుంటున్నారని కాంగ్రెస్ పార్టీ గీసుగొండ మండల అధ్యక్షులు తుమ్మలపల్లి శ్రీనివాస్ ఆరోపించారు.భూమి ఇచ్చిన రైతులకు ఉద్యోగాలు ఇవ్వలేదు.. హామీలను ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మరిచిన..ప్రజలు మరవలేదని వచ్చే ఎన్నికలలో కచ్చితంగా ప్రజలు ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి ఓటమితో గుణపాఠం గీసుగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మనపెల్లి శ్రీనివాస్ హెచ్చరించారు.100 గజాల భూమి, ఇంటికో ఉద్యోగం ఇవ్వకుండా భూటకపు హామీలు ఇచ్చి రైతులను మభ్యపెట్టి బలవంతంగా రైతుల భూములు లాక్కున్నారని మండిపడ్డారు.ప్రోటోకాల్ ప్రజా ప్రతినిధులను కూడా అక్రమ అరెస్టులు చేయడం సిగ్గుచేటని వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపును ఎవ్వరూ ఆపలేరు అన్నారు. అరెస్ట్ అయిన వారిలో శాయంపేట ఎంపీటీసీ కాయిత బిక్షపతి,పీసల రాజు గీసుగొండ మండల ముఖ్య నాయకులు ఉన్నారు.

ఫ్రీ మెట్రిక్ వసతి గృహాల్లో ప్రత్యేక సదుపాయాలు

ఎస్సీ బాలుర వసతి గృహం అధికారి కంజర్ల రవికుమార్

నవతెలంగాణ-పర్వతగిరి


విద్యార్థుల సంక్షేమం కోసం ప్రీ మెట్రిక్ వసతి గహాలలో ప్రత్యేక సదుపాయాల కల్పన కోసం ప్రభుత్వం కొన్ని వేల కోట్ల రూపాయలను ఖర్చు చేసి విద్యాభివృద్ధికి కృషిచేస్తోందని ఎస్సీ బాలుర వసతి గహం అధికారి రవికుమార్ తెలిపారు. దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని హాస్టల్ లో శనివారం ప్రవేశాల కోసం దరఖాస్తు ల స్వీకరణను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాస్టల్‌లో సన్నబియ్యంతో కూడిన భోజనం,నాణ్యమైన విద్య,పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ,స్టడీ మెటీరియల్స్ పంపిణీ,ప్రతి విద్యార్థి కాస్మొటిక్,నెలలో ఒకసారి మెడికల్ క్యాంపు ఏర్పాటు,స్కూల్ దుస్తులు, పుస్తకాలు, నోటు బుక్కులు తదితర మౌలికసదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం కషి చేస్తోందని తెలిపారు.ఈ హాస్టల్ లో అడ్మిషన్లు ప్రారంభమైనందున తల్లిదండ్రులు గ్రహించి చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వసతిగృహ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తప్పుడు కేసులకు భయపడేది లేదు

నవతెలంగాణ-చెన్నారావుపేట

అధికార పార్టీ నాయకులు నా ఎదుగుదల చూసి ఓర్వలేక దళితులతో ఎస్‌టి, ఎస్‌టియాక్ట్ తప్పుడు కేసులు పెడుతున్నారని కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దన రమేష్ అన్నారు. మండల కేంద్రంలోని శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నా వ్యక్తిత్వం ఎలాంటిదో మండల ప్రజలకు పూర్తిగా తెలుసు అన్నారు. రాజకీయాల్లో దొంతి మాధవరెడ్డి ఆశీస్సులతో క్రియ శీలక కార్యకర్తగా పని చేస్తున్నానన్నారు. బుధవారం రాత్రి జరిగిన జూడోయాత్రలో జరిగిన ఓ చిన్న సంఘటనను సాకుగా చూపి అధికార దాహంతో ఎలాంటి ప్రాథమిక విచారణ చేయకుండానే ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసులు పెట్టించి ఇబ్బందులు కలిగించడం అధికార పార్టీ నాయకుల నీచమైన చర్య అని మండిపడ్డారు. ఇప్పటికైనా అధికారులు, పోలీసులు పూర్తిస్థాయిలో విచారణ జరపాలన్నారు. అధికార పార్టీ నాయకులు కక్ష సాధింపులు మానుకుని అభివృద్ధి చేసి ప్రజల మనసులు గెలుచుకోవాలని సూచించారు.

బాధితుడికి సెల్ ఫోన్ అందజేత



నవతెలంగాణ-రాయపర్తి

మండల కేంద్రానికి చెందిన మచ్చ శ్రీను మొబైల్ ఫోను పోగొట్టుకున్నాడు. దాంతో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు అధునాతన సిఈఆర్ఐ టెక్నాలజీ సహకారంతో సెల్ ఫోన్ ఎక్కడ ఉందో పసిగట్టారు. దొరికిన వ్యక్తి దగ్గర నుండి సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. శనివారం ఎస్సై బండారి రాజు బాధితునికి సెల్ ఫోన్ అందించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ...సెల్ ఫోన్ కోల్పోయిన బాధితులు ముందుగా స్థానిక మీ - సేవ సెంటర్ లో నిర్దేశించిన చార్జెస్ చెల్లించి అప్లై చేసుకోవాలి అని తెలిపారు. మీ - సేవ నిర్వాహకులు ఇచ్చిన రిసిప్ట్‌ను స్థానిక పోలీస్‌స్టేషన్‌లో అందించాలి అన్నారు. కోల్పోయిన మొబైల్ నంబర్ తో పాటు సమాచారం కోసం మరొక నంబర్, ఐఎంఈఐ నంబర్లు ఇవ్వాలి అని వివరించారు.

మొబైల్ సెల్ ఫోను ట్రాప్ చేసిన తర్వాత మొబైల్ దొంగిలించినవారు లేదా మొబైల్ దొరికిన వారు మొబైల్‌లో వేరే సిమ్ కార్డు వేయగానే ఆ నంబర్ తెలు స్తుందని దాని ద్వారా ట్రేస్ చేసి సెల్ ఫోన్ ను స్వాధీనం చేసుకుంటాము అని వివరించారు. ఆయనతోపాటు కానిస్టేబుల్ సంపత్, రాజు తదితరులు ఉన్నారు.

కాళేశ్వర ముక్తీశ్వరస్వామిని దర్శించుకున్న హైకోర్టు జడ్జీ తుకారంజీ

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



మహదేవ్‌పూర్ మండలం శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారిని తెలంగాణ హై కోర్టు జడ్జీ తుకారాంజీ శనివారం దర్శించుకున్నారు. ముందుగా వారిని ప్రధాన రాజగోపురం ముందు నుండి అర్చక స్వాములు పూర్ణకుంభంతో స్వాగతం పలికి స్వామి వారికి అభిషేకం, అమ్మవారి వారి ఆలయంలో దర్శనం అనంతరం ఆలయ ధర్మకర్తలు స్వామి వారి శేష వస్త్రాలు అందించిన అనంతరం అర్చక స్వాములు ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్ జిల్లా జడ్జి లు కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి, మహదేవపూర్ సీఐ కిరణ్ కుమార్, కాళేశ్వరం ఎస్ఐ లక్ష్మణ్ రావులు పాల్గొన్నారు.

కులవృత్తుల దరఖాస్తు తేదీని పొడిగించాలి

కేజీకేఎస్ జిల్లా కన్వీనర్ బత్తిని శివశంకర్ గౌడ్

నవతెలంగాణ-గణపురం



రాష్ట్ర వ్యాప్తంగా వివిధ కుల వత్తుల కోసం ప్రభుత్వం లక్ష రూపాయల పథకం దరఖాస్తు గడువు తేదీని మరో నెల రోజులు పొడిగించాలని భూపాలపల్లి జిల్లా కేజీకేఎస్ జిల్లా కన్వీనర్ బత్తిని శివశంకర్‌గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఈనెల 20వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవచ్చని జీవో జారీ చేసిందని ప్రస్తుతం సర్వర్ డౌన్ సరిగా పనిచేయకపోవడంతో లబ్ధిదారులు రోజుల తరబడి కులము, ఆదాయం, నివాసం సర్టిఫికెట్ల కోసం తహశీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. మీసేవ కేంద్రాల్లో కూడా ఇదే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కులవత్తుల సంక్షేమం కోసం ప్రభుత్వం మరో నెల రోజులపాటు దరఖాస్తు కోసం అవకాశం కల్పించాలని ఈ సందర్భంగా శివశంకర్ గౌడ్ అన్నారు.

ప్రభుత్వ ఉద్యోగుల పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలి

ముఖ్యమంత్రికి లేఖ రాసిన మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబు

నవతెలంగాణ-మల్హర్‌రావు / మహదేవ్‌పూర్



తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల కానుకగా నూతన పీఆర్‌సీ కమిటీ నియమించి, జూలై నుండి 30 శాతం ఐఆర్, 4 డీఏలు (జూలై కలిపి) ప్రకటించాలని జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు ముఖ్యమంత్రి లేఖ రాసినట్లుగా ఎమ్మెల్యే శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. 317 జీవో ద్వారా ఇబ్బంది పడుతున్న ఉద్యోగ, పాధ్యాయులకు న్యాయం చేయాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమాన్ని ఆలోచించి సీపీఎస్ ఉద్యోగులు వ్యతిరేకిస్తున్న సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్‌ను పునరుద్ధరించాలన్నారు. గత చాలా సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న ఉద్యోగులకు బదిలీలు, పదోన్నతులు వెంటనే కల్పించాలన్నారు. ఉద్యోగులందరికి, పెన్షనర్లకు ఈహెచ్ఎస్ విధానం ద్వారా అన్ని ప్రయివేట్ , ప్రభుత్వ ఆస్పత్రిల్లో నగదు రహిత వైద్యం అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పీఆర్‌సీ 2020 కమిటీ సిఫారసుల ప్రకారం ఇంకా జారీ కానీ ఉత్తర్వులను వెంటనే విడుదల చేసి పెండింగ్ లో ఉన్న వివిధ రకాల ఆర్థిక బిల్లులను విడుదల చేయాలన్నారు. ఉద్యోగులందరిని ముఖ్యమంత్రి గుర్తించి ప్రతి నెల 1 వ తేదీన వేతనాలు అందేలా చర్యలు తీసుకోవాలని తదితర అంశాలపై మెయిల్ ద్వారా లేఖను ముఖ్యమంత్రికి పంపినట్లుగా ఎమ్మెల్యే చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులు కోరుతున్నట్లుగా నూతన పీఆర్సీ కమిటీని నియమించి గౌరవ ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ తీసుకొని తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల కానుకగా జులై నుండి 30 శాతం ఐఆర్, 4 డిఏలు ప్రకటించాలని కోరారు.

'ఉపా' కేసును వెంటనే ఎత్తివేయాలి

యువైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపుయాదవ్

నవతెలంగాణ-మల్హర్ రావు



ములుగు జిల్లా తాడ్వాయి పోలీసులు 2022 ఆగష్టు 19న పౌర హక్కుల జాతీయ కన్వీనర్ కామ్రేడ్ వి.సంధ్య, ప్రజాపక్ష మేధావి ప్రొఫెసర్ జి.హరగోపాల్ తదితరులు 152 మంది ప్రజా సంఘాల నాయకులపై తప్పుడు పద్ధతుల్లో రాజద్రోహ కుట్ర కేసు అయిన ఉపా కేసును నమోదు చేశారని, వీరంతా మావోయిస్టు పార్టీకి అను బంధంగా ఉండే సంఘాల్లో పని చేస్తూ రాజ ద్రోహనికి పాల్పడుతున్నారని పేర్కొని, వీరినందరిని కఠినంగా శిక్షించాలని అక్రమంగా, తప్పుడు కేసులను బనాయించారని,. ఉపా తో పాటు అన్ని కేసులను ఉపసంహరించుకోవాలని యువైఎఫ్ఐ (భారత యువజన సమైక్య) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపు యాదవ్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రములో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు కామ్రేడ్ వి.సంధ్య గత నాలుగు దశబ్దాలకు పైగా మహిళల హక్కుల కోసం పోరా డుతున్న చరిత్ర అందరికి తెలిసిందన్నారు. అరుణదయ విమలక్క, మోహన్ బైరాగి తో పాటు తెలంగాణ హైకోర్టు న్యాయవాదుల సంఘం మాజీ అధ్యక్షులుగా పని చేసిన రఘునాథ్, సీఎల్సీ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ గడ్డం లక్షణ్, ప్రొఫెసర్ పద్మజా షా, ప్రొఫెసర్ కాశీలతో సహా మొత్తం 152 మంది మీద మోపిన ఈ కేసు పోలీసుల బుర్రల్లో పుట్టిన కేసు గానే ఉన్నదన్నారు. ప్రజాసంఘాల నాయకుల్ని, కార్య కర్తలను నిషేధిత మావోయిస్టు లుగా ముద్రవేసి, వారి పై దేశద్రోహం, అర్బ్న్ యాక్ట్ లాంటి అనేక చట్టాలు మోపి అణచివేత, నిర్బంధానికి గురి చేయడం ఎంతమాత్రం సరికాదని, ఇది ముమ్మాటికీ ఫాసిస్ట్ నియంతృత్వమేనన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన తోపాటు, పోరాడి సాధించుకున్న తెలం గాణ లో అనునిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న అనేక మంది ప్రజా నాయకులను, మేధావులను అక్రమ కుట్ర కేసుల్లో ఇరికించడాన్ని ఇకనైనా మానుకోవాలని కోరారు.

ఖమ్మంపల్లి - తాడిచెర్ల బ్రిడ్జి ప్రారంభం


నవతెలంగాణ-మల్హర్‌రావు



భూపాలపల్లి జిల్లాలోని తాడిచెర్ల, పెద్దపల్లి జిల్లాలోని ఖమ్మంపల్లి మానేరుపై సరిహద్దుల్లో రూ.50 కోట్లతో నిర్మాణం చేపట్టిన బ్రిడ్జిని శనివారం తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, పెద్దపల్లి ఎంపీ బోర్లకుంట వెంకటేష్, పెద్దద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్, మంథని మున్సిపల్ చైర్మన్ పుట్ట శైలజతో కలిసి ప్రారంభించారు. బ్రిడ్జి నిర్మాణంతో పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లాల ప్రజల చిరకాల కోరిక సహకారం అయిందని, ప్రజలకు దూరభారం తగ్గిందని ఈ సందర్భంగా మంత్రి ఈశ్వర్ అన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జడ్పీ చైర్మన్ జక్కు శ్రీ హర్షిని రాకేష్, బీఆర్ఎస్ సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయికి ఎంపికైన జిల్లా విద్యార్థులు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



స్కూల్ ఇన్నోవేషన్ ఛాలెంజ్ (2022-23) రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా నుంచి ఎంపికైనట్లు డీఈవో ఎన్.రామ్ కుమార్, జిల్లా సైన్స్ అధికారి బి.స్వామిలు శనివారం తెలిపారు. భూపాలపల్లి మైనారిటీ ఉన్నత పాఠశాల పోర్టబుల్ బెడ్స్ ఫ్రొం ది స్టూడెంట్ డెస్క్ బెంచెస్ అనే ఆలోచనలు ఎంపికైనట్లు చెప్పారు. రాష్ట్రస్థాయిలో మొత్తం 70 ఎంపికవగా అందులో జిల్లా నుంచి ఒక ప్రాజెక్టు ఎన్నిక కాబడినదని తెలిపారు. ఈ నెల 19 నుండి 21 తేదీ వరకు రాష్ట్రస్థాయిలో హైదరాబాద్ లో బూట్ క్యాంపు జరగనుందని, ప్రాజెక్టుల రూపకల్పన చేస్తారన్నారు. అక్కడే రాష్ట్ర స్థాయి తుది పోటీలు నిర్వహిస్తారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు సహా మార్గదర్శకులుగా నిలిచిన ఉపాధ్యాయులను జిల్లా విద్యాశాఖ అధికారి , రామ్ కుమార్, జిల్లా సైన్స్ అధికారి బి.స్వామిలు అభినందించారు.

నేషనల్ క్రికెట్ టోర్నమెంట్‌కు ఐదుగురు ఎంపిక

నవతెలంగాణ-గణపురం

సీనియర్ నేషనల్ టెన్నిస్, క్రికెట్ ఛాంపియన్షిప్ ఈనెల 22 నుండి 26 వరకు యూపీలోని మధురలో జరిగే పోటీలకు భూపాలపల్లి జిల్లా నుండి ఐదుగురు ఎంపికయ్యారు. తెలంగాణలోని వివిధ జిల్లాల నుండి క్రీడాకారులు హాజరు కాగా అందులో జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి ఐదుగురు క్రీడాకారులు హరి సాయి దీపక్. ఎండి.షఫీ. పత్తిరి రాజు. జక్కుల మహేష్, అవినాష్‌లు ఎంపికయ్యారు. ఈ క్రీడలకు తెలంగాణ టెన్నిస్ క్రికెట్ అసోసియేషన్ సెక్రెటరీ ఎండి.అన్వర్ పాషా ఆధ్వర్యంలో సెలక్షన్స్ జరిగినట్లు తెలిపారు.

విష ప్రయోగంతో పాడి ఆవు మృతి

నవతెలంగాణ-మల్హర్ రావు

విషప్రయోగంతో రూ.25వేల విలువ గల పాడి ఆవు మతిచెందిన సంఘటన మండలంలోని మల్లారం గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. బాధితురాలు తుంగపల్లి కాంతమ్మ పూర్తి కథనం ప్రకారం శుక్రవారం ఉదయం మేతకువదలగా సాయంత్రం అయినా ఆవు ఇంటికి రాకపోవడంతో వెతుకుతున్నక్రమంలో గుర్తుతెలియని వ్యక్తులు చేసిన విషప్రయోగంతో కొట్టుమిట్టాడుతున్న అవుకు చికిత్సచేయించినా ప్రయోజనం లేకపోగా విషమించి మరణించినట్లుగా కన్నీరుమున్నిరైంది. ఆర్థికంగా కాంతమ్మ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదు కోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

గిరిజన జీవన ప్రమాణాలు మెరుగుపరిచేలా కృషి

గిరి వికాసం కింద బీడు భూములను సాగు భూములుగా తీర్చిదిద్దాం : జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

గిరిజనులకు 100 యూనిట్ల వరకు ప్రభుత్వం ఉచిత విద్యుత్ సరఫరా : ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి





నవతెలంగాణ-భూపాలపల్లి

గిరిజన జీవన ప్రమాణాలు మెరుగు పరిచేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా శనివారం భూపాల్ పల్లి లోని ఇల్లెందు క్లబ్‌హౌస్‌లో నిర్వహించిన గిరిజన ఉత్సవం కార్యక్రమంలో జిల్లాకలెక్టర్ భవేష్ మిశ్రా, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డితో కలిసి పాల్గొన్నారు. భూపాల పల్లి పట్టణ కేంద్రంలో ఎకరం స్థలంలో రూ.రెండు కోట్ల నిధులతో గిరిజన భవన నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్, భూపాల పల్లి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. గిరిజనోత్సవంలో భాగంగా గిరిజనుల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలు పథకాలను వివరిస్తూ, నూతనంగా ఏర్పాటు చేసిన లంబాడి తండా గ్రామ పంచాయతీలో జరిగిన అభి వృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ప్రగతి నివేదిక చదివి వినిపించారు. ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ గత ఐదేళ్ల నుంచి ట్రైబల్ ఏరియాలలో విధులు నిర్వహి స్తున్నానని, భద్రాద్రి కొత్తగూడెం, ఉట్నూరు భూపాలపల్లి జిల్లాలలో పని చేశా నన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కోయా, గుండు, లంబాడి, ఆదివాసి ఎరుకల మొదలగు 12 తెగలకు చెందిన గిరిజనులు ఉన్నారన్నారు. ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవెరుస్తూ ప్రభుత్వం తండాలు, గుడెంలను గ్రామ పంచా యతీలుగా మార్చిందని, భూపాలపల్లి జిల్లాలో 17 నూతన గ్రామపంచాయతీలను ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రభుత్వం గిరిజనుల అభివద్ధి కోసం అనేక చర్యలు తీసుకుంటుందని, గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య, పౌష్టికాహారం అందించేందుకు రెసిడెన్షియల్ పాఠశాలలను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిందని, మన జిల్లాలో 9 గిరిజన ఆశ్రమ పాఠశాలలో, 2 పాఠశాల వసతి గృహములు, 2 కళాశాల వసతి గృహలు, 6 ప్రాథమిక పాఠశాలల ద్వారా దాదాపు 2043 మంది గిరిజన విద్యార్థిని విద్యార్థులు లబ్ధి పొందుతున్నారని కలెక్టర్ తెలిపారు. గిరిజనుల సంస్కతి సంప్రదాయాలు సంరక్షిస్తూ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, మేడారం సమ్మక్క- సారలమ్మ జాతరను, సేవాలాల్ జయంతిని, కొమరం భీమ్ జయంతి, నాగోబా జాతర ను ప్రభుత్వం అధికా రికంగా నిర్వహిస్తుందన్నారు. హైదరాబాద్ లో గిరి జనుల కోసం సేవాలాల్ భవన్, ఆదివాసి భవన్ ఆత్మగౌరవ భవనాల మాడల్స్‌ను ప్రభుత్వం పూర్తి చేసిం దని కలెక్టర్ తెలిపారు. దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా ఆర్‌ఓఎఫ్ఆర్ పట్టాలు ఉన్న గిరిజనులకు రైతుబంధు పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తుం దన్నారు. దేశంలోని ఇతర రాష్ట్రాలలో గిరిజన ఆవా సాలకు కనీసం విద్యుత్ సౌకర్యం లేదని, మన రాష్ట్రంలో ప్రతి గిరిజన ఆవాసానికి త్రీఫేస్ విద్యుత్ సరఫరా పనులు ప్రభుత్వం పూర్తి చేసిందని, భూపా లపల్లి జిల్లాలో సైతం 32 ఆవాసాలకు త్రీఫేస్ పనులను గత రెండు సంవత్సరాలలో పూర్తి చేశా మని కలెక్టర్ పేర్కొన్నారు. గిరి వికాసం పథకం కింద బీడు భూములను సాగు భూములుగా మారు స్తున్నామని, గిరిజనులకు ఉచితంగా బోరుబావులు వేసి సాగునీటి సౌకర్యాన్ని మన రాష్ట్రంలో మాత్రమే ప్రభుత్వం అమలు చేస్తుందని, జిల్లాలో ఇప్పటివరకు రూ.13 కోట్ల 30 లక్షల పైగా ఖర్చు చేసి 382 మంది గిరి జనులకు గిరి వికాసం పథకం కింద 2,403 ఎకరాలు సాగు భూమిగా మార్చామని, ఈ సంవత్సరం మరో రూ.5 కోట్ల నిధులను కేటాయించడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. గిరి జనులకు పోడు పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని జూన్ 24 నుంచి వారం రోజులపాటు పట్టాల పంపిణీ ఉంటుందని ఆయన తెలిపారు. రామన్నగూడెం గ్రామంలో ఉన్న భూ సమస్యను దశాబ్ది ఉత్సవాల అనంతరం పరిష్క రిస్తామన్నారు. గిరిజనులకు ప్రభుత్వం రిజర్వేషన్లను ఆరు నుంచి 10 శాతానికి పెంచిందని, ప్రభుత్వం 95 శాతం స్థానిక రిజర్వేషన్లను అమలు చేయడం వల్ల భూపాలపల్లి లోని ఉద్యోగాలు స్థానికులకే లభించడం జరుగుతుందని, దీనిని యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. కాటారంలో రూ.ఐదు కోట్ల నిధులతో పాఠశాలను ప్రభుత్వం మంజూరు చేసిందని త్వరలో వాటి పనులు ప్రారంభిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ.. గిరిజనులకు త్వరలోనే గిరిజన బంధు అమలవుతుందని. భూపాలపల్లిలో రూ.రెండు కోట్ల నిధులతో అంబేద్కర్ భవన నిర్మాణ పనులు జరుగుతున్నాయని, నేడు మరో రూ.రెండు కోట్ల ఖర్చుతో గిరిజన భవన నిర్మాణానికి ఈ రోజు శంకుస్థాపన చేశామని తెలిపారు. ఈ ప్రాంతంలో మైనార్టీని రిజిస్టర్ పాఠశాల ధోబిఘాట్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. గిరిజన, ఆదివాసీల చిరకాల ఆకాంక్ష నెరవేరుస్తూ ప్రభుత్వం తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసిందని, ప్రతి గ్రామ పంచాయతీకి పంచాయతీ కార్యదర్శిని నియమిస్తూ స్మశాన వాటిక, కంపోస్ట్ షెడ్డు డంపింగ్ యార్డ్ నర్సరీ ఏర్పాటు చేసిందని ఆయన తెలిపారు. ఏర్పాటుచేసిన గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులకు ప్రభుత్వం రూ.25 లక్షల చొప్పున నిధులు మంజూరు చేసిందని త్వరలో వాటి పనులు పూర్తిచేసే అందుబాటులోకి తెస్తామన్నారు. గతంలో గిరిజన ఆవాసాలలో త్రాగునీటికీ తీవ్ర కష్టాలు ఉండేవని ప్రస్తుతం వాటిని పరిష్కరిస్తూ ఇంటింటికి నల్లద్వారా నీటి సరఫరా చేస్తున్నామని, గిరిజన గ్రామాల్లో సీసీ రోడ్లు డ్రైన్లు మొదలగు పనులు పూర్తి చేశామన్నారు. గిరిజనులకు రిజర్వేషన్లను సీఎం కేసీఆర్ 6 శాతం నుంచి 10 శాతానికి పెంచారని తెలిపారు. పోడు పట్టాల సమస్యను ప్రభుత్వం పరిష్కరించి త్వరలో గిరిజనులకు పట్టాల పంపిణీ ఉంటుందన్నారు. అనంతరం ఈ కార్యక్రమంలో జిల్లాలో 10వ తరగతి ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు, ప్రధానోపాధ్యాయులను సన్మానించడం జరిగింది. ముఖ్య అతిథులను కుల సంఘాల నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, జిల్లా ప్రజా పరిషత్ సీఈవో విజయలక్ష్మి, మున్సిపల్ చైర్ పర్సన్ వెంకటరాణి సిద్దు, జిల్లా పరిషత్ వైస్ చైర్ పర్సన్ కల్లెపు శోభ రఘుపతిరావు, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ హరిబాబు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బి.రమేష్ , మున్సిపల్ కౌన్సిలర్లు, జెడ్పీటీసీలు ఎంపీపీలు, సర్పంచ్‌లు , ఉద్యోగులు, ప్రజలు సంబంధిత అధికారులు,ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో ఘనంగా గిరిజనోత్సవాలు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టరేట్ లో శనివారం జరిగిన తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన గిరిజనోత్సవ వేడుకల్లో పలిమెల మండలం దమ్మూరు గ్రామపంచాయతీ పరిధిలోని బూర్గుడెం గ్రామానికి చెందిన మహిళా కళాకారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు గిరిజన యువకులు సన్నాయిడోలీలు వాయిస్తుండగా మహిళలు గిరిజన సంప్రదాయ నృత్యం చేసి పలువురి మన్ననలను పొందారు. వీరు చేసిన కళాప్రదర్శనను పలువురు అభినందించారు. ఈ సందర్భంగా పలువురు ప్రసంగిస్తూ సీఎం కేసీర్ గిరిజన పక్షపాతి అని గిరిజనుల చిరకాల వాంఛ అయిన " మావే నాటే మావే రాజ్‌లి "(మా తండాల్లో మా రాజ్యం) అన్న కళను నిజం చేశారన్నారు. గిరిజనుల సమగ్ర అభివద్ధికి అనేక సంక్షేమ పథకాలు పెట్టారని , గిరిజన గూడెంలను, తండాలను గ్రామపంచాయతీలుగా గుర్తించడం ద్వారా 3146 మంది సర్పంచులుగా, 24,682 వార్డు మెంబర్లుగా రాష్ట్రపాలనలో భాగస్వాములయ్యారు. జనాభాకు అనుగుణంగా 10శాతం రిజర్వేషన్లను పెంచారు. ఎస్టి పారిశ్రామికవేత్తలకు అండగా ' తెలంగాణ ప్రైడ్‌ను ఏర్పాటు చేయడం ద్వారా అనేక మంది గిరిజనులు లబ్ది పొందారు. గిరిజనులకు ప్రత్యేకంగా ఆత్మ గౌరవ భవనాలు, కొమురం భీం ఆదివాసి భవన్ సేవాలాల్ బంజారా భవన్ ను ఏర్పాటు చేశారు. ఆదివాసి పండుగలను అధికారికంగా నిర్వహిస్తున్నారు. విద్యుత్ సదుపాయం, వ్యవసాయంకు త్రీ ఫేజ్ కరెంటు అందిస్తున్నారని, గిరిజన విద్యార్థుల చదువులకై 161 రెసిడెన్షియల్ స్కూల్ లను, 118 జూనియర్ కళాశాలలను, 22 డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేశామన్నారు. విద్యానిధి పేరుతో విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించడానికి గిరిజన విద్యార్థులకు రూ.20 లక్షలు ఆర్థిక సహాయం అందిస్తున్నారన్నారు. త్వరలో పోడు భూముల పట్టాల పంపిణీ కార్యక్రమం ఉంటుందని, గహ లక్ష్మీ పథకం కింద ఇండ్లు, భవిష్యత్తులో గిరిజన బంధు లాంటి పథకాలు కూడా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో దమ్మూరు గ్రామపంచాయతీ కార్యదర్శి మదన్ కుమార్ , అంగన్వాడీ టీచర్ శివమ్మ, మట్టి సత్యం, మట్టి కష్ణ, గ్రామస్తులు, గిరిజన, ఆదివాసి సంఘాలగొట్టం భూమయ్య మాడే కుమార్, సత్యనారాయణ సమ్మయ్య , అధికారులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ జర్నలిస్టు సంక్షేమ సంఘం ఎన్నిక

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు తుములూరి సత్యనారాయణచారి ఆదేశాల ప్రకారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా విశ్వబ్రాహ్మణ జర్నలిస్టు కమిటీని గౌరవ అధ్యక్షులు విశ్వనాధ రమేష్ కుమార్‌చారి అధ్వర్యంలో శనివారం నూతన కమిటీని ఎన్నుకోవడం జరి గింది. విశ్వబ్రాహ్మణ జర్నలిస్ట్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులుగా కొల్లోజు రంజిత్ చారి, ఉపాధ్యక్షులుగా చీర్లవంచ రమేష్ చారి, దంచనాల తిరుపతి చారి, చొల్లేటి బ్రహ్మ చారి, ప్రధాన కార్యదర్శిగా మడిపల్లి రజనీకాంత్ చారి, సంయుక్త కార్యదర్శులుగా వంగల దేవేంద్ర చారి, బెజ్జంకి సాంబమూర్తి చారి, కోశాధికారిగా వడ్లూరి సతీష్ చారి, కార్యవర్గ సభ్యులుగా తంగల్లపల్లి రాజు చారి, దేవేందర్ చారి, కల్వచర్ల కష్ణమాచారి, సూర్య ప్రకాష్ చారిలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరి గింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ జర్నలిస్టు సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కోల్లోజు రంజిత్ చారి మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన విశ్వబ్రాహ్మణ జర్నలిస్టు సోదరులందరికీ హదయపూర్వక ధన్యవాదాలు. జిల్లాలోని విశ్వబ్రాహ్మణ జర్నలిస్టులందరికీ ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ పూర్తి సహాయ సహకారాలు అందిస్తానన్నారు.

శ్రీ రామ్ లైఫ్ జీవిత భీమా చెక్కు పంపిణీ

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

జీవిత భీమా ప్రతీ ఒక్కరు చేసుకోవాలని జెడ్పీటీసీ గుడాల అరుణ తెలిపారు. మహదేవపూర్ మండలం లోని అంబటి పల్లి గ్రామానికి చెందిన తోట రాజయ్య అనే అతను శ్రీ రామ్ లైఫ్ జీవిత భీమా పాలసీ లో సంవత్సరానికి రూ.17000 ల చొప్పున రెండు సంవత్సరాలు కట్టిన తర్వాత గుండెపోటు తో హార్ట్‌ఎటాక్ తో మరణించాడు. అతని నామిని సందీప్‌కి జెడ్పీటీసీ గుడాల అరుణ ఎజీ ఎం సురేష్ చేతుల మీదుగా రూ.2,13,600 చెక్కును శనివారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు లైఫ్ జీవిత భీమా పాలసీతీసుకుని మీకుటుంబ ఆర్థిక భారాన్ని లేకుండా అప్పుల భారినుండి కాపాడే ఒకే ఒక్క మార్గం శ్రీరామ్ జీవితా భీమా నేనని అన్నారు ఈ కార్యక్రమంలో ఎరీయామేనేజర్ పైడాకులరమేష్, డివోస్ ఏజెంట్స్ కూరతోట క్రిష్ణ మూర్తి, కొట్టె సాగర్, ముత్యాలరమేష్, వీరమల్ల రాజబాపు బి.అజయ్, ఒల్లాల శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

మావోయిస్టులకు సహకరిస్తే కఠిన చర్యలు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవపూర్ మండలం పెద్దంపేట గ్రామంలో శనివారం ఉదయం కార్డన్ సెర్చ్ నిర్వహించడం జరిగింది. మావోయిస్టుల సమాచారం మేరకు గ్రామంలో సోదాలు చేసి ప్రతి ఇంటిని క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరిగింది. అనంతరం గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేసి ఎస్సై రాజ్ కుమార్ మాట్లాడి అభివద్ధి నిరోధకులైన మావోయిస్టులకు సహకరిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించడం జరిగింది. గ్రామంలో అపరిచిత వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించడం జరిగింది. అలాగే గ్రామంలో మత్తు పదార్థాలైన గంజాయి, గుట్కా, సారా వంటివి విక్రయిం చవద్దని ఒక వేళ ఎవరైనా నిబంధనలు అతిక్రమించి విక్రయాలు చేపడితే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగింది. గ్రామంలో ఏదైనా సమస్య ఉంటే తమ దష్టికి తీసుకురావాలని గ్రామస్తులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలీస్, సిఆర్‌పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

శ్రామిక వర్గానిదే విజయం ... ఎర్ర జెండాదే భవిష్యత్తు

సీపీఐ (ఎం) కేంద్ర కమిటీ నాయకులు జి.నాగయ్య



నవతెలంగాణ-భూపాలపల్లి

ఎప్పటికైనా పెట్టుబడిదారి వర్గం నశిస్తుందని శ్రామిక వర్గమే గెలుస్తుందని ఎర్రజెండాకే భవిష్యత్తు ఉంటుందని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ నాయకులు జి.నాగయ్య అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని శ్రామిక భవనంలో సీపీఐ ఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు ఆధ్వర్యంలో జరిగిన మొదటి రోజు శిక్షణ తరగతులకు నాగయ్య ముఖ్యఅతిథిగా హాజరై సమాజ పరిణామ క్రమం శాస్త్రీయ ఆలోచన అనే సబ్జెక్టు కార్యకర్తలకు బోధించారు. ఈ సందర్భంగా నాగయ్య మాట్లాడుతూ సమాజ పరిణామ క్రమంలో ఆదిమ సమాజం అంత రించి బానిస సమాజం దాని స్థానంలో వచ్చిందన్నారు. బానిస సమాజం ఓడి పోయి దాని సమాజంలో భూస్వామ్య సమాజం వచ్చిందని, భూస్వామ్య సమాజం అంతరించి నేడు అర్ధ భూస్వామ్యం పెట్టబడదారి సమాజం నడుస్తుందన్నారు. పెట్టుబడిదారీ సమాజం భవిష్యత్తులో అంతరించి సోషలిజం వస్తుందన్నారు. అనంతరం కమ్యూనిజం వస్తుందని వివరించారు. రాబోయే కాలమంతా ఎర్రజెండాదే భవిష్యత్తు మార్క్సిజం లేనినిజం అజయమన్నారు. పెట్టుబడిదారీ వర్గం ఓడిపోతుంది శ్రామిక వర్గం రాజ్యాధికారంలోకి వస్తుం దన్నారు. సకల సమస్యల పరిష్కారానికి మార్క్సిజమే, శ్రమజీవులంతా ఐక్యమై సమరశీల పోరాటాలు నిర్వహించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సంవత్సరం పాటు దేశవ్యాప్తంగా రహితంగా ఐక్య ఉద్యమాలు చేసి మోడీ మెడలు వంచిన విషయం ప్రజ లందరికీ తెలిసిందేనన్నారు. 49 కార్మిక చట్టాలను నాలుగు కోట్లు చేసి కార్మిక వర్గానికి వ్యతిరేకంగా తయారయ్యాడని. పెట్టుబడిదారి వర్గానికి కోట్లు కట్ట పెట్టడానికి చట్టాలను మార్చాడు ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేశాడని గుర్తు చేశారు. అటవీ హక్కుల చట్టం అమలు చేయడంలేదని, మోడీ వచ్చిన తర్వాత దేశంలో రాజకీయ ఐక్యత దెబ్బతీసిందన్నారు. కులాలు, మతాల మధ్య చిచ్చు పెడుతుంది, డార్విన్ కనిపెట్టిన జీవ పరిణామ సిద్ధాంతాన్ని పాఠ్యాంశాల నుంచి రద్దు చేశారన్నారు. భారతదేశ చరిత్రను వక్రీకరిస్తూ తన ఆర్ఎస్ఎస్ సిద్ధాం తాలకు అనుగుణంగా సిద్ధాంతాలను మారుస్తున్నారన్నారు. దళితులకు, గిరిజనులకు, ఆదివాసీలకు, మహిళలకు బీసీలకు మోడీ పాలనలో రక్షణ లేదు ఆర్ఎస్ఎస్ మూల సిద్ధాంతమైన మన ధర్మ శాస్త్రాన్ని దేశంలో ప్రవేశపెట్టాలని ప్రయత్నం చేస్తున్నాడన్నారు.

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మారుచుతున్నాడు. నిచ్చెన మెట్ల వ్యవస్థ కులాలు ఇలాగే ఉండాలని, తద్వారా అన్ని వర్గాలను శ్రమదోపిడి చేసిపెట్టుబడుదారి వర్గానికి దోచి పెట్టాలని మోడీ ప్రయత్నిస్తున్నాడని వివరించారు. దేశవ్యాప్తంగా సీపీఎం పార్టీ తమ ప్రాణాలను పణంగా పెట్టి మోడీ విధానాల్ని ఎండగడతామని, దానికి సీపీఎం పార్టీ కార్యకర్తలు సంసిద్ధమై క్షేత్రస్థాయిలో కేంద్ర ప్రభుత్వ విధానాల్ని వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో గుడిసెలు వేసుకున్న పేదలందరికీ పెట్టిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం రూ.10లక్షలు రాష్ట్ర ప్రభుత్వం రూ. 5.5 లక్షలు నిర్మాణం చేసుకో వడానికి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ముందుండి పోరాడాలని కార్య కర్తలకు పిలుపునిచ్చారు. శిక్షణ తరగతులను ఉద్దేశించి సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి బందు సాయిలు అనేక సూచనలు చేశారు. క్లాసులకు ముందు పార్టీ జిల్లా కార్యాలయంలో జెండా ఆవిష్కరణ పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ వి.రాఘవ ఆవిష్కరించగా, ఈ రెండు రోజుల క్లాసులకు పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పోలేం రాజేందర్ ప్రిన్సిపాల్ గా వ్యవహరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ రమేష్, పార్టీ జిల్లా నాయకులు సూదుల శంకర్, గుర్రం దేవేందర్, సకినాల మల్లయ్య, ప్రీతి, శ్రీకాంత్, చింతల రజనీకాంత్, లక్ష్మి , కోమల, వెంకటేశ్వర్లు, రమేష్, గోపాలు, భిక్షపతి, రవికుమార్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

మేడిపల్లి గురుకుల పాఠశాల హెచ్‌ఎం దివ్యశ్రీకి సన్మానం

నవతెలంగాణ-కాటారం

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలల్లో భాగంగా ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల (బాలికలు) మేడిపల్లి ప్రధానోపాధ్యాయురాలు దివ్యశ్రీని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భావేష్ మిశ్రా లు ఘనంగా సన్మానించారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన గిరి జన ఉత్సవాల్లో పదవ తరగతి లో మేడిపల్లి గిరిజన గురుకుల పాఠశాల 100 శాతం ఉత్తీర్ణత సాధించడంతో హెచ్‌ఎం దివ్యశ్రీనీ శాలువాతో సత్కరించి , జ్ఞాపిక లను అందజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, ఏటీడిఒ దేశిరామ్ నాయక్, ఐటీడీఎ అధికారులు, సంతోష్‌నాయక్, భూపాలపల్లి జిల్లా ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

కాకతీయ థర్మల్ విద్యుత్తు కేంద్రం గుడిలో చోరీ

నవతెలంగాణ-గణపురం

కాకతీయ థర్మల్ విద్యుత్తు కేంద్రంలో నిర్మించిన శ్రీ రామ లింగేశ్వర స్వామి ఆల యంలో శుక్రవారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు హుండీ పగలగొట్టి అం దులో ఉన్న డబ్బులను ఎత్తుకెళ్లారు. విద్యుత్ కేంద్రంలో భారీ సెక్యూరిటీ ఉన్నప్పటికీ ఆలయంలో చోరీ జరగడంపై సెక్యూరిటీ సిబ్బంది ఏం చేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రంలో 80 లక్షల రూపాయల విలువచేసే సామాగ్రి ఎత్తుకెళ్లినప్పటికీ ఇప్పటివరకు వారి ఆచూకీ తెలియలేదు. అది మరవకముందే మరో దొంగతనం జరగడంపై సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. కేటీపీపీలో వరుస దొంగతనాలపై సెక్యూరిటీ సిబ్బంది ఏం చేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. ఎటువైపు చూసిన సీసీ కెమెరాలు భారీ బందోబస్తు అలాంటి సెక్యూరిటీ సిబ్బంది కళ్ళుకప్పి ఇలాంటి దొంగతనాలు జరగడంపై కేటీపీపీ ఉద్యోగులు ఏంజరుగుతుందోనని భయాందోళన చెందుతున్నారు.

ఉచిత పాఠ్యపుస్తకాలు దుస్తులు పంపిణీ

నవతెలంగాణ-గణపురం

మండలంలోని బసవరాజు పల్లి ఎంపీపీఎస్ ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఆకినపల్లి సుధాకర్ ఆధ్వర్యంలో శనివారం విద్యార్థిని విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు దుస్తులను సర్పంచ్ చెరుకు కుమారస్వామి పంపిణీ చేశారు. ఈ ంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థిని విద్యార్థులు చదు వుకునేందుకు ఉచితంగా బట్టలు, పాఠ్యపస్తకాలు పంపిణీ చేయడం ఎంతో గొప్ప వరమన్నారు. విద్యార్థులు మంచి చదువులు చదివి ఉన్నత శిఖరాలకు ఎద గాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు మార్త శ్రీనివాస్, ఉపాధ్యాయురాలు కె.రజిత. అంగన్‌వాడీ టీచర్ అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సన్మానం

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇల్లందు క్లబ్ నందు తెలంగాణ గిరిజనులు ఉత్సవాల సందర్భంగా మహాదేపూర్ గిరిజన హాస్టల్ లో వుంటూ జడ్పీ హెచ్ఎస్ (బాలికల)స్కూల్ లో చదివి 10 వతరగతి ఫలితాల్లో జిల్లా లెవెల్ 9,7 జీపీ సాధించిన జాడి శివకష్ణ, దురుకి అక్షిత 9.2, సిహెచ్. సుస్మితలను, జిల్లా కలెక్టర్ భువేశ్ మిశ్రా మూమెంటోలు ఇస్తూ శాలువాతో సన్మా నించారు. ఈకార్య క్రమంలో ఏటిడబ్ల్యూ దేశి రామ్, వార్డెన్ శైలజ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పెద్దంపేట జీపీలో ఘనంగా.. గిరిజన దినోత్సవం..

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవపూర్ మండలంలోని పెద్దంపేట గ్రామపంచాయతీలో సర్పంచ్ కురుసం సత్యసాగర్ అధ్యక్షతన శనివారం గిరిజన దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా గిరిజన వీరుడు కొమరంభీమ్ చిత్రపటానికి పూలమాల వేసి సాంస్కృతిక కార్యక్రమాలు, సన్మాన కార్యక్రమం, గిరిజన అభివద్ధి నివేదిక గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ గుడాల అరుణ, ఎపిఓ రమేష్, గ్రామ కార్యదర్శి బల్ల సజన్, వార్డు సభ్యులు గిరిజన నాయకులు, ప్రజలు గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

కిడ్నాప్ గురైన రిటైర్డ్ ఎంపీడీవో హత్య కలకలం

చంపకహిల్స్ పరిసర ప్రాంతాల్లో పోలీసుల హడావుడి

నవతెలంగాణ-జనగాం

గత రెండు రోజుల క్రితం కిడ్నాప్ గురైన రిటైర్డ్ ఎంపీడీవో నల్ల రామకృష్ణ హత్యకు గురైనట్లు ప్రచారం సాగుతుంది. నిజమే అయి ఉంటుందని పోలీసులు జనగామ చంపకహిల్స్ పరిసర ప్రాంతాల్లో శవం కోసంగాలిస్తున్నారు.గత రెండు రోజుల క్రితం బచ్చన్నపేట మండలం పోచన్నపేట గ్రామానికి చెందిన రిటైర్డ్ ఎంపీడీవో నల్ల రామకృష్ణ కిడ్నాప్ గురయ్యాడు. కాగా శనివారం సాయంత్రం చెంపకొహిల్స్ పరిసర ప్రాంతాల్లో గుర్తుతెలియని దుండగులు హత్య చేసి వెళ్లినట్లు ప్రచారం సాగుతుంది. ఈ హత్యకు అధికారుల పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధి అండ ఉండవచ్చునని ప్రచారం సాగుతుంది. ఈ విషయం పై నర్మెట సీఐని వివరణ అడగగా కిడ్నాప్‌కు గురైన వ్యక్తి హత్యకు గురయ్యాడు అనే విషయం తెలిసిందని శవం కోసం శనివారం పొద్దు పోయే రాత్రి వరకు వెతుకుతున్నట్లు తెలిపారు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని ఆయన చెప్పారు. ఏది ఏమైనా రిటైర్డ్ ఎంపీడీవో రామకృష్ణ హత్య వెనకాల ల్యాండ్ మాఫియా ఉందని పలువురు భావిస్తున్నారు.

హరగోపాల్ పై పెట్టిన ఉపా కేసు ఎత్తివేయాలి



నవతెలంగాణ-నర్సింహులపేట

ప్రగతిశీల, ప్రజాస్వామ్య, పౌర, రాజ్యాంగ హక్కుల రక్షణకై నిరంతరం పోరాటాలు నిర్వహించే ప్రొఫెసర్ హరగోపాల్‌పై పెట్టిన బూటకపు ఉపా కేసును వెంటనే ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ డిమాండ్ చేస్తుంది. శనివారం పడమటి గూడెం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ప్రజా సంఘాలపై కేసును ఉపసంహరించుకోవాలని, అఖిలభారత రైతు కూలి సంఘం జిల్లా నాయకుడు చిర్ర యాకయ్య మాట్లాడుతూ వామపక్ష పౌర హక్కుల నేతలు తమ భావజాలాన్ని వ్యాపింప చేయకుండా బూటకపు కేసులతో అణిచివేయాలని ఆలోచన ధోరణి భారత ప్రజాస్వామ్యానికి హాని చేకూరుస్తూ, భారత రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కి, పౌర హక్కులను కాలరాసే ధోరణి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడనాడాలని డిమాండ్ చేశారు. ఇలాంటి అవివేకపు చర్యల వలన రాబోయే రోజులలో ప్రజలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన బుద్ధి చెప్పాలన్నారు.ఈ కార్యక్రమంలో తెప్ప గోపయ్య, రాజు, దిలీప్, శ్యామ్, సుభాష్ పాల్గొన్నారు.

బీఎస్పీ మండల కార్యదర్శిగా సుధాకర్ ఎన్నిక



నవతెలంగాణ-బయ్యారం

బహుజనసమాజ్ పార్టీ(బీఎస్పీ) మండల కార్యదర్శిగా సుధాకర్‌ను ఎన్నిక చేసినట్లు ఆ పార్టీ నాయకులు తెలిపారు. మండల అధ్యక్షులు కొత్త వినయ్ బాబు ఆధ్వర్యంలో మండలంలోని రామచంద్రపురం గ్రామపంచాయతీ, చింతోని గుంపు గ్రామానికి చెందిన జోగా సుధాకర్ మండలం బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బహుజన సమాజ్ పార్టీ ఇల్లెందు నియోజకవర్గ ఇన్చార్జి బాదావత్ ప్రతాప్ హాజరై జోగా సుధాకర్‌ను కండవకప్పి బహుజన సమాజ్ పార్టీలోకి ఆహ్వానించి, నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ బహుజన సమాజ్ పార్టీని ప్రజలు చాలా ఆదరిస్తున్నారని, ఈ విధంగా ప్రజలందరూ బహుజన సమాజ్ పార్టీకి సపోర్టుగా ఉండి రాబోయే కాలంలో బహుజన రాజ్యం తప్పకుండా సాధిస్తామని హర్షం వ్యక్తం చేశారు. బహుజన రాజ్యంలో ప్రజలందరూ ఉన్నతమైన జీవనాన్ని గడుపుతారని అన్నారు. అనంతరం సత్యనారాయణపురం గ్రామంలోని నిరుపేద కుటుంబం ఇటీవల గవర్నమెంట్ హాస్పిటల్ లో డాక్టర్ల నిర్లక్ష్యం కారణంగా చనిపోయిన మందుల సునీల్ కుమార్ భార్య నేహ కుటుంబానికి 25 కేజీల బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు లేతాకుల కాంతారావు, జిల్లా సీనియర్ నాయకులు రాయల శ్రీనివాస రావు, మండల కమిటీ నాయకులు బాబు, నాగమణి, జయమ్మ, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీటీసీ గ్రామ పంచాయతీ పేరు తప్పుగా ప్రచురణ

నవతెలంగాణ-బయ్యారం

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం మండలంలోని పలు గ్రామపంచాయతీ నూతన భవనాల శంకుస్థాపన కార్యక్రమంలో వెంకటాపురం ఎంపీటీసీ జర్పుల కవిత గ్రామ పంచాయతీ పేరును శిలాఫలకం పై తప్పుగా ప్రచురణ చేశారు. వెంకట్రాంపురం గ్రామ పంచాయతీకి ఎంపీటీసీకీ బదులుగా చర్లపల్లి గ్రామపంచాయతీ ఎంపీటీసీగా ప్రచురణ చేయడంతో అధికారుల నిర్లక్ష్యం తేటతెల్లం అవుతుందని ఎంపీటీసీ కవిత అన్నారు. శిలాఫలకాల పై పేరు ప్రచురణ విషయంలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఇలాంటి తప్పులు జరుగుతున్నాయని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటనలు మరల పునరావృతం కాకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

మాన్యతండా నుండి దుంపలగూడెంకు సీసీ రహదారి



నవతెలంగాణ-గోవిందరావుపేట

మాన్య తండా నుండి దుంపల గూడెం వరకు ట్రైబల్ వెల్ఫేర్ నిధి నుండి 40 లక్షల వ్యయంతో సిసి రహదారి సాంక్షన్ కావడం జరిగిందని రాంనగర్ సర్పంచ్ బుఖ్య మోహన్ రాథోడ్ అన్నారు. శనివారం రహదారి పనులకు పూజా కార్యక్రమాలు నిర్వహించి సర్పంచ్ మోహన్ రాథోడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మోహన్ రాథోడ్ మాట్లాడుతూ చిన్న గ్రామాలైన మారుమూల ప్రాంతాలు తండాలను అభివృద్ధి పథంలో ముందు ఉంచాలని రాష్ట్ర ప్రభుత్వం తన యొక్క ఆలోచనను ఎంతో గొప్పదని కొనియాడుతూ మా యొక్క ఊరికి కనెక్టివిటీ రోడ్డును అందించిన గిరిజన సంక్షేమ శాఖ మంత్రివర్యులు సత్యవతి రాథోడ్‌కి అలాగే దివంగత నేత జిల్లా జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్‌కి ఎంతో రుణపడి ఉన్నామని అన్నారు. అడిగిన వెంటనే రహదారి సాంక్షన్ చేసి అభివృద్ధికి కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వార్డ్ నెంబర్ రాజేశ్వరి, వాగవత అరుణ, కోప్షన్ సభ్యులు వగవత్ సారయ్య, రాంగర్ పెద్దమనిషి నాయక్, రాజు నాయక్, సమ్మయ్య, వీఆర్ఏ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్ ఫామ్ సాగు పై అవగాహన సదస్సు



నవతెలంగాణ-వెంకటాపూర్

మండలంలోని రైతులకు శనివారం వ్యవసాయ అధికారిని ఎం.కళ్యాణి లక్ష్మీదేవి పేట గ్రామంలోని రైతు వేదికలో సమావేశం నిర్వహించి ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం రైతులు ఉద్దేశించి మాట్లాడారు ఆయిల్ ఫామ్ సాగు చేసుకోవడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సహకరిస్తున్నాయని మండలంలోని సాగు చేసుకునే రైతులు వ్యవసాయ అధికారులను కలిసి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఎస్సీ ఎస్టీ రైతులకు 100 శాతం సబ్సిడీ బీసీ రైతులకు 90 శాతం ఇతర రైతులకు 80 శాతం సబ్సిడీలు వర్తిస్తున్నాయని తెలిపారు.ఆయిల్ ఫామ్ సాగు పై ఎక్కువ లాభాలు లభిస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో విస్తీర్ణ అధికారి దయానా, గ్రామ సర్పంచ్ గట్టు కుమారస్వామి, ఎంపీటీసీ భాస్కర్, ఆత్మ డైరెక్టర్ సీతారాం, రైతుబంధు సభ్యులు వీరగాని సాంబయ్య పాల్గొన్నారు.

పాఠశాల్లో వసతులు కల్పిచాలి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-వెంకటాపురం

ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు కల్పించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు శివశంకర్ అన్నారు.శనివారం మండల కేంద్రంలో విద్యార్థులతో మాట్లాడారు. జిల్లా పరిషత్ పాఠశాలల విద్యార్థులను అడిగి పాఠశాల సమస్యలను, ఉపాధ్యాయుల ఖాళీలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభమై ఐదు రోజులు గడుస్తున్నా హిందీ,తెలుగు ఉపాధ్యాయులు లేరన్నారు.మధ్యాహ్నం భోజనం సక్రమంగా లేదన్నారు.పాఠశాలల్లో త్రాగునీరు ,మరుగుదొడ్లు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు అన్నారు.రానున్న రోజుల్లో సమస్యలపై పోరాటాలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు దినేష్, గణేష్, రవి, విద్యార్థులు పాల్గొన్నారు.

సమస్యలు ఉంటే నేరుగా పోలీస్టేషన్‌కు రండి



నవతెలంగాణ-వెంకటాపురం

ఏజన్సీ గిరిజన గ్రామాల్లో లీగల్ సమస్యలు ఉంటే నేరుగా పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసుకోవచ్చు అని ఎస్సై కొప్పుల తిరుపతి రావు తెలిపారు. కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో భాగంగా శనివారం ఛత్తీస్ ఘడ్ సరిహద్దు అటవీ ప్రాంతమైన సీతారాంపురం గిరిజన గ్రామంలో గిరిజనులతో ముచ్చటించారు.గిరిజనుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మావోయిస్టుల మాటలువిని అసాంఘీక కార్యక్రమాలకు పాల్పడవద్దని సూచించారు. అసాంఘీక కార్యక్రమాల్లో పాల్గొంటే చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

సర్పంచ్‌లకు సన్మానాలు

నవతెలంగాణ-వాజేడు

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గిరిజనోత్సవం సందర్భంగా వాజేడు మండలం అన్ని గ్రామ పంచాయతీలలో గిరిజన సర్పంచ్‌లకు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో అవార్డులు ప్రదానం చేసి శాలువా కప్పి సన్మానాలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రతిష్టత్మక పథకాలు గ్రామాలలోని ప్రజలకు చేరటంలో సర్పంచ్‌ల పాత్ర కీలకం, అందుకు వారి సేవలకు గుర్తుగా దశాబ్ది ఉత్సవాలలో వారిని సన్మానాలు చేయాలనీ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది.గుమ్మడి దొడ్డి, పెద్దగొల్లగూడెం, మొరుమూరు వాజేడు నాగారం గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు పాయం జయలక్ష్మి, జజ్జరి మేనక, పూసం నరేష్ కుమార్, తల్లడి ఆదినారాయణలకు గ్రామ ప్రజలు శాలువాలతో శన్మానించి జ్ఞాపికలు అందజేశారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సర్వర్ పాషా, ఎంపీడీఓ విజయ, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి అండగా రెయిన్బో యూత్



నవతెలంగాణ-తరిగొప్పుల

మండల పరిధిలోని అక్క రాజు పల్లి గ్రామానికి చెందిన జొన్నగొని శివమణి ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబానికి గ్రామానికి చెందిన రెయిన్బో యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు అంకం రాజు ఆధ్వర్యంలో యూత్ సభ్యులు మృతుడి కుటుంబాన్ని శనివారం పరామర్శించి, వారి కుటుంబానికి అండగా 25 కిలోల బియ్యం నిత్యవసర సరుకులతో పాటు 5000 రూపాయల విరాళాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భోగం అనూప్, రవి గౌడ్, రాజు గౌడ్, తరుణ్, రాజేందర్, అక్తర్ తదితరులు పాల్గొన్నారు.

ఏజెన్సీల అభివృద్ధి తెలంగాణ ప్రభుత్వంతోనే సాధ్యమైంది

ఎంపీ కవిత, ఎమ్మెల్యే శంకర్ నాయక్,

నవతెలంగాణ-గూడూరు



తెలంగాణ ప్రభుత్వం రాకతోనే మారుమూల ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి సాధ్యమైందని మహబూబాబాద్ ఎంపీ మాలోత్ కవిత, మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ లు అన్నారు శనివారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని గూడూరు మండలంలోని మారుమూల గ్రామమైన మట్టేవాడలో తెలంగాణ గిరిజన ఉత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు మాలోత్ కవిత, మహబూబాబాద్ శాసనసభ్యులు బానోతు శంకర్ నాయక్, జిల్లా కలెక్టర్ శశాంక పాల్గొన్నారు. గిరిజన ఉత్సవాన్ని పురస్కరించుకొని మట్టేవాడకు చేరుకున్న జిల్లా కలెక్టర్ ఎంపీ గిరిజన సంస్కృతి సాంప్రదాయాలతో ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తండాలలో మా పరిపాలన అనే నినాదంతో 461 గ్రామపంచాయతీలు ఏర్పడగా అందులో 280 తండా గ్రామపంచాయతీలుగా ఉన్నాయన్నారు. ఈ పంచాయతీలు ఎక్కువగాను 217 సర్పంచులు గిరిజనులే ఉన్నారన్నారు. ఈ నెల 24వ తేదీ నుండి అటవీ హక్కు పత్రాల పంపిణీ కార్యక్రమం చేపట్టబోతున్నామన్నారు. విద్యతోనే అభ్యున్నతి ఉంటుందని ఒకరు విద్యను అభ్యసిస్తే ఆ కుటుంబం మొత్తం అభివృద్ధి చెందుతుందని సమాజం కూడా అభివృద్ధి బాటలో పయనిస్తుందన్నారు. ఏజెన్సీ ప్రజలు కోరిన విధంగా ఆర్టీసీ బస్సు నడిపిస్తామని ప్రజలు ఆర్టీసీకి ఆదాయం వచ్చేలా బస్సులో ప్రయాణించాలన్నారు.

తెలంగాణ వచ్చాకే గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్లు :

ఎంపీ మాలోత్ కవిత

తెలంగాణ ప్రభుత్వం వచ్చాక ఇచ్చిన మాట ప్రకారం గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ పెంచామన్నారు. ప్రతి ఒక్కరికి అవసరమైన పథకాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతుబంధు రైతు బీమా వంటి పథకాలు రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయన్నారు. ఆరు శాతం గిరిజనులకు ఉద్యోగాలలో రిజర్వేషన్లు ఉండగా 10శాతం వరకు పెంచుకున్నామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పోడు పట్టాలు పంపిణీ చేస్తామన్నారు.

ఏజెన్సీ గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం :

మహబూబాబాద్ శాసనసభ్యులు బానోతు శంకర్ నాయక్

గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే శంకర్‌నాయక్ అన్నారు. మట్టేవాడ, హనుమతండా, ఊట్ల గ్రామాలు మారుమూల ప్రాంతాలలో గిరిజనుల అభివృద్ధి నిరంతరం కృషి చేస్తామన్నారు. ఈ ప్రాంతాల ప్రజలకు పోడు పట్టాల పంపిణీ అనంతరం ఇండ్లను కూడా అందజేస్తామన్నారు. 3400 మన దగ్గర గిరిజన విద్యార్థులకు ఇంజనీరింగ్ విద్యలో అదనంగా ప్రవేశాలు 390 మంది గిరిజన విద్యార్థులకు వైద్య విద్యలో అదనంగా ప్రవేశాలు ప్రభుత్వ ఉద్యోగాల్లో మెరుగైన అవకాశాలు రిజర్వేషన్ల పెంపు ద్వారా గిరిజనులకు లబ్ది జరగనున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ కో ఆప్షన్ నెంబర్ ఎండి కాసిం, ఎంపీపీ బానోత్ సుజాత మోతిలాల్, గిరిజన సంక్షేమ ఉపసంచాలకులు ఎర్రయ్య, తహసిల్దార్ అశోక్ ,కుమార్, ఎంపీడీవో రోజా రాణి, మట్టేవాడ సర్పంచ్ ఈసం సంధ్య, ఎంపీటీసీ ప్రవళిక, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు ముక్క లక్ష్మణరావు, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు అధికారులు టిఎస్ఎస్ కళాకారులు పాల్గొన్నారు.

'మావ నాటే మావే రాజ్'.. స్వయం పాలన స్వప్నాన్ని నిజం చేసిన కేసీఆర్

ములుగు జిల్లా జెడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి, కలెక్టర్ కృష్ణ ఆదిత్య, పివో అంకిత్

నవతెలంగాణ-తాడ్వాయి





సొంత రాష్ట్రంలో ఆదివాసీ, గిరిజన బిడ్డల చిరకాల డిమాండైన స్వయం పాలనా స్వప్నాన్ని సీఎం కేసీఆర్ సాకారం చేశారని ములుగు జిల్లా జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం మేడారంలోని గిరిజన ఆశ్రమ(బాలికల)పాఠశాల ఇంగ్లీష్ మీడియంలో ఘనంగా తెలంగాణ గిరిజన ఉత్సవాలు నిర్వహించారు. సందర్భంగా ములుగు జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి, కలెక్టర్ కృష్ణ ఆదిత్య, పిఓ అంకిత్ లు మాట్లాడుతూ విసిరేసినట్లుగా ఉన్న తండాల్లో, గాయాలతో గోసపడ్డ గోండు గూడెల్లో నేడు అద్భుత ప్రగతి చోటు చేసుందని చెప్పారు. గిరిజన సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకున్న చర్యల గురించి సభలో వివరించారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తర్వాత సుమారు 3,500 తండాలు, గూడేలను రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయితీలుగా మార్చింది. గిరిజనులకు స్వయం పాలన అందించేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. సొంత పాలనలో గిరిజన తండాలు, గూడేలు అభివృద్ధిని సాధించాయని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఉపాధ్యాయ నర్సిరెడ్డి, లైబ్రరీ చైర్మన్ గోవింద్ నాయక్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఇలా త్రిపాఠి, స్థానిక సర్పంచ్ చిడం బాబురావులు గిరిజన గిరిజన సంక్షేమం, అభివృద్ధి, గిరిజన వికాసం ప్రభుత్వ పథకాలు గురించి మాట్లాడారు. మొదట ఈ కార్యక్రమం ఆదివాసి గిరిజన మ్యూజియంలో ప్రారంభమైంది. మ్యూజియంలోని కొమరం భీం విగ్రహానికి సత్కరించారు. ఆదివాసి, బంజారా ముత్యాలతో ర్యాలీ నిర్వహించి ఘనంగా నిర్వహించారు. ఆదివాసి నత్యాలు, బంజారా నత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గొంది వాణిశ్రీ, ఓ ఎస్ డి అశోక్ కుమార్, పూజార్ల సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావు, రాష్ట్ర అధ్యక్షులు ఉపేందర్, అధికార ప్రతినిధి మహిపతి అరుణ్ కుమార్, సీఈవో ప్రసన్నారని ప్రసన్న రాణి, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య జిల్లా మత్స్ శాఖ అధికారి శ్రీపతి జిల్లా సహకార అధికారి సర్దార్ సింగ్, అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ గిఫ్ట్ డైరెక్టర్ ఐటిడిఏ పోచం, జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ అల్లెం అప్పయ్య, డివిజనల్ ఇంజనీర్ ఎలక్ట్రిసిటీ పులుసం నాగేశ్వరరావు, స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్, పీసా కోఆర్డినేటర్ కొమరం ప్రభాకర్, ఐటీడీఎం ప్రతాప్ రెడ్డి, ఆదివాసి గిరిజన ఉద్యోగ సంఘాల నాయకులు, గిరిజనులు, మహిళలు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భోగ్ బండారో కార్యక్రమం



నవతెలంగాణ-బయ్యారం

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గిరిజన దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని బాలాజీ పేట గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం బోగ్ బండారో కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వాంకుడోత్ జగన్, ఉప సర్పంచ్ వీరభద్రం, పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, అంగన్వాడీ టీచర్స్, ఏఎన్ఎంలు, ఆశాలు, గ్రామ పంచాయతీ సిబ్బంది, తండాల గిరిజన పెద్దలు, మహిళలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-వెంకటాపూర్

నిరుపేద మృతుడి కుటుంబానికి సహాయం అందించిన ములుగు, భూపాలపల్లి జిల్లాల సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ సహృదయాన్ని చాటుకున్నారు. వెంకటాపూర్ మండల కేంద్రానికి అల్లం సమ్మయ్య ఇటీవలే అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న తస్లీమా శనివారం వెళ్ళి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, చిత్ర పటానికి పూలతో నివార్పించారు. అతడి మరణం బాధాకరమని, సంతాపం వ్యక్తం చేశారు. ఇలాంటి సందర్భంలోనే ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులను తస్లీమా ఓదార్చారు. సర్వర్ చారిటబుల్ ట్రస్టు, ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం అందించారు. తస్లీమా వెంట సర్వర్ చారిటబుల్ ట్రస్టు, ఫౌండేషన్ సభ్యులు, గ్రామస్థులు ఉన్నారు.

వంట సరుకులు సరఫరా చేస్తేనే వంటలు చేస్తాం

నవతెలంగాణ-వెంకటాపూర్

తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పాఠశాల వంట కార్మికులు మండల కేంద్రంలోని ఎంఈవో కార్యాలయం ముందు శనివారం ధర్నా నిర్వహించి ఎంఈఓ వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ హాజరై మాట్లాడారు గత తొమ్మిది నెలల నుండి వంట కార్మికులకు పెండింగ్ బిల్లులు రాకపోవడంతో కార్మికులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు, ఆ బిల్లులు వెంటనే కార్మికుల ఎకౌంట్లోకి జమ కావాలని, దానితో పాటుగా వంట సరుకులు, వంట గ్యాస్, వంట గిన్నెలు, మొత్తం ప్రభుత్వం సరఫరా చేస్తామని చెప్పి చేయకపోవడంతో కాంట్రాక్టర్ ద్వారా అందిస్తామని టెండర్లు కూడా వేయడం జరిగిందని తెలిపారు. కానీ అట్టి సరుకులు ఇప్పటికీ పాఠశాల వంట కార్మికులకు అందించడం లేదన్నారు. ఇప్పటికే రావలసిన వంట బిల్లులు చాలా పెండింగ్లో ఉన్నప్పటికీ మళ్లీ సరుకులు తీసుకురావాలంటే ఇబ్బందికరంగా ఉన్నందున అట్టి సరుకులు ప్రభుత్వం సరఫరా చేస్తేనే వంటలు చేస్తాము పేర్కొన్నారు. కార్మికులకు జీవో నెంబర్ 8 ప్రకారం వేతన 3000 అందిస్తామని ముఖ్యమంత్రి జీవో వచ్చినప్పటికీ ఇప్పటికీ ఎనిమిది నెలలు దగ్గరికి కావస్తూ ఆ వేతనాలు అందలేదన్నారు. పెంచిన వేతనాలు, పెండింగ్ వంట బిల్లులు వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. వంట సరుకులు కోడిగుడ్లు అన్ని విధాల సరుకులు వెంటనే ప్రభుత్వం అందించాలని అందుకు ప్రధానోపాధ్యాయులు కూడా సహకరించాలని కోరారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు బండి నరసయ్య, జిల్లా నాయకులు కొక్కుల రాజేందర్, తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు జనగాం శోభ, పోచమ్మ, ప్రమీల, రమ, రాజేశ్వరి, లక్ష్మి, సరిత, పద్మ, తిరుమల, రజిత, నర్సమ్మ, రాజమ్మ స్వరూప, శారద, రమ, మరియమ్మ, తిరుమల, తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్‌కు అవమానం



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండల కేంద్రంలో భారత రాజ్యాంగ రచయిత డాక్టర్ అంబేద్కర్ విగ్రహం చుట్టూ పార్టీ జెండాలు కట్టడం విడ్డూరం, అంబేద్కర్ వారసుల మనోభావాలను దెబ్బతీస్తున్నారు. ఇలా చేయడం న్యాయమా ధర్మమా..? ప్రతి పౌరుడు ప్రతి నాయకుడు అంబేద్కర్‌కు శిరస్సు వంచి నమస్కరించి గౌరవించాలి కానీ ఇలా పార్టీ జెండాల చుట్టు కట్టడం సరైన పద్ధతి కాదు, దశాబ్ది ఉత్సవాలు అంటే పార్టీ ఉత్సవాల ప్రభుత్వ ఉత్సవాల పలుమార్లు చెప్పిన మారని పరిస్థితి, అంబేద్కర్ చుట్టూ ఉన్నటువంటి జెండా తోరణాలను వెంటనే తొలగించాలని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం కేసముద్రం మండల అధికార ప్రతినిధి సోమరపు శ్రీరాములు డిమాండ్ చేశారు.

దుప్పి మాంసం పట్టివేత



నవతెలంగాణ-ఏటూర్ నాగారం ఐటిడిఏ

ఏటూరునాగారం మండలం కేంద్రంలో,అంబేద్కర్ కాలనీలో శనివారం దుప్పి మాంసం విక్రయిస్తున్న ముగ్గురిని,పక్కా సమాచారం మేరకు అటవీశాఖ అధికారులు వారిని వల వన్నీ పట్టుకున్నారు. ఒకరు పరారీలో ఉన్నారు. అటవీశాఖ ఇంచార్జి రేంజ్ అధికారి నరేందర్ వారిని మీడియా ముందు ప్రవేశపెట్టి వివరాలు వెల్లడించారు. మండల కేంద్రానికి చెందిన తుమ్మ మహేష్,మార జగన్,దుర్గం రాము వీరి ముగ్గురిని పక్క సమాచారం మేరకు పట్టుకుని వీరి వద్ద కవర్లలో కట్టిపెట్టిన మాంసం, తల, కాళ్ళు, దాదాపు 20 కిలోల మాంసం స్వాధీనం చేసుకున్నారు. ఒకరు ఆకుల శంకర్ పరారీలో ఉన్నాడు.అతని కోసం గాలింపు చర్యలు చేపట్టారు. నరేందర్ మాట్లాడుతూ వన్య ప్రాణులను వేటాడినా ,విక్రయాలు జరిపినా,ఉచ్చులు పెట్టినా,ఉపేక్షించేది లేదని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వీరి వద్ద ఇంకా ఎవరు ఎవరు కొన్నారు,ఎక్కడ ఎక్కడ విక్రయించినారు అని వివరాలు సేకరిస్తున్నారు.వీరిపై వన్యప్రాణుల సంరక్షణ విభాగం చట్టం 1972 క్రింద కేసు నమోదు చేసి,దర్యాప్తు చేస్తున్నారు.అనంతరం కోర్టులో ప్రవేశ పెడతామని అన్నారు.కార్యక్రమంలో డిప్యూటీ రేంజి అధికారి ప్రహ్లాద్, సెక్షన్ ఆఫీసర్‌లు రవీందర్, రవి,బీట్ అధికారులు అనూష, కళ్యాణ్, రమేష్,రవికాంత్, సుధాకర్, బేస్ క్యాంప్ అధికారులు, హరీష్, సాంబశివుడు, మహేష్, వాచర్లు రాజు, సారంగం తదితరులు పాల్గొన్నారు.

వానలు పడాలని బొడ్రాయికి మహిళల పూజలు



నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని గంధంపల్లి, కొత్తపేట గ్రామపంచాయతీ నందు శనివారం బొడ్రాయికి జలబిందలతో వర్షాలు కురవాలి పాడిపంటలు పండాలి, పశు సంపద పెరగాలని మహిళలు బొడ్రాయికి జల బిందెలతో నీళ్ల పోసీ, పూజలు నిర్వహించారు. వీరి యొక్క కోషిని చూసి ప్రతి ఒక్కరు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో తాలూరివాణి, నాగళ్ళ సువర్ణ, నాగళ్ళ మణి, కొమ్మూరి లక్ష్మి, ఆళ్ల లక్ష్మి, సంద్ర స్వప్న, జోగుపర్తి మనోజ, ఆల్ల కస్తూరి అమ్మ, ఆళ్ల నరసమ్మ, కొమ్మూరి పద్మ, కొమ్మూరి మాలతి, పార్వతి, గుర్రం భద్రమ్మ, పున్నం ఝాన్సీ పాల్గొన్నారు.

గిరిజన సంక్షేమమే సర్కార్ అభిమతం

జెడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

గిరిజన సంక్షేమమే సర్కార్ అభిమతమని జడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్ తెలిపారు.శనివారం మండలంలోని అమర్ సింగ్ తండా, పెద్ద మంగ్యా తండా, టీక్యా తండా, బోజ్యా తండా, కొమ్మనపల్లి తండా, హచ్చు తండా, దుబ్బ తండా, సోమారపు కుంట తండా, గుడిబండ తండా, జీకే తండాల్లో రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గిరిజన ఉత్సవాలు నిర్వహించారు. ఆయా గ్రామ పంచాయతీల కార్యాలయాల్లో బోగు బండార్ పూజ(సంత్ సేవాలాల్ జయంతి రోజు చేసే పూజ)చేసి జాతీయ జెండాను ఎగురువేశారు. అనంతరం గ్రామాభివృద్ధికి సంబంధించిన నివేదిక చదివి ఆ గ్రామంలో ఐదుగురు పెద్దలను సన్మానించారు. ఆయా తండాల్లో నిర్వహించిన సమావేశాల్లో జడ్పీ ఫ్లోర్ లీడర్ శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, గిరిజన సమన్వయ కమిటీ మండల అధ్యక్షుడు ధరావత్ జైసింగ్, మంత్రి వ్యక్తిగత సహాయకుడు బానోత్ భాస్కర్‌లతో కలిసి జెడ్పీ ఫ్లోర్ లీడర్ శ్రీనివాస్ మాట్లాడారు.ఏళ్ల తరబడి ఏదో ఒక గ్రామపంచాయతీకి ఆవాసంగా, ఇతరుల ఏలుబడిలో ఉన్న తండాలు నేడు అస్తిత్వ పతాకను ఎగురవేస్తున్నాయన్నారు. స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రభుత్వం తండాలను గ్రామపంచాయతీలుగా గుర్తించి నిధుల వరద పారిస్తుండడంతో ప్రగతి పరుగులు తీస్తున్నదన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో పాలకులు గిరిజనులను ఓటు బ్యాంకుగా మాత్రమే చూడగా, బీఆర్ఎస్ సర్కారు అన్నివిధాలా బాధ్యతగా భరోసా కల్పిస్తున్నదన్నారు. అభివృద్ధి, సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యమిస్తూ సమగ్ర వికాసానికి పాటు పడుతున్నదని, విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ అవకాశాల్లో రిజర్వేషన్ల పెంపు, గురుకులాలు, గృహవినియోగానికి ఉచిత కరెంట్‌తో గిరిజనుల కుటుంబాల్లో వెలుగులు నింపుతున్నదన్నారు.ఐదు వందల జనాభా ఉన్న అన్ని గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా చేసిన ఘనత కేసీఆర్ కే దక్కిందన్నారు. మా తండాలో మా రాజ్యం అనే నినాదంతో ఏళ్లుగా పోరాటం చేస్తున్న గిరిజనుల చిరకాల వాంఛను నెరవేర్చిన ఘనత సీఎం కేసీఆర్ దక్కుతుందన్నారు. అంతే కాకుండా ప్రతి జీపీలో పంచాయతీ భవనానికి రూ.20 లక్షలు ప్రభుత్వం మంజూరు చేసిందని, తండాలకు బీటీ, సీసీ రోడ్లు కల్పించబడ్డాయని, గిరిజనుల వికాసానికి ఐటీడీఏ, గిరిజన సంక్షేమ శాఖ నుంచి వేలాది కోట్లు వెచ్చిస్తున్నారని గుర్తు చేశారు.విద్యా, ఉద్యోగాల్లో తమ రిజర్వేషన్ పెంచాలనేది ఎప్పటి నుంచో గిరిజనుల డిమాండ్ అని, దీన్ని సైతం గత పాలకులు పట్టించుకోలేదన్నారు. దీంతో తెలంగాణ రాష్ట్రమేర్పడ్డాక ఏర్పడిన బీఆర్ఎస్ ప్రభుత్వం 6శాతమున్న రిజర్వేషన్‌ను 10శాతానికి పెంచుతూ అసెంబ్లీలో తీర్మానం చేసి అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. కరెంట్ బిల్లుల భారం తగ్గించేందుకు ఉచితంగా 101 యూనిట్ల విద్యుత్తును సరఫరా చేస్తుందన్నారు. కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యుడు ఎస్కే అంకుస్, సర్పంచులు హపావత్ సురేష్, జాటోత్ శారద రమేష్, లకావత్ శోభన యాకూబ్,జాటోతు కౌసల్య బోజు నాయక్, మాలోతు కాలు నాయక్, పొద్య రమేష్, గుగులోతు సరస్వతి, అచ్చమ్మ సోమ్లా నాయక్, బానోతు యాకమ్మ, విజయ్ కుమార్, గ్రామాల ప్రత్యేక అధికారులు భూక్య శంకర్ నాయక్, భూక్య ఠాగూర్, అమర్ సింగ్, బొంద్యాలు, పంచాయతీ కార్యదర్శులు భానోత్ శీను, రాజు, లెనిన్, రవి, నీరజ, అరుణ్, మాధవి, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

మంత్రి దయాకర్ రావు తోనే తండాల అభివృద్ధి

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చొరవతో మండలంలోని తండాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నాయని అమర్ సింగ్ తండా సర్పంచ్ హపావత్ సురేష్ పేర్కొన్నారు.రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం మండలంలోని అమర్ సింగ్ తండా పంచాయతీ కార్యాలయంలో గిరిజన ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. గ్రామాభివృద్ధికి సంబంధించిన నివేదికను చదివి అనంతరం పంచాయతీ సిబ్బందిని సత్కరించారు. ప్రత్యేక అధికారి రూన్యాల్ అమర్‌సింగ్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌లతో కలిసి సర్పంచ్ సురేష్ మాట్లాడారు.అభివృద్ధికి దూరంగా ఉన్న తండాలను పంచాయతీలుగా చేసి వాటిని అభివద్ధి చేసిన ఘనత సీఎం కేసీఆర్, రాష్ట్ర మంత్రి దయాకర్ రావుకే దక్కిందన్నారు. నూతన గ్రామ పంచాయతీల్లో పాత గ్రామ పంచాయతీలకు దీటుగా మౌలిక వసతులు కల్పించి ఎన్నో ఏండ్ల గిరిజనుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపారని తెలిపారు. ఇవేకాకుండా విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో గిరిజనులకు అధిక ప్రాధాన్యమిస్తూ వారిని ప్రభుత్వం అన్ని రంగాల్లో బలోపేతం చేస్తున్నదన్నారు. అలాగే 101 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, 10 శాతానికి రిజర్వేషన్ల పెంపు, ప్రత్యేక భవన్‌లు, విదేశీ చదువులకు రూ.20 లక్షల ఆర్థిక సాయం వంటి పథకాలతో గిరిజనులకు ప్రభుత్వం పెద్ద పీట వేస్తున్నదన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ జాటోతువిజయ, వార్డుసభ్యులు భాస్కర్ , నీలమ్మ, బూలి, లలిత, నాయకులు కిషన్ సుందర్, మంగ్య రమేష్ , రాహుల్, అనిల్, మోహన్, శ్రీను, అంగన్వాడీ టీచర్లు భారతి, కమల, ఆశా కార్యకర్త స్వరూప పాల్గొన్నారు.

ఆయిల్ ఫామ్ గిట్టుబాటు ధర పెంచాలి

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మార్కెట్‌కు అనుగుణంగా ఆయిల్ ఫామ్ గిట్టుబాటు ధర పెంచాలని తొర్రూరు ఎంపీపీ, ఆయిల్ ఫామ్ ఫార్మర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తూర్పాటి చిన్న అంజయ్య కోరారు.తొర్రూరు ఎంపీపీ, ఆయిల్ ఫామ్ ఫార్మర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తూర్పాటి చిన్న అంజయ్యతో కలిసి శనివారం హైదరాబాదులోని వ్యవసాయ విశ్వవిద్యాలయంలో కేంద్రమంత్రి నరేందర్ సింగ్ తోమర్‌ను ఆయిల్ ఫామ్ ఫార్మర్స్ అసోసియేషన్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. అంతర్జాతీయ మార్కెట్‌కు అనుగుణంగా ఆయిల్ ఫామ్ పంట టన్నుకు రూ. 16 వేలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు. అసోసియేషన్ ప్రతినిధుల వినతికి కేంద్రమంత్రి సుముఖత వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ అంతర్జాతీయ ధరలకు అనుగుణంగా ఆయిల్ ఫాం పంట టన్నుకు రూ. 16 వేలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ ఫామ్ పంట ప్రోత్సాహకంగా ప్రభుత్వం ఎకరానికి 30 వేల రూపా యల సబ్సిడీ కూడా ఇవ్వడంతో పాటు బ్యాంకుల ద్వారా నాలుగేళ్లకు గాను లక్షా 20 వేల రూపాయల రుణాల్ని కూడా రైతులకు ఇప్పించనున్నదన్నారు. ఈ రుణాలను నాలుగేళ్ల వరకు రైతులు చెల్లించకుండా ఉండేందుకు బ్యాంకుల ద్వారా మారటోరియం విధిం చనున్నారన్నారు. ఆయిల్ ఫామ్ సాగు చేయాలనుకునే రైతులు నాలుగేళ్ల వరకు ఎలాంటి ఆదాయం ఉండదని రైతులు భావిస్తుంటా రని, అంతర పంటగా ఇతర పంటలు సాగు చేసుకోవచ్చని తెలిపారు. ఆ తర్వాత కూడా అంతర పంటగా పెసర, మినుము, వేరుశెనగ, పత్తి, మొక్కజొన్న, నువ్వు, శనగ, తదితర పంటలతో పాటు కూరగాయల పంటలను కూడా సాగు చేసుకోవచ్చని పేర్కొన్నారు.మంత్రిని కలిసిన వారిలో ఆయిల్ ఫెడ్ చైర్మన్ కే రామకష్టారెడ్డి, ఆయిల్ ఫార్మర్స్ అధ్యక్షుడు రామచంద్ర ప్రసాద్, ఏపీ ఆయిల్ ఫెడ్ అధ్యక్షుడు రాఘవరావు కర్ణాటక రాష్ట్ర అధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు.

రైతు రుణమాఫీని తక్షణమే చేయాలి

తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు గునిగంటి రాజన్న

నవతెలంగాణ-నెల్లికుదురు

ప్రభుత్వం ఎన్నికల ముందు రైతు రుణ మాఫీలను ఇచ్చిన హామీని తక్షణమే ఇచ్చిన రుణం మరియు వడ్డీతో సహా రుణమాఫీ తక్షణమే చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు గునిగంటి రాజన్న మండల అధ్యక్షుడు పెరుమాండ్ల పుల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో రైతులతో కలిసి రైతు సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో రైతు రుణమాఫీ చేయాలని తహసీల్దార్ యోగేశ్వరరావుకు శనివారం వినతిపత్రాన్ని అందించే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు లు తీసుకున్నటువంటి రుణం తీసుకున్న ఆ రోజు నుండి ఈ రోజు వరకు ప్ర భుత్వం రుణమాఫీ చేయకపోవడంతో రైతులకు వడ్డీకి వడ్డీ పెరిగి అసలు కంటే ఎక్కువ వడ్డీ అయి ఒక్కొక్క రైతుకు సుమారు రెండు లక్షల దాకా అప్పు పెరిగిందని అన్నారు. ఎన్నికల ముందు ఈ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతు రుణమాఫీ లక్ష రూపాయలు చేస్తానని చెప్పి నేటికీ చేయకపోవడం ఈ ప్రభుత్వానికి సిగ్గుచేటు అని అన్నారు. ఈ ప్రభుత్వం వచ్చి 9 సంవత్సరాలు అయినప్పటికీ రైతులు తీసుకున్న రుణాలు మాఫీ కాకపోవడం రైతులు ఇబ్బందులు ఎదుర్కొని కొట్టుమిట్టాడుతున్నారని అన్నారు. రైతును రాజు చేస్తానని ఈ ప్రభుత్వం గొప్పలు చెప్తుందని కనీసం రైతులు తీసుకున్న రుణాన్ని ఈరోజు వరకు ఎందుకు మాఫీ చేయడం లేదని వారు ప్రశ్నించారు ఇప్పటికైనా రైతుకి ఇచ్చిన రుణం మరియు వాటి రుణానికి మిత్తి మొత్తం కలిపి రైతు ఎకౌంట్లో జమ చేయాలని లేదా మాఫీ అయినా పత్రాలను రైతుకు అంది ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెరుమాండ్ల తిలక్ బాబు పెరుమాండ్ల బాబుగౌడ్ అశోక్ పుల్లయ్య ఎల్లయ్య రైతులు పాల్గొన్నారు.